గురువారం
7-10-2024

సంపుటి : 20
సంచిక : 15
పేజీలు : 12, వెల : 4 రూ.
thecrimenewsd@gmail.com

Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక



విలేకరులు
కావలెను
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
అనతికాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు మండల రిపోర్టర్లు కావలెను.
వివరాలకు...
D. SAINATH REDDY...
6305584064



Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


# మెరీనా బీచ్‌లో తొక్కిసలాట...

**పలువురి మృతి... 230 మందికి గాయాలు**



**చెన్నై:** తమిళనాడు రాజధాని చెన్నై మెరీనా బీచ్‌లో నిర్వహించిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఎయిర్ ప్రదర్శనలో అపశ్రుతి చోటు చేసుకున్నది. పెద్ద ఎత్తున ఎయిర్ షోకు భారీగా తరలి వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట చోటు చేసు కున్నది. దాంతో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 230 మందికి గాయ పడ్డారు. క్షతగాత్రులకు మూడు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తు న్నారు. మృతులను శ్రీనివాసన్ (48), కార్తికేయన్ (34), జాన్ బాబు (56), దినేష్‌గా గుర్తించారు. ఐఏఎఫ్ 92 వార్షికోత్సవం సందర్భంగా ఎయిర్‌షోని ఏర్పాటు చేసింది. దాదాపు 13లక్షల మందికిపైగా జనం రైలు, మెట్రో, కార్లు, బస్సుల ద్వారా మెరీనా బీచ్‌కు చేరుకున్నారు.

వివరాలు 2లో..

# పిడుగుల బీభత్సం...

## నాలుగు రోజుల వ్యవధిలో జిల్లాలో ఐదుగురు బలి..!



**వరంగల్:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో పిడుగులు బీభత్సం సృష్టిస్తున్నాయి. అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. పొట్టకూటి కోసం వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, రైతు కూలీలు పిడుగు పాటుకు పిట్టల్లా రాలిపోతున్నారు. కేవలం నాలుగు రోజుల వ్యవధిలో ఐదుగురు వేరువేరు ప్రాంతాల్లో పిడుగుపాటుకు ప్రాణాలు కోల్పోయాయి. తాజా ఘటనలో ఓ విద్యార్థినితో సహా యువరైతు మృతి చెందారు. గత వారం రోజుల నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పిడుగుల బీభత్సం సృష్టిస్తున్నాయి.. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు అమాయకుల ఆయువు మింగేస్తున్నాయి.

కేవలం నాలుగు రోజుల వ్యవధిలో ఐదుగురు రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో పనులు చేసుకుంటూ పిడుగుపాటుకు బలయ్యారు. గురువారం(అక్టోబర్ 3) సాయంత్రం పిడుగుపాటుకు గురై ఆత్మకూరు మండలం చౌవులపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు మహిళా రైతులు మృతి చెందారు. పత్తి చేనులో చేస్తుండగా పిడుగుపడి రామ, నిర్మల అనే ఇద్దరు అత్తా కోడళ్ళుగా అక్కడికక్కడే మృతి చెందారు. అదే రోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో పిడుగు పాటుతో లక్ష్మి (45) అనే మహిళా రైతు మృతి. చెందింది. ఇక, తాజాగా ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామంలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందారు. మృతులు శ్రావణి అనే ఇంటర్ విద్యార్థిని తోపాటు, కూకట్ల రాజు అనే యువ రైతుగా గుర్తించారు. వారి వ్యవసాయ క్షేత్రంలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. ఈ క్రమంలో పక్కనే ఉన్న పశువుల కొట్టం కిందకు వెళుతుండగా పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో గ్రామంలో

వివరాలు 2లో..



## ఎన్డీఏ, ఇండియా కూటములకు

# అగ్నిపరీక్ష!

## యూపీలో 10 అసెంబ్లీ స్థానాలకు త్వరలో ఉపఎన్నికలు



వివరాలు 2లో..

ఉత్తర్‌ప్రదేశ్: దేశంలో ఒక రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే మరో రాష్ట్రంలో సందడి మొదలవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు లేకపోతే ఏదో ఒక రాష్ట్రంలో లోక్‌సభ లేదా అసెంబ్లీలకు జరిగే ఉపఎన్నికలు సైతం యావత్ రాష్ట్రం దృష్టిని ఆకట్టుకుంటున్నాయి. అధికార విపక్షాలకు ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయి. తాజాగా హర్యానా, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ఫలితాలు కూడా వెల్లడికాలేదు.. మహారాష్ట్ర, జారండ్ అసెంబ్లీ ఎన్నికలపై రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. వీటికి తోడు దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం ఉత్తర్‌ప్రదేశ్‌లో 10 అసెంబ్లీ స్థానాలకు సైతం త్వరలో ఉపఎన్నికలు జరగనున్నాయి. వాటిలో ఓ ఎమ్మెల్యే క్రిమినల్ కేసులో దోషిగా తేలి శిక్షకు గురికావడంతో పదవి కోల్పోగా ఖాళీ ఏర్పడితే, మిగతా 9 స్థానాల్లో ఎమ్మెల్యేలు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఎంపీలుగా గెలుపొందిన కారణంగా ఎమ్మెల్యే పదవులను వదులుకోవాల్సి వచ్చింది.

**10 మంది ఎమ్మెల్యేల్లో 9 మంది లోక్‌సభకు, ఒకరు జైలుకు..**

కతేహరి (అంబేద్కర్ నగర్), కర్హల్ (మెయిన్‌పురి), మిల్కీపూర్ (అయోధ్య), మీరాపూర్ (ముజఫర్‌నగర్), ఘజియాబాద్, మజ్హవాన్ (మీర్జాపూర్), సిషామౌ (కాన్పూర్ నగరం), ఖైర్ (అలీఘర్), ఫుల్పూర్ ( ప్రయాగ్ రాజ్) మరియు కుందర్కి (మొరాదాబాద్) స్థానాలకు త్వరలో ఉపఎన్నికల షెడ్యూల్ ఖరారు కానుంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు కూడా పూర్తి చేసింది.

## మాది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం

- ప్రతి ఉద్యోగికి భరోసా కల్పిస్తాం
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



వివరాలు 2లో..

## సీఎం రేవంత్ రెడ్డికి ఈటల బహిరంగ లేఖ



వివరాలు 2లో..

## ఎవరు అడ్డు వచ్చినా మూసీ

# ప్రక్షాళన ఆగదు

**తగ్గేదే లే అంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

- ఈటల అంగి మారింది కానీ.. వాసన మారలేదు
- అక్టోబర్ 9న డీఎస్సీలో అర్హత సాధించిన 11,063 మంది అభ్యర్థులకు నియామకపత్రాలు ఇస్తున్నాం : సీఎం రేవంత్

తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో 90 రోజుల్లో 31వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను పట్టించుకోలేద న్నారు. 1635 మందికి ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు అందించడం సంతోషంగా ఉందంటూ కామెంట్స్ చేశారు. శిల్పకళావేదికలో 'కొలువుల పండుగ' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

నిరుద్యోగ జంగ్ సైరన్ మోగించిన నాడు.. వాళ్ల ఉద్యోగాలు ఊడితేనే మీకు ఉద్యోగాలు వస్తాయని నేను చెప్పాను. మా మాటపై నమ్మకం ఉంచి కాంగ్రెస్‌ను గెలిపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే 90 రోజుల్లోనే మేం ప్రమాణ స్వీకారం చేసిన చోటే 30వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించాం.



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** దసరా పండగ నేపథ్యంలో తెలంగాణలో ప్రతీ కుటుంబంలో ఆనందం చూడాలని ఇవాళ మరిన్ని నియామక పత్రాలు అందిస్తున్నాం. 1635 మందికి ఇవాళ ఉద్యోగ నియామక పత్రాలు అందించడం సంతోషంగా ఉంది. మీ చప్పట్లలో మీ సంతోషం, మీ కుటుంబ సభ్యుల ఆనందం కనిపిస్తుంది. ఏళ్లుగా నిరీక్షించిన మీ కల ఇవాళ సాకారమవుతోంది. వందలాది మంది ఆత్మ బలిదానాలతో తెలంగాణ ఏర్పడింది. అలాంటి తెలంగాణ పునర్నిర్మాణంలో మీరు భాగస్వాములు కాబోతున్నారు. ఇది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు.. ఇది భావోద్వేగం. ఉద్యోగ నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించండి. లక్షలాది మంది హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజనీర్లను మీరు ఆదర్శంగా తీసుకోవాలి. హైదరాబాద్‌లో వందల ఏళ్ల క్రితం నిర్మించిన అద్భుత కట్టడాలున్నాయి. వందేళ్ల అనుభవం ఒకవైపు.. పదేళ్ల దుర్మార్గం మరోవైపు. కాళేశ్వరం

## ఆయుధాల నిలిపివేత

# సిగ్గుచేటు

**ఫ్రాన్స్ అధ్యక్షుడి నిర్ణయంపై మండిపడ్డ నెతన్యాహు**



వివరాలు 2లో..

## కాంగ్రెస్ మోసాలపై చర్చించండి

**యువతకు హరీశ్‌రావు పిలుపు**



వివరాలు 2లో..

# ఎన్డీఏ, ఇండియా కూటములకు అగ్నిపరీక్ష

ఉపఎన్నికలు జరగనున్న ఈ 10 అసెంబ్లీ స్థానాల్లో 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిషామౌ, కతేహరి, కర్హల్, మిల్కీపూర్, కుందర్కి సీట్లను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, ఫూల్పూర్, ఘాజియాబాద్, మజ్హవాన్, ఖైర్ స్థానాల్లో బీజేపీ గెలుపొందింది. మీరాపూర్ స్థానంలో రాష్ట్రీయ లోక్‌దళ్ గెలిచింది.వీటిలో కాన్పూర్ నగరంలోని సిషామౌ ఎమ్మెల్యేగా ఉన్న సమాజ్‌వాదీ పార్టీ నేత ఇర్ఫాన్ సోలంకి ఓ క్రిమినల్ కేసులో శిక్షకు గురవడంతో పదవి కోల్పోవాల్సి వచ్చింది. కర్హల్ ఎమ్మెల్యేగా ఉన్న సమాజ్‌వాదీ పార్టీ అధినేత, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ లోక్‌సభ ఎన్నికల్లో కన్నౌజ్ నుంచి ఎంపీగా గెలుపొందిన విషయం తెలిసిందే. అలాగే కతేహారి ఎమ్మెల్యేగా ఉన్న ఆ పార్టీ నేత లాల్జీ వర్మ అంబేద్కర్ నగర్ నుంచి ఎంపీగా గెలుపొందారు. ఇదే పార్టీకి చెందిన మిల్కీపూర్ ఎమ్మెల్యే అవధేశ్ ప్రసాద్ అయోధ్య నియోజకవర్గం నుంచి పోటీ చేసి బీజేపీని ఓడించి యావద్దేశం దృష్టిని ఆకట్టుకున్నారు. మరో ఎస్పీ ఎమ్మెల్యే (కుందర్కి) జియా-ఉర్-రెహమాన్ బర్ సంభల్ నుంచి ఎంపీగా గెలుపొందారు. వీరంతా తమ ఎమ్మెల్యే పదవులను వదులుకోవడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. బిజ్నోర్ నుంచి లోక్‌సభకు ఎన్నికైన తర్వాత రాష్ట్రీయ లోక్‌దళ్‌కు చెందిన చందన్ చౌహాన్ ముజఫర్‌నగర్‌లోని మీరాపూర్ అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేశారు. ఘజియాబాద్ లోక్‌సభ స్థానానికి ఎంపీగా అతుల్ గార్గ్ ఎన్నికవడంతో ఘజియాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయింది. మజాపూర్ ఎమ్మెల్యేగా ఉన్న వినోద్ కుమార్ బింద్ (బీజేపీ) భాదోహి నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అదే పార్టీకి చెందిన అనూప్ సింగ్ అలియాస్ అనూప్ ప్రధాన్ బాల్మీకి హత్రాస్ లోక్‌సభ స్థానం నుండి ఎన్నికైన తరువాత అలీఘర్‌లోని ఖైర్ అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేశారు. కమలదళానికే చెందిన ప్రవీణ్ పటేల్ ఫూల్‌పూర్ ఎమ్మెల్యే నుంచి ఫూల్‌పూర్ ఎంపీగా గెలుపొందడంతో ఎమ్మెల్యే స్థానం ఖాళీ అయింది.

రెండు కూటములకు ప్రతిష్టాత్మకం... లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కి గట్టి ఎదురుదెబ్బ కొట్టిన రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్ కీలకం. ఈ కారణంగా ఆ పార్టీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ సాధించలేక తమ సారథ్యంలోని 'నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ' కూటమిగా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఇక్కడ విపక్ష కూటమి లోని సమాజ్‌వాదీ పారీ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్లు, రాజ్యాంగం పేరుతో బీజేపీకి కోలుకోలేని దెబ్బకొట్టాయి. ఇప్పటికే హర్యానా, జమ్ము-కాశ్మీర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఇండి కూటమిదే అధికారం అంటూ అనేక ఎగ్జిట్ పోల్ సర్వేలు వెల్లడించాయి. ఈ ఊపులో ఉన్న విపక్ష కూటమి యూపీ ఉపఎన్నికల్లో కమలదళానికి కోలుకోలేని దెబ్బకొట్టాలని చూస్తున్నాయి. హర్యానా, జమ్ము కాశ్మీర్ పరాభవానికి యూపీ ఉపఎన్నికల్లో అన్ని స్థానాలను గెలుచుకుని ప్రతీకారం తీర్చుకోవాలన్న కసితో కాషాయదళం పనిచేస్తోంది. దీంతో రెండు కూటములకు ఈ ఉపఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. మళ్లీ అదే నినాదం కుదరని పొత్తు బేరం లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఏం చేస్తామన్న విషయాల కంటే బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారు, రిజర్వేషన్లు తొలగిస్తారు అన్న ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది. అది ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో సత్ఫలితాలనిచ్చింది. త్వరలో జరగనున్న ఉపఎన్నికల్లోనూ ఇదే నినాదాన్ని కొనసాగించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో 'సంవిధాన్ బచావో సమ్మేళన్' (రాజ్యాంగాన్ని కాపాడే సదస్సులు) పేరుతో భారీ బహిరంగ సభలను నిర్వహిస్తోంది. పది అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటికే 2 చోట్ల సదస్సులు నిర్వహించామని, మిగతా 8 చోట్ల కూడా నిర్వహిస్తామని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ అజయ్ రాయ్ తెలిపారు. కూటమిలో భాగంగా పొత్తు ధర్మం పాటిస్తూ సమాజ్‌వాదీతో కలిసి ఉపఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు రాయ్ చెప్పారు. అయితే ఇప్పటి వరకు రెండు పార్టీల మధ్య పొత్తుల బేరం కొలిక్కి రాలేదు. 10 స్థానాలకు 5 చోట్ల పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇది సమాజ్‌వాదీ పార్టీకి ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదు. లోక్‌సభ ఎన్నికల్లో పాటించిన నిష్పత్తి ప్రకారమే ఈ 10 స్థానాలను పంచుకోవాలని ఎస్పీ భావిస్తోంది. ఈ విషయంపై ఆ పార్టీ నేతలను ప్రశ్నించినప్పుడు.. తమ ఉమ్మడి లక్ష్యం బీజేపీని ఓడించడమేనని, ఆ విషయంలో రాజీ పడబోమని చెబుతున్నారు. పొత్తుల లెక్కలు తేల్చుకోడానికి రెండు పార్టీల నేతలు కూర్చుని నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. ఏదైమైనా కలిసి పోటీ చేయడం పక్కా అని స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. లోక్‌సభ ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవాల నుంచి పాఠాలు, గుణపాఠాలు నేర్చుకున్న కమలదళం మళ్లీ ఆ తప్పులు పునరావృతం చేయకుండా వీలుంటే అన్ని స్థానాలు గెలుచుకుని సత్తా చాటాలని చూస్తోంది. నిజానికి 10లో బీజేపీ సీట్లు 4 మాత్రమే. తమ సీట్లు తాము నిలబెట్టుకోవడంతో పాటు మిగతా సీట్లను గెలిస్తేనే మిగతా రాష్ట్రాల్లో ఓటమి పరాభవాన్ని కొంతైనా దిగమింగుకోవచ్చని భావిస్తోంది.

# ఎవరు అడ్డు వచ్చినా మూసీ ప్రక్షాళన ఆగదు



కట్టినవారిని ఆదర్శంగా తీసుకుంటారో.. నాగార్జున సాగర్ కట్టిన వారిని ఆదర్శంగా తీసుకుంటారో ఆలోచించుకోండి. ఉద్యోగంలో చేరిన నాటి నుంచి పదవీ విరమణ వరకు ఒకే విధంగా వ్యవహరించండి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మీ అందరిపై ఉంది. తన కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచుకున్న కేసీఆర్.. 2015లో నోటిఫికేషన్లు ఇచ్చిన వాళ్ళకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు?. తెలంగాణ ఉద్యమం గొప్పతనాన్ని.. విద్యార్థి నిరుద్యోగుల త్యాగాలను కేసీఆర్ కవచంగా మార్చుకున్నారు. ఇవాళ ముసుగు తొలగిపోవడంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అక్టోబర్ 9న 11,063 ఉపాధ్యాయ నియామక పత్రాలు అందించబోతున్నాం. ఇది మా చిత్తశుద్ధి.. ఇది మా బాధ్యత. మూసీ మురికిని ప్రక్షాళన చేయాలని మేం నిర్ణయం తీసుకున్నాం. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ చేతుల మీదుగా మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ జరుగబోతుంది. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు మూసీ కంపులోనే బ్రతకాలా?. మూసీ పరివాహక ప్రజలకు ఇండ్లు కట్టించి వారికి మంచి భవిష్యత్తును అందిద్దాం. ప్రతీ దానికి అడ్డుపడటం కాదు.. మూసీ బాధితులను ఎలా ఆదుకుందామో సలహాలు ఇవ్వండి. ఈటల అంగి మారింది కానీ.. వాసన మారలేదు. హరీష్, కేటీఆర్ మాట్లాడిందే ఈటల మాట్లాడుతున్నారు. ఆయన ఇప్పటికైనా పేదల వైపు నిలబడాలి. ఇలా వచ్చి అలా వెళ్లడం కాదు.. ధైర్యం ఉంటే కేసీఆర్, హరీష్, ఈటల మూసీ పరివాహక నివాసాల్లో వారం రోజులు ఉండండి. వాళ్ల కష్టాలు, బాధలు తెలుస్తాయి అంటూ కామెంట్స్ చేశారు. దసరా ఉత్సవాలకు రెండు రోజుల ముందుగా అక్టోబర్ 9న ఇటీవల నిర్వహించిన డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) పరీక్షలో అర్హత సాధించిన 11,063 మంది అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం నియామక పత్రాలు ఇవ్వనుంది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించిన పరీక్షలో ఎంపికైన 1,635 మంది అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్‌లను ఆదివారం పంపిణీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని ప్రకటించారు. రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, 659 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, 145 మంది వ్యవసాయ అధికారులు, 64 మంది లైబ్రేరియన్లు సహా 605 మంది ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు నియామక పత్రాలు అందజేశారు. 2017లో కొన్ని పోస్టులకు, 2022లో మరికొన్ని పోస్టులకు నోటిఫికేషన్‌లు వెలువడ్డాయని, అయితే చట్టపరమైన సమస్యలకు దారితీసే పోస్టుల భర్తీ బాధ్యతను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోలేదని, అయితే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు నిరుద్యోగం ప్రధాన చోదక శక్తుల్లో ఒకటిగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ఉద్యమం. ఉద్యోగాలు వచ్చేలా అప్పటి ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రులను తొలగించాలని యువత నిర్ణయించుకుని కాంగ్రెస్ గెలుపునకు కృషి చేశారన్నారు.వివిధ ఉద్యోగాలకు నియమితులైన యువత తెలంగాణ పునర్నిర్మాణంలో తమ వంతు సహకారం అందించాలని, వీటిని (అపాయింట్‌మెంట్ లెటర్స్) కేవలం ఉపాధిగా కాకుండా భావోద్వేగంగా పరిగణించాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ వంటి ప్రధాన ప్రాజెక్టుల బాధ్యతలను కొత్తగా నియమించిన సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, శ్రీశైలం, చారిత్రాత్మక చార్మినార్ తదితర ప్రాజెక్టుల్లో నాణ్యమైన పనులు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. కొత్తగా నియమితులైన ఇంజనీర్లు ఆధునిక ఉపకరణాలు , యంత్రాల సహాయం లేకుండా ఇటువంటి శాశ్వత ప్రాజెక్టులను నిర్మించగల ఈ ఇంజనీర్లను స్ఫూర్తిగా తీసుకోవాలి. గత ప్రభుత్వం నిర్మించిన అమరవీరుల స్మారక స్థూపం, సచివాలయం, ఇతర ప్రాజెక్టులు, బ్యారేజీల పనుల్లో నాణ్యత దృష్ట్యా పరిశీలించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. "కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా సవివరమైన ప్రాజెక్టు నివేదిక లేదు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో ప్రాజెక్టు వ్యయాన్ని రూ. 38,000 కోట్ల నుంచి రూ. 1.5 లక్షల కోట్లకు పెంచినప్పటికీ, ప్రాజెక్టు నష్టాన్ని చవిచూసింది" అని రేవంత్ రెడ్డి చెప్పారు. పనుల నాణ్యత. పదేళ్ల పాలనలో పరిపాలన దౌర్జన్యంగా ఉందని ఆరోపిస్తూ, ఇంజనీర్లు, ఇతర నియామకాలు చేపట్టిన వారు తమపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సినందున పదవీ విరమణ వరకు సానుకూల స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని కోరారు. "ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే గత ప్రభుత్వం బి. వినోద్‌కుమార్, కల్వకుంట్ల కవితలకు ఉపాధి కల్పించింది. కానీ తమ ఆశయాలు నెరవేరుతాయని ఎదురుచూస్తున్న నిరుద్యోగుల పరిస్థితి మాత్రం అలా జరగలేదు" అని అన్నారు. మూసీ నదిని పునరుజ్జీవింపజేసి సబర్మతీ రివర్ ఫ్రంట్‌తో పాటు ఇతర ప్రాజెక్టులతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌ను చేపట్టడం వల్ల సుమారు 10,000 కుటుంబాలు నష్టపోతాయని ప్రభుత్వం గత ఆరు నెలలుగా సర్వే నిర్వహించి నిర్ధారించింది. బాధిత కుటుంబాల కోసం అవసరమైతే రూ. 10,000 కోట్లు వెచ్చించి పాఠశాలలు, ఐటీఐలు, ఇంజినీరింగ్ కళాశాలలతో సహా అన్ని సౌకర్యాలతో కూడిన కాలనీని నిర్మిస్తామని ఆయన చెప్పారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఈటల బహిరంగ లేఖ



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బహిరంగ లేఖ రాశారు. 'అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పేదల అభ్యున్నతే లక్ష్యంగా కొట్లాడే వ్యక్తిని నేను. హైడ్రాసంస్థకు, హైదరాబాద్ ముంపు గురికాకుండా చూసేందుకు, మూసీ ప్రక్షాళనకు, మూసీను కొబ్బరినీళ్లలా చేసేందుకు, ఎకలాజికల్ బాలన్స్ కాపాడడానికి, విదేశీ పక్షులు రావడానికి, చేపలు పెంచడానికి, పిల్లలు ఈతకొట్టేల చెరువులు తయారు చేయడానికి నేను వ్యతిరేకం కాదు. చెరువు కన్నతల్లి లాంటిది. కానీ హైదరాబాద్ లో ఉన్న ఏ చెరువు కూడా పక్షులు, చేపలకు నిలయంలా లేదు. కన్నతల్లి లాంటి ప్రేమను పంచి పాలలాంటి నీళ్లను ఇచ్చి జీవం పోసిన చెరువు ఇప్పుడు భూగర్భంలో విషాన్ని నింపుతుంది. దుర్వాసననిస్తుంది. చుట్టుపక్కల ప్రజల రోగాలకు నిలయమైంది. ముందు ఈ చెరువుల్లో దుర్గంధాన్ని తొలగించండి. అది చేయకుండా 40 ఏళ్ళక్రితం ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల్లో, ప్రభుత్వం అనుమతించిన లే అవుట్ లలో ఇల్లు కట్టుకున్న నిరుపేదప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ మీరు చేస్తున్న అడ్డగోలు కూల్చివేతలను వ్యతిరేకిస్తున్నాం. గొల్లున ఏడుస్తునా, కాళ్ళమీద పడ్డా వదిలిపెట్టలేదు. వారు కడుపుకాలి మాట్లాడుతున్నారు డబ్బులు ఇస్తే కాదు. పేదల చిరకాల స్వప్నం ఇళ్లు. దొంగలలాగా దాడి చేసి మీరు చేస్తున్న కూల్చివేతలు, ఇస్తున్న నోటీసులు ప్రజల కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. చట్టప్రకారం, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించండి. మీకేమీ అపరిమిత అధికారాలు లేవు అని గుర్తుచేస్తున్నా. పేదలను ఇబ్బంది పెట్టడానికి కాదు మీకు అధికారం ఇచ్చింది. పేదల పక్షాన కొట్లడడం నా కర్తవ్యం. పదేళ్ళున్న కేసీఆర్ మూసీ ప్రక్షాళన చేస్తానని చేయలేదు. మీరు మూసీ ప్రక్షాళన చేస్తానంటే అడ్డుకోము. పట్టాభూములను కొనుక్కొని ఇల్లు కట్టుకొని ఉంటున్న వారిని బఫర్ జోన్ పేరుతో అక్రమంగా కట్టుకొని ఉంటున్నారని చిత్రీకరించడం దుర్మార్గం. పిడికెడు అక్రమ ఇళ్లను బూచిగా చూపి కోట్ల విలువ చేసే ఇళ్లను కూలగొడుతున్నారు. %=దీ-శ% అని రాస్తున్నారు. పనిగిరి కాలనీ, మారుతినగర్, చైతన్య పురి, ప్రజయ్ ఇంజనీరింగ్ సిండికేట్ లాంటి అపార్ట్మెంట్స్ అన్నీ తిరిగివచ్చాం. మేము ప్రజల మధ్య ఉన్నాం. మీకు తిరిగి చూసే టైం లేదు. తిరిగి చూసి.. వారి ఆక్రందనాలను ఆవిష్కరించే మమ్ముల్ని కాలకేయులుగా పోలుస్తున్నారు. ఇదేనా మీ భాష మీ సంస్కారం. బ్యూటిఫికేషన్ పేరిట మాల్స్ కట్టి పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తావా ? మూసీ ప్రక్షాళనకి మీ యాక్షన్ ప్లాన్ ఏంటి? డీపీఆర్ ఉందా? ఇళ్ళు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏంటి ? కోట్లవిలువ చేసే ఇల్లు తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తా అంటే ఎలా? సబర్మతి నది ప్రక్షాళనకి 2 వేల కోట్లు, నమోగంగ ప్రాజెక్ట్ కి 12 ఏళ్లలో 22వేల కోట్లు ఖర్చు పెడితే మూసీ ప్రక్షాళనకు లక్షా 50 వేల కోట్లు ఎందుకు ఖర్చు అవుతున్నాయి? ఈ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారు ? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పాలి. చెరువుల %ఖీూ%, బఫర్ జోన్ నిర్ధారించకుండ కూల్చివేతలు ఎలా చేస్తారు. పట్టా భూముల్లో ఇళ్ళు కట్టుకున్నవారికి ప్రత్యామ్నాయం ఏం చూపిస్తారు ప్రకటించండి. మీరు చేస్తున్న పనులు హైదరాబాద్ భవిష్యత్తుని, అభివృద్ధిని ప్రశ్నార్థకంలో పడవేస్తున్నాయి. స్టేజీలమీద ప్రకటనలు చేయడం కాకుండా.. నిర్ణయాధికారం ఉన్న ముఖ్యమంత్రి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం పెడితే మేము ఎక్కడికైనా రావడానికి సిద్ధం. నా కొట్లాట రూపాయి రూపాయి కూడబెట్టి కట్టుకున్న పేదల ఇళ్ళకోసం. మీరు లక్షన్నర కోట్లు పెట్టే ఖర్చు పేదల కోసమేనా ? అంత బడ్జెట్ మతలబు ఎంటో తేలాల్సిఉంది. ఈ విషయాలపై స్పష్టత వచ్చే వరకు నా ప్రతిఘటన ఉంటుంది. పదవి ఉన్నా లేకున్నా నేను ప్రజల పక్షాన ఉండేవాన్ని అని తెలంగాణ సమాజానికి తెలుసు.' అని లేఖలో ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# కంపు కొడుతున్న నగరం

నిర్మల్ జిల్లా మున్సిపాలటీ మురికి కంపుతో ముక్కులు పగిలేలా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ జిల్లా కేంద్రంలోని ఏ గల్లి చూసిన చెత్తతోనే దర్శనమిస్తోంది. బయటకు అడుగు పెట్టాలంటే ముక్కులు మూసుకునేలా చెత్త వాసన కంప కొడుతోంది. కారణం ఏంటంటే అక్కడి మున్సిపల్ అధికారులు ఆరు రోజులుగా సమ్మెకు దిగడమే. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆర్థికంగా కుంగిపోయామని ఆవేదన వ్యక్తం చేస్తూ మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెకు దిగడంతో మున్సిపాలిటీ పరిదిలోని కాలనీల్లో చెత్త సేకరణ జరగక.. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి కాలనీలన్నీ కంపుకొడుతొన్నాయి. దసరా పండుగ కావడంతో షాపింగ్ కోసం మార్కెట్ కొస్తున్న జిల్లా వాసులకు చెత్త కుప్పలే స్వాగతం పలుకుతున్నాయి. బతుకమ్మ పండుగ జరుపుకుందామంటే కాలనీల్లో పేరుకుపోయిన చెత్తే కళ్ల ముందు దర్శనమిస్తుండటంతో పట్టణ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆరు రోజులుగా మున్సిపల్ కార్మికులు నిరసనలు , ధర్నా లు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్ర మనోవేదనతో కొనసాగుతున్నారు మున్సిపల్ కార్మికులు. సమ్మెలో భాగంగా ఆరవ రోజు నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట గాంధీ పార్కులో మున్సిపల్ కార్మికులు శాంతియుత నిరసన చేపట్టారు . గత మూడు నెలలుగా తమకు వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకపోవడంతో తమ కుటుంబ పోషణ భారంగా మారిందని.. ప్రభుత్వం స్పందించి తమకు వెంటనే వేతనాలు చెల్లించాలని, లేనట్లయితే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇది ఇలాగే కొనసాగితే నిర్మల్ పట్టణం దసరా పండుగను చెత్త కుప్పల మద్యే జరుపుకోవాల్సి వస్తుందేమోనని స్థానిక జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పండుగను దృష్టిలో పెట్టుకుని చెత్తను తొలగించే ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లు తీర్చాలని నిర్మల్ పట్టణ వాసులు కోరుతున్నారు.

# ఆయుధాల నిలిపివేత సిగ్గుచేటు





**ఇజ్రాయెల్:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధంలో వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది నిరాశ్రయులై వలస వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను నిలిపివేయాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ పిలుపునిచ్చారు. అయితే ఈ నిర్ణయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఖండించారు. ఫ్రాన్స్ అధినేత తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. 'రాజకీయ పరిష్కారమే కీలకమని నేను భావిస్తున్నాను. ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను ఆపేస్తున్నాం. కాల్పుల విరమణ పిలుపును పట్టించుకోవడంలేదు. ఇది ఇజ్రాయెల్ పొరపాటు.. దాని భద్రతపై కూడా ప్రభావం చూపుతుందనుకుంటున్నా. యుద్ధం విద్వేషాలకు దారి తీసింది. లెబనాన్ మరో గాజాలా మారకూడదు' అని మెక్రాన్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా లెబనాన్‌లోని సరిహద్దుల్లో దళాలను పంపాలన్న నెతన్యాహు నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ పరిణామాలపై నెతన్యాహు మండిపడ్డారు. "ఇరాన్ నేతృత్వంలోని అరాచక శక్తులతో ఇజ్రాయెల్ పోరాడతున్నందున ప్రపంచం ఇజ్రాయెల్ వైపు నిలవాలి. కానీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో సహా ఇతర పాశ్చాత్య నాయకులు ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరాపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు. ఇరాన్ హెజ్‌బొల్లా, హమాస్, హూతీలపై ఆయుధ నిషేధం విధిస్తుందా?. అక్టోబరు 7 నాటి దాడుల్లో వేల మంది ఇజ్రాయెలీలు మరణించారు. అక్టోబరు 7నాటి దాడికంటే పెద్ద మారణకాండను ఉత్తర సరిహద్దుల్లో హెజ్‌బొల్లా ప్లాన్ చేసింది. ఈ పాశ్చాత్య దేశాలు మద్దతుగా నిలిచినా.. లేకున్నా ఇజ్రాయెల్ ఈ యుద్ధం గెలిచే వరకు పోరాడుతుంది" అని నెతన్యాహు ఓ వీడియోలో పేర్కొన్నారు.

**ఏడు యుద్ధరంగాల్లో పోరాటం..** తమ దేశం ప్రస్తుతం ఏడు యుద్ధరంగాల్లో పోరాడుతోందని నెతన్యాహు తెలిపారు. "ఇజ్రాయెల్ ప్రస్తుతం ఏడు చోట్ల శత్రువులకు వ్యతిరేకంగా పోరాడుతోంది. గాజాలో హమాస్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, యెమెన్‌లోని హూతీలు, వెస్ట్ బ్యాంక్‌లోని ఉగ్రమూకలు, ఇరాక్, సిరియాలోని మిలీషియాలు, ఇరాన్ నుంచి తనను తాను రక్షించుకుంటోంది" అని చెప్పారు.

# మెరీనా బీచ్‌లో తొక్కిసలాట....



భారీగా జనం వచ్చిన నేపథ్యంలో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోనూ నమోదు చేశారు. ఎయిర్ షో ముగిసిన తర్వాత సందర్శకులు తిరిగి వెళ్తున్న సమయంలో పరిస్థితి అదుపు తప్పింది. భారీగా జనం తరలిరావడం, ఉక్కపోతతో పలువురు సొమ్మసిల్లి పడిపోయారు. తీవ్ర రద్దీతో పలువురు కిందపడిపోయారు. దాంతో పలు వురు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు గాయాలకు గురయ్యారు. లక్షలాది మంది తరలిరావడంతో వారిని అదుపు చేయడంతో ట్రాఫిక్ అధికారులు నియంత్రించలేకపోయారు. మెరీనా బీచ్‌లోని ముఖ్యమైన విస్తీర్ణంలో ఉన్న కామరాజ్ సలైలోని మద్రాస్ యూనివర్సిటీ క్యాంపస్‌లోకి పలువురు వెళ్లడంతో రద్దీ స్వల్పంగా తగ్గింది. అయితే, ఎయిర్ షో కోసం చెన్నైలోని మెరీనా బీచ్‌లో కనీసం 10 లక్షల మంది తరలివస్తారని అంచనా వేస్తున్నా మని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి బీచ్‌కు జనం రావడం మొదలై.. మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. కార్యక్రమం ముగిసిన తర్వాత అందరూ ఒకేసారి వెళ్లిపోవడం గందరగోళానికి దారి తీసిందని ఓ అధికారి తెలిపారు. దాదాపు 21 సంవత్సరాల తర్వాత చెన్నైలో ఎయిర్ షో నిర్వహించారు. కార్యక్రమానికి వైమానిక దళం, తమిళనాడు అధికారులు విస్తృత ప్రచారం కల్పించారు. పెద్ద ఎత్తున జనం తరలిరావడం.. అందుకు తగ్గ ఏర్పాట్లు చేయకపోవడంతో జనం ఇబ్బందులకు గురయ్యారు. చాలామంది డీహైడ్రేషన్ బారినపడ్డారు. తాగేందుకు కనీసం నీళ్లు కూడా అందుబాటు లేవని.. నీటి కోసం కూడా వెళ్లలేకపోయినట్లు పలువురు పేర్కొన్నారు. మరో వైపు చెన్నైలో పగటిపూట దాదాపు 36డిగ్రీలకుపైగానే ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. మరో వైపు మెట్రోల్లోనూ రద్దీ కనిపించింది. గవర్నమెంట్ ఎస్టేట్ మెట్రో స్టేషన్, చింతాద్రిపేట ఎంఆర్‌టీఎస్ స్టేషన్ తదితర రైల్వేస్టేషన్లలో రద్దీతో జనం ఇబ్బందులకు గురయ్యారు.

# కాంగ్రెస్ మోసాలపై చర్చించండి..

హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్): గతేడాది దసరా సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నమ్మి తమ భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని గ్రామాల్లో ప్రచారం చేసిన యువత ఒక్కసారి ఆలోచించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గ్యారెంటీలు అమలు చేయలేకపోగా, మీ ఊళ్లలో అవ్వాతాతలకు పెంచుతామన్న పింఛన్ పెంచలేదన్నారు. రుణమాఫీ పూర్తి చేయలేదని.. రైతు బంధును నిలిపివేశారని.. రైతు భరోసా దిక్కులేకుండా పోయింది, బోనస్‌ను బోగస్ చేశారని ఆరోపించారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అన్నారని.. పది నెలలు గడిచినా అతీగతి లేదన్నారు. నాలుగు వేల నిరుద్యోగ భృతికి నీళ్లు వదిలారని విమర్శించారు. ఈ దసరాకు మీ ఊళ్లకు వస్తున్న కుటుంబ సభ్యులు, స్నేహితులతో అలాయ్ - బలాయ్ తీసుకుంటూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి చర్చించాలని పిలుపునిచ్చారు. మీ ప్రాంతాల్లోని కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలతో పాటు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్, బీసీ డిక్లరేషన్‌లపై ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు.

# మాది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం



సచివాలయంలో సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సర్వీసెస్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం జరిగింది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పంచాయత్ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సెక్రెటరీ లోకేష్ కుమార్, కమిషనర్ అనితా రామ చంద్రన్, స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లా, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. బోర్డు మీటింగ్ పదేళ్లుగా నిర్వహించకపోవడం పట్ల మంత్రి సీతక్క విస్మయ వ్యక్తం చేశారు. పదేళ్లుగా మీటింగ్ నిర్వహించకపోతే ఉద్యోగుల సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఎస్ఆర్‌డీఎస్ లో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ద్ధతిలో 3700కు పైగా ఉద్యోగులు ఉన్నట్లు సీతక్క తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు సుబ్బార్డనేట్ల, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. %ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం తమదని.. ఉద్యోగుల సంతోషంగా ఉంటేనే క్రియాశీలకంగా పని చేయగలుగుతారని మంత్రి సీతక్క అన్నారు. "అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు ఉద్దేశాలు ప్రజలకు చేరుతాయి. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రజలు ప్రభుత్వానికి ఆయువు పట్టు లాంటిది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు ప్రజల జీవన ప్రమాణాలను పెంచే శాఖ మనది. అందుకే వీలైనంత మేర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం. ఉద్యోగులకు భరోసా కల్పించేలా చర్యలు చేపడతాం. ఉద్యోగి కుటుంబానికి భరోసా కల్పిస్తాం. ఉద్యోగికి దురదృష్టవశాత్తు ఏదైనా జరిగితే కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పిస్తాం . ఎస్ఆర్‌డీఎస్ ఉద్యోగికి రిటైర్మెంట్ తర్వాత ప్రభుత్వ ఉద్యోగి వలె ప్రయోజనాలు కల్పించేందుకు ప్రయత్నిస్తాం. ఏండ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం. ఉద్యోగులకు రావాల్సిన అన్ని ప్రయోజనాలను అందజేస్తాం. దానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ఆర్థిక శాఖ ఆమోదం తీసుకుంటాం. అంతా చిరు ఉద్యోగులే.. వారిని కాపాడాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది." అని పేర్కొన్నారు.

## బహిరంగంగా మూత్ర విసర్జన చేయవద్దన్నందుకు దారుణంగా కొట్టిన వ్యక్తి



**న్యూఢిల్లీ:** బహిరంగంగా మూత్ర విసర్జన చేయవద్దన్న వ్యక్తిని మరో వ్యక్తి దారుణంగా కొట్టాడు. ఫుట్‌పాత్‌పై నిద్రించిన ఆ వ్యక్తిని గుర్తించిన తర్వాత కర్రతో దాడి చేశాడు. ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. గురువారం మోడల్ టౌన్ ప్రాంతంలోని పార్క్ వద్ద ఆర్యన్ అనే వ్యక్తి బహిరంగంగా మూత్ర విసర్జన చేయడంపై రాంఫాల్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. కాగా, ఆ తర్వాత ఆర్యన్ తన స్నేహితులతో కలిసి బైక్‌పై ఆ ప్రాంతానికి వచ్చాడు. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న రాంఫాల్ దుప్పటి తొలగించి అతడ్ని గుర్తించాడు. అనంతరం చేతిలో ఉన్న కర్రతో దారుణంగా కొట్టాడు. అక్కడి నుంచి వెళ్తూ మళ్లీ వెనక్కి వచ్చాడు. నిల్చొని బాధతో అల్లాడిపోయిన రాంఫాల్‌ను మళ్లీ చితకబాదాడు. ఆ వీధిలోకి ఒక కారు రావడం చూసిన ఆర్యన్ తన ఫ్రెండ్స్ బైక్‌పై అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసులు స్పందించారు. రాంఫాల్‌ను కర్రతో దారుణంగా కొట్టిన ఆర్యన్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడ్ని కోర్టులో ప్రవేశపెట్టగా బెయిల్‌పై విడుదలైనట్లు తెలుస్తున్నది.

## అత్యాచార కేసుల్లో మీడియో ట్రయిల్స్ అపండి : మమతా బెనర్జీ



**కోల్‌కతా:** సౌత్ 24 పరగణాలలోని కుల్టాలిలో పదేళ్ల బాలికపై శనివారం జరిగిన అత్యాచారం, హత్య ఘటనపై 'పోక్సో' యాక్ట్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోలీసులను ఆదేశించారు. నిందితులకు మూడునెలల్లోగా మరణశిక్ష పడేలా చూడాలన్నారు. కోల్‌కతా పోలీస్ బాడీ గార్డ్ లైన్స్‌లో పలు దుర్గా పూజలను వర్చువల్ తరహాలో సీఎం ఆదివారంనాడు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, నేరం నేరమేనని, దీనికి కులం, మతం అనే తేడా లేదని అన్నారు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. అత్యాచార కేసుల్లో మీడియా ట్రయిల్స్ ఆపేయాలని, ఇందువల్ల దర్యాప్తునకు ఆటంకం కలుగుతుందని అన్నారు. కాగా, ట్యూషన్ కోసం వెళ్లిన బాలిక తిరిగి రాలేదంటూ శనివారం రాత్రి ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని, ఈ కేసులో నిందితుడుని అరెస్టు చేయగా నేరాన్ని అంగీకరించాడని సౌత్ 24 పరగణాల ఎస్పీ పలాస్ చంద్ర ధాలి తెలిపారు. ఇలాంటి కేసుల విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని చెప్పారు. బాలికపై హత్యాచారం ఘటనతో గ్రామస్థులు శనివారంనాడు పోలీస్ స్టేషన్‌పై దాడి చేయడంతో భారీగా భద్రతా బలగాలను మోహరించారు.

### కుటుంబాన్ని బలితీసుకున్న ఆన్‌లైన్ బెట్టింగ్.. నలుగురు మృతి

**చిత్తూరు:** ఆన్‌లైన్ వేదికగా వేదికగా ఎందరో ఆన్‌లైన్ బెట్టింగ్ కాస్తూ, అప్పుల ఊబిలో చిక్కుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. తాజాగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు ఓ కుటుంబం బలైంది. ఈ విషాద ఘటన చిత్తూరు జిల్లాలో చోటు చేసుకుంది. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరుకు చెందిన నాగరాజా రెడ్డి బెట్టింగ్‌లకు పాల్పడి అధిక మొత్తంలో డబ్బులను పోగొట్టుకున్నాడు. అప్పులు కూడా ఎక్కువయ్యాయి. దీంతో.. అప్పుల బాధ భరించలేక రెండ్రోజుల క్రితం (శుక్రవారం) తన కుటుంబంతో కలిసి ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు వారిని చిత్తూరు ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో శుక్రవారం భార్యాభర్తలిద్దరూ మృతి చెందగా.. నిన్న చికిత్స పొందుతూ కుమార్తె సునీత మృతి చెందింది. కొద్దిసేపటి క్రితం చికిత్స పొందుతూ కుమారుడు దినేష్ సైతం మృతి చెందాడు. రెండు రోజుల సమయంలో కుటుంబంలోని నలుగురు మృతి చెందడంతో గ్రామం తీవ్ర విషాదం నెలకొంది.

## సికింద్రాబాద్ టు గోవా

# రైలు సర్వీస్ షురూ



**హైదరాబాద్,** :సిటీ చుట్టు పక్కల ప్రాంతాల నుంచి గోవా వెళ్లాలనుకునే వారి సౌలభ్యం కోసం మరో రైలును ప్రారంభించింది రైల్వేశాఖ. ప్రస్తుతం సికింద్రాబాద్–వాస్కోడ గామా మధ్య రెగ్యులర్ సర్వీసుకు (17603) తీవ్ర డిమాండ్ ఉండటంతో..మరో ట్రైన్‌ను అందుబాటు లోకి తెచ్చింది. సికిం ద్రాబాద్ నుంచి నేరుగా గోవాకు వెళ్లేలా సికింద్రాబాద్ వాస్కో డిగామా రైలును.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జెండా ఊపి ప్రారం భించారు. వారంలో రెండు రోజుల పాటు ఈ సర్వీసు అందుబా టులో ఉంటుంది. సికింద్రా బాద్ నుంచి వాస్కోడిగామా (170 39) వెళ్లే ట్రైన్ బుధ, శుక్రవారాల్లో అందుబాటులో ఉంటుంది. ఆయా రోజుల్లో ఉదయం 10 గంటలకు సికింద్రా బాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5.45 గంట లకు వాస్కోడి గామా చేరుకుంటుంది. వాస్కోడిగామా నుంచి సికింద్రాబాద్ (17040)కు గురు, శనివారాల్లో అందుబాటులో ఉంటుంది. ఆయా రోజుల్లో అక్కడ ఉదయం 9 గంటలకు ప్రారంభమై మరుసటి రోజు ఉదయం 6.20 గంటలకు సికింద్రాబాద్ చేరు కుంటుంది. ఏటా సుమారు 80 లక్షల మంది స్వదేశీ పర్యా టకులు గోవాకు ట్రిప్స్ వేస్తుండగా.. అందులో 20 శాతం మంది తెలుగువారే ఉంటారు. అయితే హైదరాబాద్ నుంచి నేరుగా వెళ్లే రైలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్తున్నారు చాలామంది టూరిస్టులు. ప్రస్తుతం నేరుగా వెళ్లే రైలు అందుబాటులోకి వచ్చింది.

**నయా గోవా రైలు ఆగే స్టేషన్స్ ఇవే...** కాచిగూడ, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుంతకల్, బళ్లారి, హోస్పేట, కొప్పల్, గడగ్, హుబ్బ ళ్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్డెమ్, మడగావ్ స్టేషన్లలో ఆగుతుంది. ఇందులో ఫస్ట్ ఏసీ, 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. ఈ నెల 4వ తేదీ నుంచి టికెట్ల బుకింగ్ చేసుకోవచ్చు.

## స్నానానికి వెళ్లి నదిలో మునిగిపోయిన ఐదుగురు చిన్నారులు మృతి



**పాట్నా:** బీహార్ లోని రోహ్‌టాస్ జిల్లా తుంబ గ్రామంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. సోనె నదిలో స్నానం చేస్తుం డగా ఏడుగురు విద్యార్థులు నీటిలో మునిగిపోయారు. వీరిలో ఐదుగురు మృత్యువాత పడ్డారు. తక్కిన ఇద్దరు చిన్నారుల కోసం గాలిస్తున్నారు. ఈ పిల్లలందరూ ఒకే కుటుంబానికి చెందిన వారని అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం ఏడుగురు పిల్లలు స్నానం కోసం నీటిలో దిగారని, వారంతా లోతు ప్రాంతంలోకి వెళ్లడంతో ఒక్కసారిగా మునిగిపోయారని చెబుతున్నారు. విషయం తెలిసిన స్థానికులు గాలింపు చర్యలు చేపట్టి ఐదు మృతదేహాలను వెలికితీశారు. మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. కాగా, తామంతా స్నానానికి దిగినప్పుడు ఒక పిల్లవాడు మునిగిపోతుంటే అతన్ని కాపాండేందుకు తాము నీటిలోకి దిగామని, అయితే తాము కూడా నీటిలోకి జారిపోవ డంతో ఏదోవిధంగా తప్పించుకుని బయటకు వచ్చామని గోలు కుమార్ అనే ప్రత్యక్ష సాక్షి తెలిపాడు. ఐదుగురు పిల్లలను ప్రాణాలతో కాపాడలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రమాద సమాచారం తెలియగా పోలీసులు, జిల్లా అధికారులు ఘటనా స్థలికి చేరుకుని ఐదు మృతదేహాలను వెలికి తీసినట్టు రోహ్‌టాస్ స్టేషన్ హెడ్ తెలిపారు. తక్కిన ఇద్దరికోసం గత ఈతగాళ్లు, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయని అన్నారు. మృతులంతా 8 నుంచి 12 ఏళ్ల లోపు వారేనని చెప్పారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ససారామ్ సదర్ ఆసు పత్రికి తరలించినట్టు తెలిపారు. ఈ ఘటనతో తంబ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## బెంగాల్‌లో పొరుగింటి మహిళపై అత్యాచారం, విషమిచ్చి హత్య



**బెంగాల్:** పశ్చిమ బెంగాల్‌లో అత్యాచారాలు నిత్యకృత్యంగా మారినట్లు కనిపిస్తోంది. అధికారంలో ఉన్న మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ సర్కార్ నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతోనే మృగాళ్లు విచ్చలవిడిగా చెలరేగుతు న్నారని ప్రతిపక్ష బీజేపీ ఆరోపిస్తోంది. ఇప్పటికే దక్షిణ 24 పరగణాస్ జిల్లాలో 11 ఏళ్ల బాలిక శుక్రవారం ట్యూషన్ నుంచి ఇంటికి వస్తుండగా మోస్తకిన్ సర్దార్ అనే యువకుడు ఆమెపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. ఆమె ప్రతిఘటిం చడంతో చంపేసి, కాలువలో మృతదేహాన్ని పారేశాడు. స్థానికంగా ఈ ఘటన తీవ్ర నిరసన, హింసాత్మక దాడులకు కారణమైంది. ఇదిలా ఉంటే రాష్ట్రంలోని తూర్పు మేదిని పూర్‌లో ఓ నిందితుడు పొరుగించిలో ఉంటున్న మహిళపై అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటన స్థానికంగా సంచల నంగా మారింది. స్థానిక ప్రజలు ఆగ్రహావేశాలతో నిందితు డిపై దాడి చేశారు. శనివారం ఈ ఘటన జరిగింది. స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలిని పటాష్‌పూర్‌లోని నిందితుడి పక్కింటిలో ఉన్న మహిళగా గుర్తించారు. ఆమెను తన ఇంట్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి, బలవంతంగా విషం తాగించాడు. విషం తాగించిన తర్వాత నిందితుడు మహిళని తన ఇంట్లోనే వదిలేసి పారిపోయాడు. స్థానికులు గమనించి ఆమెను హుటాహుటీన స్థానిక ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలింది. ఆదివారం తెల్లవారుజామున ఈ వార్త వ్యాపించడంతో కోపోద్రిక్తులైన మహిళలు, స్థానిక ప్రజలు నిందితుడిపై కర్రలతో దాడి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలా నికి చేరుకుని నిందితుడిని రక్షించి ఆస్పత్రికి తరలించారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నమూనా విడుదల



**హైదరాబాద్, :** ప్రపంచంతో పోటీ పడే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తయారు చేస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ స్కూల్స్‌కు సంబంధించిన నమూనాలను ప్రభుత్వం ఇవాళ విడుదల చేసింది. ఒక్కో స్కూల్స్ 20 నుంచి 25 ఎకరాల్లో నిర్మిస్తామని భట్టి విక్రమార్క వివరించారు. ఈ స్కూల్స్‌లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఇంగ్లీష్ మీడియం 12వ తరగతి వరకు బోధన అందిస్తామని తెలిపారు.

**పలు నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద నిర్మాణం...** ప్రస్తుతం 20 నుంచి 22 వరకు స్థలాలు సేకరించి ఆయా నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని ప్రకటిస్తున్నామన్నారు. కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఈ స్కూల్స్‌ను నిర్మిస్తారు. వీటితోపాటు మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, ఆందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, అచ్చంపేట, స్టేషన్ ఘన్‌పూర్, తిరుమలగిరి, తుంగతుర్తిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించనున్నారు. దసరా పండుగ కంటే ముందే భూమి పూజ చేసి నిర్మాణాలు చేపడతామన్నారు. గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు భారీగా నిధులు కేటాయిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.

**ప్రస్తుతం రాష్ట్రంలో 1023 రెసిడెన్షియల్ స్కూల్స్...**

ప్రస్తుతం రాష్ట్రంలో 1023 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయని, 663 స్కూళ్లకు సొంత భవనాలు లేవన్నారు భట్టి విక్రమార్క. బీసీలకు 367 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటే 306 అద్దె భవనాలు అని వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఈ ఏడాది రూ.5 వేల కోట్లు నిధులు ఖర్చు చేస్తామని చెప్పారు డిప్యూటీ సీఎం భట్టి. విజయదశమి ముందు రోజు ఈ నెల 11 వ తేదీన ఆ స్కూళ్లకు భూమి పూజ చేస్తామని తెలిపారు. వీలైనంత త్వరగా ప్రతీ నియోజకవర్గంలో ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు.

## పార్ట్ టైం జాబ్ కోసం పోటెత్తిన

# భారతీయ విద్యార్థులు



**కెనడా:** విదేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లిన విద్యార్థులు.. పార్ట్ టైమ్ జాబ్ చేస్తారన్న సంగతి అందరికి తెలిసిందే. అయితే ఓ హోటల్‌లో.. సర్వర్‌గా, వెయిటర్‌గా పని చేసేందుకు భారతీయులు భారీగా క్యూ కట్టారు. ఈ ఘటన కెనడాలో బ్రాంప్టన్‌లోని తందూరి ఫ్లేమ్ రెస్టారెంట్ వద్ద చోటు చేసుకుంది. సదరు రెస్టారెంట్‌లో సర్వర్, వెయిటర్ ఉద్యోగాల కోసం.. దాదాపు 3 వేల మంది విద్యార్థులు క్యూ కట్టారు. అందుకు సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బ్రాంప్టన్‌లో కొత్త రెస్టారెంట్ ప్రారంభించను న్నాం. అందులో సర్వర్లు, వెయిటర్ల జాబ్‌ల కోసం రెస్టారెంట్ నిర్వాహకులు ఓ ప్రకటన ఇచ్చారు. దీంతో ఆయా ఉద్యోగుల కోసం భారతీయ విద్యార్థులు పెద్ద క్యూ కట్టారు. అయితే ఈ ఉద్యోగాల కోసం భారీగా క్యూ కట్టిన ఈ వీడియోను మేఘ్ అప్‌డేట్స్ తన ఎక్స్ ఖాతా వేదికగా పోస్ట్ చేసింది. ఇది ఒక భయానక దృశ్యమన్ని అభివర్ణించింది. ఈ దృశ్యం కెనడాలో నిరుద్యోగాన్ని సూచిస్తుందని తెలిపింది. ఈ నేపథ్యంలో విదేశాల్లో ఉద్యోగాలు అందుకోవాలని కలలు కంటూ భారత్ నుంచి కెనడా బయలుదేరే విద్యార్థులు ఓ సారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మేఘ్ అప్‌డేట్స్ అభిప్రాయ పడింది. ఈ వీడియో వైరల్‌పై భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఆర్థిక మంద్యం నడుస్తుందని.. ఇటువంటి పరిస్థితుల్లో విదేశాలకు వెళ్లకుండా ఉండమే ఉత్తమమైన నిర్ణయమని ఒకరు స్పష్టం చేశారు. రెస్టారెంట్లల్లో చాలా మంది అంతర్జాతీయ విద్యార్థులు.. ఇలా పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తూ ఉంటారని మరొకరు గుర్తు చేస్తున్నారు. విద్యార్థులు చదువుకుంటూ.. ఇలా పార్ట్‌టైం ఉద్యోగాల చేస్తూ.. ఆర్థిక అవసరాలు తీర్చుకుంటారని ఇంకొకరు వివరించారు. అయితే ఇది నిరుద్యోగం ఎంత మాత్రం కాదని మరొకరు స్పష్టం చేశారు. ఇది కేవలం పార్ట్ టైం జాబ్ మాత్రమేనని వారు వివరిస్తున్నారు. తొలుత కెనడా వచ్చిన విద్యార్థులకు ప్రారంభం కొద్దిగా కష్టంగానే ఉండవచ్చు. కానీ ఈ కఠిన పరిస్థితులను వారు ఏదో ఒక రోజు అధిగమిస్తారు. అనంతరం సుసంపన్నమైన జీవితాన్ని వారు గడుపుతారని మరొకరు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# జైళ్లలో కులవివక్షతపై సుప్రీం చారిత్రాత్మక తీర్పు

కులాల కంపుతో కునారిల్లుతున్న రంగమే లేదంటే అది అతిశయోక్తే ! పుట్టిన నుండి చావు వరకు కులగజ్జే ! చివరికి తప్పు చేసి జైలులో ఉన్న ఖైదీలను కూడా ఈ కులజాడ్యం వదలలేదు. కుల వ్యవస్థ దేశానికి ఒక శాపంగా మారింది. నేటికీ సంస్కృతి, నాగరికత పెరిగినప్పటికీ మన సమాజంలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తోంది. దేశ అభివృద్ధిని నిరోధిస్తుంది.మనదేశంలో శిశువుకు పుట్టిన వెంటనే లభించే మొట్టమొదటి గుర్తింపు పత్రం కులం. వాళ్ళు పెద్దయ్యాక నచ్చితే మతం మార్చుకోవచ్చేమో గాని కులం మాత్రం మార్చుకోడానికి వీలులేదు. డబ్బు కంటే ఎక్కువ విలువ కులానికి ఇస్తున్న రోజులివి. డబ్బు సంపాదించి కోటీశ్వరుడు కావచ్చు. కానీ ఏమీ చేసినా కులం మాత్రం మారలేము.

కారణం సమాజంలో ప్రతీ దాంట్లో కులం కూరుకుపోయింది. పాఠశాలలో ప్రవేశ దరఖాస్తులో అధికారికంగా కులం నమోదు మొదలవుతుంది. ఆ సమయంలో ఏమీ తెలియని పసిపిల్లలు " కులం అంటే ఏమిటి ? " అని అడిగితే సమాధానం మనదగ్గర ఉండదు. సరే ఎవరి ఇష్టం వాళ్ళది. కానీ కులం పేరుతో ఏ భారతీయుడూ వివక్షతకు గురికాగూడదు. కుల వివక్షతకు గురికాకుండా మన రాజ్యాంగం మనలను రక్షిస్తుంది. కొంత మంది తమ స్వార్థం కోసం కుల వివక్షతను పెంచి పోషిస్తు న్నారు. రాజ్యాంగం మనకు ఎంత రక్షణ ఇస్తున్నా కూడా అనధికా రంగా కొన్ని కులాలు ఇప్పటికీ వివక్షకు గురవుతూనే ఉన్నాయి. జైలు బ్యారక్‌లలో కుల ఆధారిత వివక్షపై జర్నలిస్టు సుకన్య శాంత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పే దీనికి తార్కాణం.

**అగ్రకులాలకు వంటపని!**

రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటినుండి కులవివక్షతను తొలగించినప్పటికీ జైళ్లలో ఇంకా కులవివక్ష కొనసాగుతోందని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ నెల మూడవ తేదీన ఇచ్చిన తీర్పులో ఆందోళన వ్యక్తం చేసింది. ఖైదీల గౌరవం, సమానత్వం వివక్షతలేని హక్కును ఉల్లంఘించినందుకు వివిధ జైలు మాన్యువల్స్‌లోని నిబంధనలను "రాజ్యాంగ విరుద్ధం" అని పేర్కొంటూ, జైళ్లలో కుల ఆధారిత వివక్షకు సుదీర్ఘకాలంగా ఉన్న ఆచారానికి ముగింపు పలికి చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. తక్షణ సంస్కరణలకు పిలుపునిచ్చింది. జైలు ప్రాంగణాల్లో కుల ఆధారిత వివక్షను తొలగించేందుకు పలు ఆదేశాలు జారీ చేసింది. ఖైదీలకు గౌరవం ఇవ్వకపోవడం వలసవాదులు, వలసవాద పూర్వ యంత్రాంగాల అవశేషాలని మండిపడింది. "వలసవాద శకంలోని క్రిమినల్ చట్టాలు స్వాతంత్ర్యం అనంతరం ప్రభావితం చేస్తూనే ఉన్నాయి" అని పేర్కొంది. అగ్రకులాలకు వంటచేసే పనులు, అట్టడుగు వర్గాల వారికి క్లీనింగ్, స్వీపింగ్ పనులు, మురుగు కాలువలు, ట్యాంకులను శుభ్రపరచడానికి బలవంతం చేసే పద్ధతులు, అవాంఛనీయమైన పనులను చేయమని బలవంతం చేయడం లాంటి కుల ఆధారిత కేటాయింపుల జైలు మాన్యువల్‌లు నేరుగా వివక్ష చూపుతున్నాయని, ఇవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15 ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొంది. ఇది అట్టడుగు వర్గాలను దోపిడీ చేయడం లాంటిదని, ఖైదీలెవరూ వారి కులాన్ని బట్టి పని కేటాయింపులు, వారి బ్యారక్లు ఏర్పాటు చేయకుండా అందరికీ సమానంగా చూసుకోవాలని, అండర్ ట్రయల్, శిక్ష పడిన ఖైదీల రిజిస్టర్లలోని కులకాలమ్‌ను తొలగించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని జైళ్ల సిబ్బందిని ఆదేశించింది. ఇది మానవ గౌరవానికి స్పష్టమైన ఉల్లంఘన అని పేర్కొంది. వివక్షత వారి రాజ్యాంగ హక్కులను స్పష్టంగా ఉల్లంఘించడమేనని కోర్టు పేర్కొంది. కులాల ప్రాతిపదికన బ్యారక్‌లలో ఖైదీలను వేరుచేయడం, కులాల శ్రేణిలో వారి స్థానం



ఆధారంగా వారికి పనిని కేటాయించడం వివక్షతో కూడుకున్నదని, ఇది బలవంతపు శ్రమతో సమానమని పేర్కొంటూ సుప్రీంకోర్టు పద్ధతులన్నింటికీ స్వస్తి పలికింది. కుల ఆధారిత వివక్షను పరిష్కరించడంలో అనేక అంతరాలను గుర్తిస్తూ 2016 మోడల్ ప్రిజన్ మాన్యువల్‌ను కూడా ఈ తీర్పు లక్ష్యంగా చేసుకుంది. మాన్యువల్ కొన్ని రకాల వివక్షను నిషేధించినప్పటికీ జైళ్లలో కుల ఆధారిత విభజన కార్మిక విభజనను పూర్తిగా తొలగించడంలో విఫలమైందని కోర్టు పేర్కొంది. సమగ్ర సంస్కరణను కోరుతూ మాన్యువల్ స్కావెంజింగ్‌ను నిషేధించే 2013 చట్టాన్ని మాన్యువల్‌లో పొందుపరచలేదని విమర్శించింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ జైలు మాన్యువల్‌లను మూడు నెలల్లో వివక్షాపూరిత నిబంధనలను సవరించాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15, 17, 21, 23లను ఉల్లంఘిస్తున్నారనే కారణంతో రాష్ట్ర జైలు మాన్యువల్స్‌లోని వివిధ నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఈ తీర్పు వచ్చింది.

**గౌరవించే వాతావరణం ఉండాలి!**

కుల ప్రాతిపదికన ఖైదీలను వేరు చేయడం కుల భేదాలు లేదా శత్రుత్వాన్ని బలోపేతం చేస్తుందని, వీటిని మొదట నిరోధించాల్సిన అవసరం ఉందని, జైళ్లలో క్రమశిక్షణను కొనసాగించడానికి ఖైదీలను కుల ప్రాతిపదికన వేరుచేయాలని చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. కుల ఆధారిత వివక్ష వ్యక్తిగత ఎదుగుదలకు, అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని పేర్కొంటూ సుప్రీంకోర్టు ఆర్టికల్ 21 పరిధిని విస్తరించింది. అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులు కుల దురభిమానాలను అధిగమించేందుకు జైలు వ్యవస్థలు తప్పనిసరిగా అనుమతించాలని, సమానత్వం, గౌరవించే వాతావరణాన్ని అందించాలని తీర్పు చెప్పింది.

**లీగల్ సర్వీసెస్ అధికారులు సందర్శించాలి:**

ఈ తీర్పు భారతదేశంలోని జైళ్లలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, డినోటిఫైడ్ తెగలు (డిఎన్‌టిలు) సహా అట్టడుగు వర్గాల పట్ల వేళ్లూనుకున్న వివక్షాపూరిత పద్ధతులను ప్రత్యేకంగా ప్రస్తావించింది. కుల ఆధారిత పక్షపాతాలను ఎదుర్కోవడానికి, డీనోటిఫైడ్ తెగ సభ్యుల ఏకపక్ష అరెస్టులను నిరోధించడానికి అర్నేష్ కుమార్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ (2014), అమానతుల్లా ఖాన్ వర్సెస్ పోలీస్ కమీషనర్ ఢిల్లీ (2024) కేసులలో నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని బెంచ్ పిలుపునిచ్చింది. డీనోటిఫైడ్ తెగల సభ్యులు పుట్టుకతోనే నేరస్తులుగా పరిగణించబడే వర్గీకరణ వారి గౌరవానికి భంగం కలిగిస్తుందని, ఇది వారి గౌరవంగా జీవించే హక్కుకు హామీ ఇచ్చే ఆర్టికల్ 21 యొక్క స్థూల ఉల్లంఘన అని పేర్కొంది. అట్టడుగు వర్గాల రక్షణ విధానాలను రూపొందించడానికి, వనరుల సమాన పంపిణీని ప్రోత్సహించడానికి రాజ్యాంగం కొన్ని కులాలు, తెగలను యస్సీ, యస్టిలుగా గుర్తిస్తుందని, అయితే ఆర్టికల్ 15(1)లో స్పష్టంగా కనిపిస్తున్నట్లుగా, అట్టడుగు వర్గాల సభ్యులపై వివక్ష చూపడానికి కులం కారణం కాదు" అని ధర్మాసనం పేర్కొంది. ఈ తీర్పులో సూచించిన విధంగా కుల ఆధారిత వివక్ష లేదా వివక్షాపూరిత పద్ధతులు ఇప్పటికీ జైళ్లలో జరుగుతున్నాయో లేదో గుర్తించేందుకు 2016 మోడల్ ప్రిజన్ మాన్యువల్ కింద ఏర్పడిన జిల్లా లీగల్ సర్వీసెస్ అధికారులు, సందర్శకుల బోర్డు సంయుక్తంగా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని కోర్టు కోరింది. దానికి స్థితి నివేదిక సమర్పించాలని తెలిపింది.

**జనక మోహన రావు దుంగ....8247045230**

## కానరాని విల్లంబుల ధారణలు : కనుమరుగైన సాంప్రదాయాలు

యుగయుగాలుగా, తరతరాలుగా అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తున్న క్షీరధార హైందవ సంస్కృతి. ఆ పాల వెల్లువలో పెల్లుబికిన మీగడ తరగలైన హైందవ సనాతన ప్రాచీన సంప్రదాయాలు క్రమేపీ కనుమరుగు అవుతున్నాయి. పురాణేతిహాస, రుతుపరమైన, మత ప్రమేయ యుక్త, శీతోష్ణస్థితి, స్థానిక పరిస్థితుల సంబంధమైనవిగా పెక్కు సాంప్రదాయాలు అనాదిగా ఆచరించ బడుతున్నాయి. ప్రాచ్య, పాశ్చాత్య సంస్కృతుల ప్రభావం కారణంగా హైందవ సనాతన ఆచారాలు ఒక్కొక్కటిగా అదృశ్యమవుతున్నాయి. అలాంటి వాటిల్లో "ఉపాధ్యాయ వారోత్సవ" సంప్రదాయం ముఖ్యమైనది. బడి పిల్లలు దసరా సెలవులలో విల్లంబులు ధరించి, గిలకలు పట్టి, ఇంటింటికీ తిరిగి గురుదక్షిణ" కోరడమే "ఉపాధ్యాయ వారోత్సవ" కార్యక్రమం. విశ్వామిత్రుని వెంట రామలక్ష్మణులు విల్లంబులు ధరించి వెళ్ళడం నేపథ్యంగా తమ గురువును తోడ్కొని విద్యార్థులు చేతుల్లో రంగు బాణాలు ధరించి, దసరా పద్యాలు పాడడం, తమ తమ ఇల్లిల్లు తిరిగి తమ ఆయుధాలకు నివేదన తెమ్మంటూ, పప్పు బెల్లాలిమ్మంటూ తమను విద్యావంతులను చేస్తున్న గురువులకు కట్న కానులకలను ఇమ్మంటూ, అదే పాట, అదే ఆటగా గ్రామమంతా సందడితో ఎక్కడ కన్నా చిన్నారులే, ఎక్కడ విన్నా జయజయ ధ్వనాలే వినిపించేవి. పూర్వం విలువిద్య నేర్చుకొనే పిల్లలు తాము నేర్చిన విద్య దసరా నవరాత్రులలో ప్రదర్శించే వారు. అలనాటి ప్రదర్శనాచారక్రమం రానురాను తొమ్మిది రోజులలో గిలకలు చేత బట్టుకుని, తమ గురు వులకు బహుమానాలు, తమకు పప్పు బెల్లాలు సంపాదించే అలవాటు ఆచరణలోకి వచ్చినట్లు చెపుతారు. పిల్లల వయస్సు, తరగతిని బట్టి వివిధ కళలను పిల్లకు నేర్పి తమను పోషిస్తున్న పెద్దలతో చెప్పి మెప్పించి పెద్దలు ఆనందంగా ఇచ్చే కానుకలను పొందేవారు. పంతుళ్ళు వెనుక నడుస్తుంటే పిల్లలు వరుసల్లో పాడుతూ ప్రతి వాకిటా ఆగి దసరా మామూళ్ళు స్వీకరించే ఆత్మీయమైన ఆచార మిది. ప్రభుత్వ బడులు లేని ఎన్నో గ్రామాల్లో తమ స్థలాలను బడి పెట్ట డానికి నిస్వార్ధంగా దానం ఇచ్చే వారు. ఆ బడి ఇంకా ఇంకా ఎదగాలని తమ ధనాన్ని దసరా కానుకగా అందించేవారు. విద్యా భ్యాసానికి చేయూతను ఇచ్చే వారు. అదీ ధాన్య రూపంలోనే. అలాంటి పరిస్థితుల్లో వీధిబడి అయ్యవారికి కాస్త ఇబ్బందిగానే గడిచిపోయేవి రోజులు. అందుకే ఆయన బతకలేక బడిపంతులు అయ్యాడు. ఏదైనా పండగ వస్తే ఆయనకు జరుగుబాటు అంతంత మాత్రం. అప్పుడు ఆ ఊరివాళ్లే గౌరవంగా తలా కొంత భత్యం సమకూర్చేవారు. మరి పదిరోజుల పండగ దసరా వేళ ఊరితోపాటు తన ఇల్లూ కళకళలాడాలని గురువు, శిష్యులతో కలసి, గ్రామ పెద్దలు పోషకుల ఇళ్ళకు వెళ్ళి, వారి సాయం పొందేవారు. దసరా వచ్చిందంటే ప్రతీ గ్రామంలోనూ గురువులూ వారివెంట పిల్లలూ ఊరంతా తిరుగుతూ పాడుకునే పాటలు ఆ తరం వారికి గుర్తుకు రావలసినదే... ఆ అలవాటు ఇప్పుడు వెనుకబాటు అయింది. "పరగనాశ్వియుజ శుక్ల పక్ష మందు తెరగొప్ప దీవించ వస్తిమిట మేము శ్రీరస్తు విజయోస్తు దీర్ఘాయురస్తు, ధన కనక వస్తు వాహన సిద్ధిరస్తు. బాలకుల దీవెనలు బ్రహ్మ దీవెనలు, భూమి లోపల లేని భోగములు కల్గి ధనదాన్యములు కల్గి అంటూ శుభాకాంక్షలు తెలపడం... ఘనముగా కట్నములు గ్రక్కున ఇచ్చి, సెలవియ్యుడి మాకు శీఘ్రముగా, పట్టు పచ్చడి మిచ్చి పదిమాడలిచ్చి, గట్టి శాలువలిచ్చి కడియం లిచ్చి, అయ్యవారికి చాలు ఐదు వరహాలు, పిల్ల వాండ్లకు చాలు పప్పు బెల్లాలు, కొబ్బరి కురిడీలు కుండ బెల్లాలు అంటూ ఈయవలసిన వాటిని ఏకరువు పెడుతారు. ఏదయా మీదయా మామీద లేదా ఇంత సేపుంచుట ఇది మీకు తగునా? దసరాకు వస్తిమని విసవిసలు పడక, రేపురా మాపురాస్ మళ్ళీ రమ్మనక, చేతిలో లేదనక ఇవ్వలేమనక, ఇప్పుడే లేదనక, ఆప్పివ్వరనక, ఇరుగు పొరుగు వారు ఇస్తారు సుమ్మి, శీఘ్ర ముగ పంపుడి శ్రీమంతులార అంటూ ఇవ్వడంలో జాప్యం చేయవద్దని, వాయిదా చేయవద్దని మృదువుగా మర్యాదగా వేడుకుంటారు. పలుమార్లు మిమ్మెపుడు అడుగంగ రాము, అల్లుంద్రవలె కాదు అలిగి మిమ్మడుగ, చెల్లెంద్ర వలెగాదు చెలగి మిమ్మడుగ, అల దొమ్మరులము గాము ఆడి మిమ్మడుగ, మంత్ర తంత్రము కాదు మాయచే నడుగ, బలవంతులము కాదు బలముచే నడుగ, నిలువు జీతము కాదు నిలిచి మిమ్మడుగ అంటూ గడుసుగా చెపుతారు. ఎల్లపుడూ చదువులో నిమగ్నమవు తూండే పిల్లలు శరన్నవ రాత్రులలో ఆటవిడుపుగా, గురుదక్షిణ పొందే సంబరాల కార్యక్రమంగా ఆశ్వయుజ పాడ్యమి మొదలు విజయ దశమి దాకా నాడు కనిపించే పిల్లల విల్లంబులు ధారణలు, వినిపించిన సంప్రదాయ పద్యాలు నేడు ఆధునిక మాటున పూర్తిగా కనుమరుగైనాయి.

### శతకాలు వ్యక్తిత్వ వికాసానికి
# విలువైన గ్రంథాలు



నేటి యువత వ్యక్తిత్వ వికాస శిక్షణ నిమిత్తం వేలకు వేల్లు తగలబెడుతున్నారు. వ్యక్తిత్వ వికాసం నేర్పడానికి జాతీయ, అంతర్జాతీయస్థాయి ప్రత్యేకంగా శిక్షణను ఇచ్చే కేంద్రాలు వెలుస్తున్నాయి. ఇటువంటి శిక్షణా కేంద్రాలు పుట్టగొడగుల్లా పుట్టుకు రావడమేగాక ఇక్కడ ఊదర గొట్టినంత గొప్పగా బోధించరు. ఉపన్యాసం ఎక్కువ ! ఉపయోగం తక్కువ ! చందాన ఉంటుంది వీరి శిక్షణ. మన ఆలోచనా కోణం ఎట్లా ఉంటుందంటే "ఆంగ్లభాషలో వ్రాయబడిన పుస్తకాలలో ఎక్కువ జ్ఞానం ఉంటుందని, ఆంగ్ల భాషలో బోధించిన శిక్షణా కేంద్రాలు బాగుగా నేర్పుతాయని " ఇంకా ఎంత ఎక్కువ ధర పుస్తకాలు చదివితే అంత ఎక్కువ విషయం నేర్చుకోవచ్చనే ఒక తప్పుడు అభిప్రాయం మనలో చాలా మందికి ఉంది. ఉచితంగా చెప్పుతాం అంటే ఒకరూ కానరారు. యువత కొంత వయస్సు వచ్చిన తరువాత కృత్రిమంగా వీటిని నేర్చుకుంటున్నారు. అలా కాకుండా చిన్నప్పటి నుండే మన జ్ఞాన వ్యక్తిత్వ వికాసానికి మన తెలుగు సాహిత్యంలో వందల సంవత్సరాలకు పూర్వమే కొన్ని పుస్తకాలు వ్రాయబడ్డాయి. వీటి ఖరీదు స్వల్పం ! అందించే జ్ఞానం అధికం అటువంటి పుస్తకాలే మన తెలుగు శతకాలు.

జ్ఞాన వికాసం – వ్యక్తిత్వవికాసం:

శతకాలలో కావలసినంత 'వ్యక్తిత్వ వికాసం' దొరకుతుంది. చిన్న పిల్లలకు మాటలు వచ్చిన నాటి నుండి శతక పద్యాలను మనం ఆలపిస్తే వారికి స్పష్టమైన ఉచ్ఛారణ అలవాటు అవుతుంది. శతక సాహిత్యాన్ని చదివితే మనం జీవితంలో మనం ఎలా ఉండాలి ? ఎలా ఉండకూడదు ? ఏది మంచి ? ఏది చెడు ? లాంటి విషయాలు తెలుస్తాయి. నీతి సూత్రాలు, విలువలు, మానవత్వం , మంచి, మర్యాద, పెద్దలను గౌరవించడం వంటి విషయాలు తెలుసుకోవచ్చు. సంభాషణా నైపుణ్యం, నాయకత్వ లక్షణం, నిర్వహణా సామర్థ్యం, నైతిక జీవనసూత్రాలు, శ్రవణ నైపుణ్యం, సంకల్ప బలాన్ని, ఆత్మాభిమానాన్ని పెంచుతాయి. నీతి సూత్రాలు, విలువలు, మానవత్వం, మంచి, మర్యాద, పెద్దలను గౌరవించడం వంటి విషయాలు తెలుసుకోవచ్చు.



ఆత్మవిశ్వాసం కోల్పోతున్న అనేక సందర్భాలలో మనలో ఆత్మవిశ్వాస బీజాల్ని నాటి వాటిని మహావృక్షాలుగా పెంచేవి శతకాలు. స్థితప్రజ్ఞత లేని మనసు అదుపుతప్పి తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటుంది. ఇటువంటి సందర్భాలలో మనం నేర్చుకున్న శతకాల సారాంశం మన మనసును అదుపులో పెడుతుంది. పెద్దలకు నిత్య జీవితంలో వచ్చే చిన్న చిన్న కష్టాలను దాటే సలహాలు ఉంటాయి. వేమన సామాజిక నీతులు, సామాజిక చైతన్యం, కుటుంబ వ్యవస్థలోని లోటుపాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించడం, కుహనా గురువులు, దొంగ సన్యాసులు గురించి సామాన్య నీతులను సునిశితమైన హాస్య, వ్యంగ్య, అధిక్షేప చమత్కృతులతో కల్పించి, నవ్వించి ఎదుటివారి లోపాలను, తన లోపాలను, గుర్తెరిగి ఉపదేశించిన రీతిని గమనించేటట్లు చేసే శైలిని ఆయన ప్రదర్శించాడు. సామాన్యాలు మనోజ్ఞాలు అయిన ఉపమాన దృష్టాంతాలతో సూక్తిప్రాయంగా నీతులను బోధించాడు. ధర్మం ఆచరించే వాడిని నీచుడు నిందించినా నష్టం ఏమీ లేదు అనే విషయాన్ని మారద వెంకయ్య అమృత సముద్రంలో రెట్టవేసే కాకితో పోల్చాడు. అమృత సముద్రముపై నుండి కాకి ప్రయాణం చేస్తూ ఆ సముద్రంలో ఆ కాకి రెట్ట వేస్తుంది. అంతమాత్రం చేత, ఆ సముద్రానికి ఏమీ లోటు రాదు. అలాగే ధర్మాత్ముడిని నీచుడు నిందించినా ఆ ధర్మమూర్తికి లోటు రాదు అని చెప్పారు. వరదలు వస్తే మునిగిపోయే పొలమును దున్నడం, కఱవు వచ్చినప్పుడు బంధువుల ఇళ్ళకి వెళ్ళడం, రహస్యాన్ని ఇతరులకు చెప్పడం, పిరికివాడికి సేనా నాయకత్వమును ఇవ్వడం వంటివి ఒక వ్యక్తి చేయకూడని పనులుగా బద్దెన కవి పేర్కొన్నాడు. జాతకాలు చెప్పడం, అబద్ధాలు కల్పించడం, ధర్మాన్ని తప్పడం, చాడీలు చెప్పడం, హింసలు చేయడం, ఉన్నవీ లేనివి పలకడం, మొదలగు వాటిని ఇతరుల ధనాన్ని ఆశించి చేసే పనులుగా ధూర్జటి కవి పేర్కొన్నాడు. లోతయిన భావాలను వాడుక భాషలోని పదాలతో చెప్పి సామాన్య మానవుని కూడా జ్ఞానిని చేయగలిగినవి ఈ శతకాలు. ఇందులో కొన్ని విలువైన తెలుగు పద్యాలు కనీసం నెలకు రెండు నేర్చుకుంటే, భవిష్యత్తులో సామాజిక, నైతిక విలువలు నేర్చుకునే అగత్యం తప్పుతుంది. శతకాలన్నీ సమకాలీన సమాజాన్నీ, సాహిత్యాన్నీ, భాషనూ ప్రతిఫలించే చక్కటి కవిత్వ ప్రక్రియ. తెలుగు సాహిత్య ప్రక్రియలలో సామాన్య ప్రజలు కూడా చదివి అర్థం చేసుకోవటానికి వీలుగా ఉన్నవి శతకాలు. ఎంతో లోతైన భావాలను వాడుక భాషలోని పదాలతో చెప్పి, సామాన్యున్ని జ్ఞానిని చేయగలిగినవి శతకాలు. శతకాల వలన ఆనాటి సమాజం ఎలా ఉండేదో తెలుసు కోవచ్చు. శతక పద్యాలు సమకాలీన సమాజాన్ని ప్రతిబింబింభిస్తాయి. వెరసి వ్యక్తిత్వవికాసాన్ని అందిస్తాయి.

గతంలో ఘనకీర్తి ఉన్నవే!

వేమన, సుమతీ శతకాల కోసం ఇప్పటి తరంలో ఎంత మందికి తెలుసో తెలియదు గాని ఇంతకు ముందరి తరానికి మాత్రం ఇవి సుపరిచితాలే ! గతంలో శతకాల ఘనత అమోఘం.



కింజరాపు అమరావతి
9494588909

# తెలంగాణ సంస్కృతి బతుకమ్మ

ఎంగిలిపూల బతుకమ్మ ఎలుగెత్తి చాటె
పల్లె పల్లెలో బతుకమ్మ పండుగ
గడప గడపన గౌరమ్మకు పూజలు
వాడ వాడ ల వాకిల్లా బతుకమ్మ!!

దండిగా పువ్వుల జాతర
పువ్వులను పూజించే పచ్చని సంస్కృతి
పల్లెలను పసుపు వర్ణం చేస్తది బతుకమ్మ
బతుకు చిత్రం మార్చే బంధు సంస్కృతి!!

బతుకు నిచ్చే బంగారు బతుకమ్మ
అలయి బాలయి అనే అందమైన
సంస్కృతి
కమ్మని పాటల పూదోట బతుకమ్మ
రాగం మెత్తి నినాదమై వినిపిస్తది!!

అందరిని ఒక్కటి చేసే పండుగ
తల్లి లెక్క చెల్లి లెక్క ఆత్మీయ బంధం
తెలంగాణ ప్రతీక బతుకమ్మ పండుగ
సంతోషాన్ని నింపే సద్దుల బతుకమ్మ!!



-దేవులపల్లి రమేశ్
సిద్దిపేట, నంగునూర్
9963701294

# వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత

వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే వన్య ప్రాణుల వారోత్సవాల ముఖ్యోద్దేశం. ఏటా అక్టోబర్ మొదటి వారంలో దినోత్సవాన్ని అంతర్జా తీయంగా నిర్వహిస్తున్నారు.

మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థక మవుతున్న నేపథ్యంలో.. వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతీ ఏటా అన్ని దేశాలు దీన్ని వన్య ప్రాణుల దినోత్సవాన్ని జరుపు తున్నాయి.

వన్య ప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడుకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యం లోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్య ప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102.

1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. జాతీయ వన్యప్రాణి చట్టం 1972, వన్యప్రాణులను వేటాడటాన్ని పూర్తిగా నిషేధించింది.

ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా.. వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి.



అంతర్జాతీయంగా పులి చర్మానికి, గోళ్లకు, ఎముకలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో.. వేటగాళ్ల చేతిలో చిరుతల బలైపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశవ్యాప్తంగా ఉన్న అడవుల్లో దాదాపు నలభై వేలకు పైగా ఉన్న పులులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కానీ 1972 నాటికే ఆ సంఖ్య మూడు వేలకు పడిపోయిందంటే.. అప్పటి ప్రభుత్వాలు ఎంతటి నిర్లక్ష్య వైఖరి అవలంభించాయో స్పష్టంగా అర్థమవుతోంది. సాధారణంగా పులుల జనాభాను లెక్కించేందుకు ఇంతకు ముందు పాదముద్రలను గుర్తించడం ఒక్కటే మార్గం. అవి సంచరించే ప్రాంతాల్లో రహస్య కెమెరాలను ఏర్పాటు చేసి.. వాటి పాదముద్రలను సేకరించేవారు. అయితే ఇది చాలా కష్టంతో కూడుకున్న పని. కచ్చితమైన లెక్కకు ఆస్కారం కూడా తక్కువే. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891 పులులు ఉండగా వాటిలో 2226 మన దేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతం పైగా మనదేశం లోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాత పడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా74 పులులు మరణించినట్టు లెక్కలు చెబుతున్నాయి. 2006లో పులులను స్మగ్లర్ల బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు.

" భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతం పైగా మనదేశం లోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాత పడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా74 పులులు మరణించినట్టు లెక్కలు చెబుతున్నాయి.

భారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియ జేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతో పాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశంలో అడవులు అన్యాక్రాంత మవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్చగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం. విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ వన్య ప్రాణుల దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ ..

### భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురులకు ఉరి శిక్ష ఖరారైన దినం

భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ (లాలా లజపత్ రాయ్) కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతా లిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. లాలా లజ్‌పత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్ లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు.

భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. '%ఝెతీత్ఖిత్ శీట జుఇవఎట్అశీఅ ాాఅ ావత్వఅఎవ ాాట ణమ్ఫ్ష్ర%' అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు.

1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ ఇలా శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింహ్ 2. సుఖఃదేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీలాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి



అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్నాథ్ తివారిలకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణ లో ఉన్నవారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలు లో వినిపించారు.

తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయకుండా కాల్పుల బృందం చేత హతమార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయన్ను ఉరితీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరితీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు.

అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరితీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని..సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాలోని హుస్సేనివాలా వద్ద నేషనల్ మెమోరియల్ ఉంది. లాహోర్ జైలులో ఉరిశిక్ష తరువాత, శివరామ్ రాజ్‌గురు, భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్ మృతదేహాలను రహస్యంగా అక్కడికి తీసుకు వచ్చారు. వాటిని అధికారులు అక్కడే దహనం చేశారు. ప్రతి సంవత్సరం మార్చి 23 న, అమరవీరుల దినోత్సవం (షాహీద్ దివాస్)నాడు ముగ్గురు విప్లవకారులను జ్ఞాపకం చేసుకుంటారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# తెలంగాణ మాండలికానికి వన్నె తెచ్చిన పాకాల యశోదారెడ్డి

(అక్టోబర్ 7న వర్ధంతి సందర్భంగా)



ఆమె మాండలికానికి పెట్టింది పేరు. మాండలికానికి మెరుగులు దిద్దిన సాహితీవేత్త. 'సూటి తప్ప పక్క పోటెరుగదు నా మాట' అని పొల్లు పోని వ్యక్తిత్వంతో తెలుగు మాండలిక పదసంపదకు, పరిరక్షణకు ఎనలేని సేవలందించిన పాకాల యశోదారెడ్డి. రాష్ట్ర అధికార భాషాసంఘం అధ్యక్షురాలిగా పనిచేసిన ఏకైక మహిళ. మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లిలో సరస్వతమ్మ కాశిరెడ్డి దంపతులకు ఆగస్టు 8, 1929లో యశోదారెడ్డి జన్మించారు. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన ఆమెను రుక్కునమ్మ చేరదీసి పెంచారు. చదువే ప్రాణంగా పెరిగిన ఆమె ఉన్నతవిద్యను అభ్యసించారు. 1955లో హైదరాబాద్ ఉమెన్స్ కాలేజీలో తెలుగు ఉపన్యాసకురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. సంస్కృతం, జర్మన్ భాషలను అధ్యయనం చేసిన యశోదారెడ్డి తెలుగులో 'హరివంశములు' అంశంపై పరిశోధన చేసి 1969లో డాక్టరేట్ పట్టాను పొందారు.

తన పన్నెండో ఏట నుండి రచనలు చేయడం మొదలుపెట్టి సుమారు 30గ్రంథాలను ప్రచురించారు. పారిజాతాపహరణ పర్యాలోచనము, ఆంధ్ర సాహిత్య వికాసము, నేమాని భైరవకవి, ఉత్తర హరివంశము, భారతంలో స్త్రీ, అమరజీవులు, నారదీయం, చిరుగజ్జెలు, ద్విపద, ప్రబంధ వాఙ్మయము, రచ్చబండ, నాగి, అచ్చ తెలంగాణ యాసలో రాసిన మావూరి ముచ్చట్లు, ఎచ్చుమ్మ కతలు, ధర్మశాల తదితర రచనలు ఆమె సాహిత్య పటిమకు నిదర్శనాలు.

నవల, కథ, కవిత, వ్యాసం తదితర ప్రక్రియల్లో సాగిన రచనావ్యాసంగం తెలుగు సాహిత్యలోకంలో ఆమెకు ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టాయి. 'మూసీ', 'పరిశోధన', 'ఆంధ్రప్రదేశ్', 'జాగృతి', 'ప్రజాతంత్ర', 'భారతి', 'నా తెలంగాణ' పత్రికల్లో ఆమె రాసిన వందలాది పరిశోధనాత్మక వ్యాసాలు ప్రచురితమయ్యాయి. తెలంగాణ మాండలికంలో రాసిన కథలు, హాస్యరచనలు, పండగలు – పబ్బాలు, ఎచ్చుమ్మ ముచ్చట్లు, మహాలక్ష్మి ముచ్చట్లు, జెర ఇనుకోవే తల్లీ అనే శీర్షికలతో రెండు వందలకు పైగా ప్రసంగాలు ఆకాశవాణిలో ప్రసారమయ్యాయి. 1949 –50 ప్రాంతంలో దక్కన్ రేడియోలో మాండలిక భాషలో మొట్టమొదటి కథలు, సంభాషణలు, పిల్లల నాటికలు ప్రారంభించిన ఘనత ఆమెకే దక్కింది. తెలంగాణ నుడికారంతో కథలు రాయమని తొలుత ఆమెను బెజవాడ గోపాలరెడ్డి, తిరుమల రామచంద్ర ప్రోత్సహించారట. అలా మాండలికంలో సాహిత్యాన్ని సృష్టించిన ఆద్యురాలుగా తెలంగాణ చరిత్రలో సుస్థిరంగా ఆమె పేరు నిలిచిపోయింది. రచయితే కాకుండా ఆమె గొప్ప వక్త. పండితులు మెచ్చే భాషలో ఉపన్యసిస్తూ, ముచ్చటగొలిపే మాండలిక యాసతో సభికులను ఆకట్టుకేనేలా ప్రసంగించేవారు. ఆమె ఉపన్యాసం విన్న ప్రఖ్యాత చిత్రకారుడు పి.టి.రెడ్డి ఆమెను ఇష్టపడి పెళ్ళి చేసుకున్నారు. ఉద్యోగ, సాహిత్య జీవితానికి ఆయనందించిన తోడ్పాటుతో ఆమె ఎన్నో రచనలు చేశారు. చిత్రకళా ప్రదర్శనల కోసం భర్తతో పాటు దేశవిదేశాల్లో పర్యటించి 'భారతీయ చిత్రకళ' గ్రంథాన్ని రచించారు.

మారుతున్న భాషా ప్రవాహంలో ప్రాచీన రూపాలు కొట్టుకుపోకుండా కాపాడటం భాషావేత్తల బాధ్యతగా భావించిన యశోదారెడ్డి మాండలికపదాలను, జాతీయాలను, పదబంధాలను, పరిణామక్రమంలో మాండలిక పదాలు పలకడంలో వస్తున్న మార్పులను గ్రంథస్థం చేశారు. అనేక భాషా సాహిత్య సంఘాలకు విశిష్ట సభ్యురాలిగా ఉండి సేవలందించిన ఆమె 1990 నుంచి 1993 వరకు రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలిగా పనిచేశారు.

ఆమె అందుకున్న పురస్కారాలకు కొదవేమి లేదు. రాష్ట్ర సాహిత్య అకాడమీ నుంచి 'ఉత్తమ రచయిత్రి' పురస్కారం అందుకున్నారు. ఆగ్రా విశ్వవిద్యాలయం నుంచి డి.లిట్ గౌరవ పట్టాను పొందారు. 33 సంవత్సరాలు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలో పనిచేసిన యశోదారెడ్డి ప్రొఫెసర్‌గా, సాహితీ వేత్తగా, విమర్శకురాలిగా ప్రత్యేకమైన శైలి, నిష్కర్షగా మాట్లాడే వ్యక్తిత్వం గల సమర శీల వనిత. తెలుగుభాషను సజీవభాషగా, తెలంగాణ మాండలికాన్ని నిలబెట్టడంతో కృషి చేసిన ఆమె అక్టోబర్ 7, 2007లో మరణించారు. వారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి కావాలి. వారి అడుగు జాడలలో పయనించుధాం

-కామిడి సతీష్ రెడ్డి జడలపేట
జయశంకర్ భూపాలపల్లి జిలా
తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు...
9848445134.

# మహిళ అనుమానాస్పద మృతి కేసును చేధించిన పోలీసులు

**నిందితురాలు మంజులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు - మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డీసీపి సురేష్ కుమార్, అదనపు డీసీపి సత్యనారాయణ**



**కూకట్ పల్లి అక్టోబర్ 06 (ది క్రైమ్ న్యూస్):** కూకట్‌పల్లి లో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతదేహం లభించిన కేసులో నిందితురాలు మంజులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు బాలానగర్ డీసీపి సురేష్ కుమార్, అదనపు డీసీపీ సత్యనారాయణ లు తెలిపారు. ఆదివారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మహిళా అనుమానాస్పద మృతి కేసు పై వివరాలను వెల్లడించారు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధి భాగ్యనగర్ కాలనీ ప్రాంతంలో నివసించే ప్రియాంక అనే మహిళ వృత్తి రిత్యా వ్యభిచారం చేస్తూ జీవనం సాగిస్తుంది. ఇదే వృత్తిలో ఉండి జీవనం సాగిస్తున్న మరో మహిళ కూకట్ పల్లి ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న మంజుల అనే మహిళతో ప్రియాంక కు పరిచయం ఏర్పడి, స్నేహం కుదరడంతో ప్రియాంక తన వద్ద ఉన్న చెవి పోగులు, వెండి ఆభరణాలను మంజుల వద్ద దాచి పెట్టింది. గత నెల 30వ తేదీన తన బంగారు, వెండి వస్తువులను తిరిగి ఇవ్వాలని మంజులను కోరగా, అందుకు ఆమె నిరాకరించడంతో, ప్రియాంక తనకు తెలిసిన వారితో మంజులను బెదిరించి తన బంగారు చెవిపోగులు, వెండి అభరణాలను తీసుకుంది. ఇది మనస్సులో పెట్టుకున్న మంజుల తనకు ప్రియాంకతో ప్రాణహాని ఉందని భావించి, మంజుల ప్రియాంకను తన ఇంటికి తీసుకువెళ్లి, బాగా మద్యం తాగించిన అనంతరం ప్రియాంకను మంజుల తన స్కూటీ పైన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని లోధా అపార్ట్మెంట్ ముందున్న ఉదాశీన్ మఠం ఖాళీ స్థలంలో చెత్తకుప్పలో పడేసి, తన వెంట తెచ్చుకున్న కత్తితో గొంతు కోసి హత్య చేసిన మంజుల. నేరం తన మీదికి రాకుండా ఉండేందుకు ప్రియాంక పై అత్యాచారం చేసి హత్య చేశారని నమ్మించడానికి, ప్రియాంక పై ఉన్న బట్టలు మొత్తం చింపి, ప్రియాంక యోని పై భాగంలో మొత్తం బట్టలు విప్పేసి వెళ్లిపోయినట్లు నిందితురాలు మంజుల తమ విచారణలో నేరం అంగీకరించిందని పోలీసులు తెలుపారు. కేసు నమోదు చేసుకున్న కుకట్ పల్లి పోలీసులు విచారణ చేస్తున్న తరుణంలో నిందితురాలు మంజూలను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం తనే చేసినట్లు అంగీకరించిందన్నారు. దీంతో అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు బాలానగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి సత్యనారాయణ, కూకట్‌పల్లి ఏసిపి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ ముత్తు, సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి గెలుపు ఖాయం

### జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** రానున్న పట్టాభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయఢంకా మోగించబోతున్నదని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పట్టాభద్రుల ఓటు హక్కు నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ సభ్యులకు ధరఖాస్తు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను బిజెపి గెలుచుకుందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సైతం ఎక్కువ స్థానాలను గెలుచుకొని రికార్డు సృష్టించిన ఘనత బిజెపికి ఉందన్నారు. రాబోయే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలో సత్తా చాటుతామని శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపె దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, నాయకులు పర్శ సమ్మయ్య, అక్కెపల్లి క్రాంతి కుమార్, మంథెన కృష్ణ, బెజ్జంకి దిలీప్ కుమార్, రాపర్తి గోపి, శివంగారి సతీష్, ఎండి ఫహీం, మొలుగూరి రాజవీరు, మోర మనోహర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి

### గొట్టిముక్కల వెంకటేశ్వర రావు



**కూకట్ పల్లి అక్టోబర్ 06 (ది క్రైమ్ న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొమ్మనిగడ్డ లోని నల్లపొచ్చమ్మ దేవాలయంలో, దయారుగూడ పోచమ్మ గుడి వద్ద ఏర్పటుచేసిన అమ్మవారి ప్రతిమలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్ శ్రీనివాస్) మేకల రమేష్, కూతురు సురేష్, కృష్ణవేణి, బచ్చలి మధు లు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లి లో అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ మళ్లింపుపై విశ్వసనీయ సమాచారం అందుకున్న డిప్యూటీ తహశీల్దార్ రవీందర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం శనివారం అంతర్గాం మండలం కుందన్‌పల్లి గ్రామంలో 139 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఇందులో నక్కా జితేంద్రపై 6ఎ కేసు నమోదు చేశారు. .అల్లెంకి వీరన్, జీడి శ్రీనివాస్ లపై ఇంతకుముందు అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు ఉన్నాయని తెలిపారు. పట్టుబడిన వాహనంతో పాటు పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నాట్లు ,వీటి విలువ సుమారు 12 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం ఏఎస్ఐ వెంకటస్వామి ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కర్షక రత్న అవార్డ్ అందుకున్న యాదగిరి శ్రీనివాస్




**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** బహుజన సాహిత్య అకాడమీ వారు 2024 సంవత్సరానికి గాను వ్యవసాయ రంగంలో కర్షక రత్న జాతీయ అవార్డు కల్వచర్ల గ్రామానికి చెందిన యాదగిరి శ్రీనివాస్ కు అందజేశారు. తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ దక్షిణ భారతదేశ ఎనిమిదవ సాహిత్య సమ్మేళనం లో అందజేశారు. నేర్చుకున్న చదువును సొంత పొలంలో పాటిస్తూ, భూమి సారం కాపాడుకుంటూ వారసత్వ దేశవాళీ వరి విత్తనాలను భావితరాలకు అందించాలనే తపనతో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ సాగు చేస్తున్న వ్యవసాయం చాలా గొప్పదని అకాడమీ వారు ప్రశంసించారు. వ్యవసాయం శాఖలో వ్యవసాయ విస్తరణ అధికారిగా పని చేస్తూ ఉన్నత చదువులకు కొరకు దీర్ఘకాలిక సెలవులో ఉన్నప్పటికీ సహజ వ్యవసాయంలో ఈయన కృషి అభినందనీయమని వ్యవసాయంలో ముఖ్యమైన భూమిని కాపాడుతూ భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను అందించడమే కాక ప్రస్తుత తరానికి మంచి ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఉండాలని.. పురుగు మందులు విష రసాయనాలు వాడకంలో నియంత్రణ పాటించాలని ప్రకృతి కాపాడితేనే అది మనలను కాపాడుతుంది అని నిర్వాహకులు పేర్కొన్నారు...

## ఓసి.1 ను సందర్శించిన మైన్స్ సేఫ్టీ డైరెక్టర్



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) రాజీవ్ ఓంప్రకాష్ వర్మ ఆదివారం సింగరేణి రామగుండం మూడవ డివిజన్ ఓసీపీ.1 ప్రాజక్ట్ లో సందర్శించారు. ఉదయం ప్రాజెక్ట్ కు వచ్చిన ఆయనను ప్రాజక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ శాలువా కప్పి, పూల మొక్కను అందజేసి ఆహ్వానించారు. ఇక ఇక్కడికి వచ్చిన ఆయన ముందుగా ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ ను సందర్శించి, నూతనంగా ప్రారంభం కానున్న రామగుండం ప్రాజక్ట్ ఎక్స్-ప్యాన్షన్ కొరకు ప్రతిపాదనలు, సర్వే చేసిన ఏరియాని మ్యాప్ ద్వారా పరిశీలించారు. బొగ్గు వెలికితీత పనులను కూడా పరిశీలించారు. అనంతరం ఫేస్ -2 సబ్ స్టేషన్ భిలాయి ఫీడర్, ఫేస్-1 సబ్ స్టేషన్ లలో కూడా తనిఖీ నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీ లో రక్షణపై అవగాహన, నైపుణ్యతను పెంపొందించడం కొరకు, రక్షణ నిర్వహణపై ప్రణాళిక ను తయారు చేయడంపై, సంబంధిత అధికారులకు, సూపర్వైసర్ లకు శిక్షణ ఏర్పాటు చేయాలని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజక్ట్ మేనేజర్ ఉదయ్ హరిజన్, ఏరియా ఇంజనీర్ విజయ శేఖర్ బాబు, ప్రాజెక్టు ఇంజనీర్ ఉదయ భాస్కర్, డిజిఎం సిహెచ్‌పి కాశీ విశ్వేశ్వర రావు, కాలరీ ఇంజనీర్ నజీర్ అహ్మెద్, ఎలక్ట్రికల్ ఇంజనీర్ రాజు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ఇంజనీర్ అరవింద్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నట్లు ప్రాజక్ట్ సంక్షేమ అధికారి సాయికృష్ణ తెలిపారు.

## నియో స్కిన్ సెంటర్ పాల్గొన్న ప్రారంభోత్సవంలో గొట్టిముక్కల పాండురంగ రావు



**కూకట్ పల్లి అక్టోబర్ 06 (ది క్రైమ్ న్యూస్):**మాదాపూర్ లోని నియో స్కిన్ కొత్త బ్రాంచ్ ప్రారంభోత్సవంలో భాగంగా ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు, పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొట్టిముక్కల పాండురంగ రావు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పీ.ఏ.సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, సినీ ఆర్టిస్ట్ ఈటీవీ ప్రభాకర్, రామ్ నగర్ బన్నీ మూవీ టీం, క్లినిక్ యాజమాన్యం పాల్గొన్నారు.

## లక్ష్యం కోసం నిరంతరం పోరాటం చేయాలి

### గెలుపు, ఓటమిలు సహజం - సింగరేణి ఎక్స్ ప్లోజీవ్స్ జీఎం దేబ్బూలల్ బైద్య



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** మనము అనుకున్న లక్ష్యం కోసం నిరంతరం పోరాటం చేయాలని సింగరేణి ఎక్స్ ప్లోజీవ్స్ జీఎం దేబ్బూలల్ బైద్య అన్నారు. సెంటినరీ కాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో ఆదివారం సాయంత్రం అండర్-16 క్రికెట్ పోటీల విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. పెద్దపల్లి ఎస్. జి.ఎఫ్.టి కెప్టెన్, రత్నాపూర్ కు చెందిన పల్లె సాక్షిత్ రావు ఆధ్వర్యంలో రెండు రోజులుగా సాగిన ఈ పోటీలలో పోటీలకు ముఖ్యఅతిథిగా జీఎం విచ్చేశారు. ప్రతి క్రీడలలో గెలుపు,ఓటములు సహజమని అన్నారు. గెలిచిన సంతోష పడవద్దని, ఓడిన బాధ పడవద్దని అన్నారు. ప్రతిరోజు ఏ క్రీడలలో మనం అనుకున్న విధంగా సాధన చేయాలని ఆయన అన్నారు. మనము అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించి పోరాటం చేసి ఫలితం పొందాలన్నారు. ఫైనల్ లో గోదావరి ఖని జట్టు పై,సెంటినరీ కాలనీ జట్టు గెలుపొందింది. విజేతలకు జీఎం బైద్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎన్టీయూ ఫ్యాకల్టీ బుద్ధుల రవీందర్ సీనియర్ పాత్రికేయులు పీవీరావు,బుర్ర. తిరుపతి,చిందం రమేష్,పీఈటీ శేఖర్ తో పాటు తన్నీరు ప్రదీప్,సందేవేన కుమార్, సాంబటూరి జగ్గూ,సెంటినరీ కాలనీ కెప్టెన్ పల్లె సాక్షిత్ రావు,కృష్ణవేణి కెప్టెన్ ఆర్.యస్వంత్, పాల్గొన్నారు.

## అమ్మ వారి సేవలో పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి సెప్టెంబర్ 06 (ది క్రైమ్ న్యూస్):** దేవి శరనవరాత్రుల సందర్భంగా కూకట్ పల్లి ఏ.ఎస్ రాజునగర్‌లో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మంటపం వద్ద రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఎస్ రాజు నగర్ కమిటీ సభ్యులు రాజు నాయుడు పురేందర్ రెడ్డి ని శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మ వారి సేవలో డి. లక్ష్మి, చంద్రశేఖర్, బ్రహ్మానంద రెడ్డి, నర్సింగరావు లు పాల్గొన్నారు. అనంతరం పురేందర్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారిని నవరాత్రుల సందర్భంగా దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, కమిటీ సభ్యులకు, కాలనీ వాసులకు అమ్మవారు ఆశీస్సులు ఉండాలని కోరుతూ కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




## ఎల్ అర్ ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** గ్రామ పంచాయతీ లలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను పరిశీలించి అక్టోబర్ 10 లోపు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారి వీర బుచ్చయ్య అన్నారు. ఆదివారం పెద్దపల్లి మండలం లోని అప్పన్న పేట ఎల్ అర్ ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ విజిట్ ను డిపివో వీర బుచ్చయ్య, డీ ఎల్ పి వో వేణు గోపాల్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా డిపివో మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ సంబంధించి అవసరమైన డాక్యుమెంట్లను పలు మార్లు దరఖాస్తుదారులకు ఫోన్ చేసినప్పటికీ సమర్పించని దరఖాస్తులను షార్ట్ ఫాల్ పెట్టి రివర్ట్ చేయాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీలలో పన్నులు వసూలు చేయాలని, అక్టోబర్ నెలాఖరు వరకు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పన్నులు వసూలు చేయాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించాలని, ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని, అక్టోబర్ నెలాఖరు వరకు సేగ్రిగేషన్ షెడ్ల ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావాలన్నారు. పంచాయతీలలో వ్యాపారం నిర్వహించే వారు ట్రేడ్ లైసెన్సులు పొందేలా చూడాలని పేర్కొన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీలత, సిబ్బంది ఉన్నారు.

## పెద్దపల్లి వ్యాన్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొహమ్మద్ ఆరిఫ్ అలీ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొహమ్మద్ ఆరిఫ్ అలీ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా ఠాకూర్ బాలాజీ సింగ్, ఉపాధ్యక్షులుగా అజయ్, జాయింట్ సెక్రటరీ గా చంద్రబాబు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గా ఎన్నికైన మొహమ్మద్ ఆరిఫ్ అలీ మాట్లాడుతూ వ్యాన్ ఓనర్స్ సమస్యలు రాకుండా చర్యలు చేపట్టడం తో పాటు అసోసియేషన్ అభివృద్ధి కి తోడ్పాడుతనని తెలిపారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన వారికీ పలువురు పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో బతుకమ్మ సంబరాలు

### బ్రాంచ్ మేనేజర్ సుద్దాల శ్రీనివాస్



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):**ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు గోదావరిఖని బ్రాంచ్ ఆవరణలో టిసిసిబిఇఎ కరీంనగర్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పరిధిలోని కేడీసీసీ బ్యాంక్ వివిధ శాఖల మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని బ్రాంచ్ మేనేజర్ సుద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎప్పుడూ బ్యాంకు విధి నిర్వహణలో అలసిపోయి ఉండే ఉద్యోగులకు తెలంగాణ సంస్కృతిలోని బతుకమ్మ ఉత్సవాలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని ప్రశాంతతను ఇస్తాయని , పూల పండుగ బతుకమ్మ వలన ఖాతాదారులు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిసిసిబిఇఎ కరీంనగర్ యూనిట్ జాయింట్ సెక్రెటరీ మాచిడి శ్రీనివాస్, స్టేట్ యూనియన్ నుండి హరి రాం నాయక్, జిల్లా యూనిట్ సభ్యుడు దిలీప్ కుమార్, మంథని బ్యాంకు మేనేజర్ ఉదయ శ్రీ, పెద్దపెల్లి జిల్లాలోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు

## దుర్గమ్మవారిని కొలిచిన వారికి అంతా శుభమే

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

- సకల జగత్తుకు మూలం దుర్గా దేవి దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి అక్టోబర్ 06 (ది క్రైమ్ న్యూస్):** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో కనుక దుర్గ ఉత్సవ కమిటీ హేమంత్, శేఖర్ గజానంద్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాద వితరణ



కార్యక్రమంలో పాల్గొన్న డా.సత్యం శ్రీరంగం, అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకన్న ఆహ్వానం మేరకు అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని, సంస్కృతి సంప్రదయమైనా పండుగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలు అంతా సుఖ సంతోషాలతో జీవించేలా అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, యూత్ నాయకులు ఎం డి మొయిజ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు మొయినుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లాభాల వాట చెల్లించేలా పోరాడుతాం...

– ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న సీఎం రేవంత్

– మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు వాటా చెల్లించే వరకు పోరాటం చేస్తామని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. సింగరేణి నికర లాభాల్లో 33శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులకు మద్దతుగా గోదావరిఖని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుడిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్మికుల సంక్షేమం కోసం నాటి నుంచి నేటి వరకు పోరాటాలు చేస్తూనే ఉన్నారన్నారు. ఈనాడు సైతం కార్మికులకు లాబాల్లో వాటా చెల్లించాలని నిరసన దీక్ష చేపట్టారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఆందోళనలో ఉంటే కాంగ్రెస్సోళ్లు మాత్రం ఆనందంగా ఉన్నారని అన్నారు. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందోనే ఆయోమయంలో ఉన్నారని ఆయన వాపోయారు. ఈనాడు ప్రజలు చైతన్యవంతులై ఎమ్మెల్యేల ఇంటి వద్ద చావు డప్పు కొట్టే వరకు నాయకులు ఇదే రీతిలో పోతారని ఆయన పేర్కొన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన వాటాను ఖచ్చితంగా చెల్లించే వరకు పోరాటం ఆగేది లేదన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాడని, సీఎం అంటేప్రజల్లో ఒక నమ్మకం ఉండాలని, కానీ ఈనాడు అలాంటి పరిస్థితులు లేవన్నారు. పూటకో మాటతో మన సంస్కృతి మన బాషను ద్వంసం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. పదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచం మొత్తం తెలంగాణ వైపు చూసేలా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తే ఈనాడు పదేళ్ల కాలంలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర పరువును మంటగలిపారాని ఆయన అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల గురించి ఆలోచన చేయాలని, కార్మికులకు రావాల్సిన లాభాల్లో వాటాను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఐక్యతతోనే గీత కార్మికుల సమస్యల పరిష్కారం



**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** ఐక్యత తోనే గీత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, కౌండిన్య సహకార పరపతి సంఘం గౌరవ అధ్యక్షులు చామకూరి ఐలయ్య గౌడ్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని వికాస్ పాఠశాలలో కౌండిన్య సహకార పరపతి సంఘం 11వ వార్షికోత్సవం ఆ సంఘం అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు. అనంతరం సంఘంలోని ప్రమోషన్ పొందిన,వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు పెరుమాండ్ల రమేష్ గౌడ్, రాయిపల్లి యాకయ్య గౌడ్ , అడ్వకేట్ బండపల్లి వెంకన్న గౌడ్, 10వ తరగతిలో పదికి పది సాధించిన నాగపురి హింసిక గౌడ్, ఎల్ఐసి లో ఊడుగుల రాజ్ కుమార్ గౌడ్ లు ప్రతిభ పొందారు. దీంతో వారిని పురస్కారాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య సహకార పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్, కోశాధికారి పరిధిల వెంకటేశ్వర్లు గౌడ్,కంఠమహేశ్వర పరపతి సంఘం అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు గట్టు కమలాకర్ గౌడ్,కార్యదర్శి పెరుమాళ్ళ రవి గౌడ్. గౌరవ సలహాదారులు. మోడం వెంకన్న. బత్తిని సమ్మయ్య గౌడ్ . కొయ్యడ కుమారస్వామిగౌడ్. చిరగాని రమేష్ గౌడ్. కార్యవర్గ సభ్యులు పెద్దగాని నాగరాజు గౌడ్. ముత్యం వెంకన్న గౌడ్. మరియు కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు. తదితరులు పాల్గొన్నారు.

## చెత్త చెదారం తొలగింపు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చెత్తాచెదారాన్ని ఆదివారం తొలగించారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో ని ఇసుకదారి వద్దగల వైకుంఠధామం పక్కకు గ్రామంలోని చెత్తాచెదారాన్ని గ్రామపంచాయతీ వారు వేసేవారు. దీంతో చెత్తాచెదారం కుప్పలు కుప్పలుగా పేరుక పోయింది. దీంతో ఆ ప్రాంతం నుండి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులకు గురయ్యేవారు. దుర్వాసన భరించలేక ఎన్నోమార్లు అధికారులకు తెలియజేయడం జరిగింది. దీంతో మండల అధికారులు డంపు యార్డును జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ ప్రక్కన గల సోలార్ కేంద్రం వద్ద డంపు యార్డును ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం నుండి ఇక్కడి చెత్తను డంపు యాడ్ కు గ్రామపంచాయతీ సిబ్బంది లారీల ద్వారా తొలగించారు. దీంతో ఆ ప్రాంతంలో చెత్తాచెదారాన్ని తొలగించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు . అలాగే పోచమ్మ కుంట వద్ద గల చెత్తాచెదారని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యేకు మిల్లర్ల వినతి

**సుల్తానాబాద్, అక్టోబర్ 06( ది క్రైమ్ న్యూస్):** సిఎంఆర్ ధాన్యం దిగుమతి విషయములో మిల్లర్ల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని సుల్తానాబాద్ రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షుడు మోరపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆయా రైస్ మిల్లుల యజమానులు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్ మిల్లర్ల అధ్యక్షుడు మాట్లాడుతూ.. సన్నరక ధాన్యం 67% అవుటన్ రానందున టెస్ట్ మిల్లింగ్ చేసి ఫైనల్ ఓ టి ఆర్ చేయాలని, సన్నధాన్యం రా రైస్ చేయుటకు 17 ఎంసి ధాన్యం సేకరిస్తే నిలువ ఉండక చెడు వాసన వస్తుందని కావున 14% ఎం సి ధాన్యాన్ని మిల్లర్లకు సరఫరా చేయాలని, పాత బార్ధన్ ఎక్కువ డ్యామేజీ ఉండడం వలన తొమ్మిది రూపాయలకే మిల్లర్లకు ఇవ్వాలని లేదా వాపస్ తీసుకోవాలని లేనియెడల బియ్యం పురుగు వచ్చి పాసింగ్ కు ఇబ్బంది అవుతుందని, ప్రస్తుత పరిస్థితులలో మిల్లర్ల ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని దీంతో బ్యాంకులు బ్యాంకు గ్యారంటీ ఇవ్వరని దీంతో చేసేదేం లేక ప్రభుత్వానికి బ్యాంకు గ్యారంటీ ఇచ్చే పరిస్థితిలో మిల్లర్లు లేరని అన్నారు. మిల్లులకు వచ్చే దాన్యం తప్పనిసరి పంపించాలని, ఏసీకే పాస్ అయిన తర్వాత బి ఆర్ ఐ చేసినచో మిల్లర్లకు సంబంధం ఉండకూడదని అలాగే రైస్ మిల్లుల అనేక సమస్యలు వివరించినట్లు ఆయన తెలిపారు.

# హిందూ సంఘటీత శక్తితోనే జాతి నిలబడుతుంది

### సమిష్టితత్వంలో పించడం వల్లే బానిసత్వం - జాగృతి అసోసియేటెడ్ ఎడిటర్ కుర్ర దుర్గారెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** శౌర్య పరాక్రమమైన వ్యక్తులు ఉన్నప్పటికీ వందల సంవత్సరాలు బానిసత్వంలో బతకడం వెనక సమిష్టితత్వం లోపించడమే ప్రధాన కారణమని, దానినుండి దేశాప్రజలను సురక్షితంగా ఉంచడం కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పనిచేస్తున్నదని జాగృతి అసోసియేటెడ్ ఎడిటర్ కుర్ర దుర్గారెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రారంభిక్ శిక్ష వర్గ ముగింపు కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, హిందూ జాతి సంఘటీత శక్తి ద్వారా మాత్రమే దేశం మనుగడ



సాధించ గలుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందుకోసమే డాక్టర్ హెగ్డే వార్ వందేళ్ల క్రితమే ఆలోచన చేసి సంఘాన్ని స్థాపించారాని తెలిపారు. హిందూ సమాజం అనేక పండగలను చేసుకోవడం జరుగుతోందని, విజయాలను అందించే విజయదశమి ప్రత్యేకమైనదని అన్నారు. ప్రారంభిక్ వర్గ ముగింపు సందర్భగా శిక్షర్థులు చేసిన పద సంచలనం



ఆకట్టుకుంది. ఆర్ఎస్ఎస్ ప్రత్యేక వాయిద్యాలతో ప్రధాన వీధుల గుండా రూట్ మార్చ్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సర్ కార్యవాహా కొంపాల రాజన్న, మల్లోజుల కిషన్ జీ, గడ్డి రమేష్, రామగిరి శ్రీనివాస్, ప్రయకరావు నాగరాజు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, పుట్ట సదయ్య, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, వియ్యంకార్ సాయి పాల్గొన్నారు.

# వెయ్యి కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ఆటో డ్రైవర్ల ఉపాధిని కోల్లగొట్టిందని రాష్ట్ర ఆటో యూనియన్ల జే. ఏ. సీ అధ్యక్షులు మంద రవి కుమార్ ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకంతో ఆటో డ్రైవర్లకు కుటుంబ పోషణ బహు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ, 1000 కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్పొరేషన్ ద్వారా ఇప్పటి వరకు మరణించిన 60 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ, 25 లక్షల చొప్పున పరిహారం అందజేయడంతో పాటు ఆ కుటుంబంలో ఒక్కరికి ఉపాధి అవకాశం కల్పించాలని కోరారు. రైతు బీమా మాదిరిగా.. ఏ కారణం చేతనైన చనిపోయిన ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ, 5 లక్షల బీమా సౌకర్యం వచ్చే విధంగా కల్పించాలన్నారు. 50 సంవత్సరాలు పైబడిన ఆటో డ్రైవర్లకు రూ, 10 వేల ఫెన్షన్ సౌకర్యం కల్పించాలని, రూ, 10 వేలు ఉన్న ఆటో ఇన్స్యూరెన్స్ ను రూ, 1000 కి తగ్గించాలని, లైసెన్స్ కలిగివున్న ఆటో డ్రైవర్లకు 80 శాతం సబ్సిడీతో ఎలాంటి పూచికత్తు లేకుండా ప్రభుత్వమే ఆటోలు ఇప్పించేలా చూడాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 8 లక్షల మంది ఆటో కార్మికులు ఉన్నారని, మా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు సంబంధించి 30 లక్షలకు పైగా ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించవద్దన్నారు. మళ్ళీ అధికారంలోకి కాంగ్రెస్ రావాలంటే మా ఓట్లు కూడ ఎంతో కీలకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలని కోరారు. లేని యెడల రాబోవు ఎన్నికల్లో ఆటో డ్రైవర్ల కుటుంబాలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. మహాలక్ష్మి పథకాన్ని తాము విమర్శిస్త లేమని ఆ



పథకం పై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశం లో.. తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జే. ఏ. సీ జిల్లా ఇంచార్జి కాశిపేట రాజయ్య,, కమాన్ పూర్ మండల జే. ఏ. సీ అధ్యక్షులు కందుల నర్సింగం, కమాన్ పూర్ గ్రామ ఆటో యూనియన్ అధ్యక్షులు మట్ట నర్సయ్య, నాయకులు శంకరి కుమార స్వామి, కేశెట్టి రమేష్, బొడ్డు రవి, సంకిత సదయ్యలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా పనిచేస్తా

– పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

– యువతకు ఉచిత కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తా

– అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

– జమ్మికుంట లో పట్టభద్రులతో సమావేశం

**జమ్మికుంట అక్టోబర్ 6 (ది క్రైమ్ న్యూస్) :** రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జమ్మికుంట మండల కేంద్రంలోని సాహితి జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు...ఓటరు నమోదు పై అవగాహన కల్పించారు రానన్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలుకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎమ్మెల్సీ పరిధిలోని 4 ఉమ్మడి జిల్లా కేంద్రంలో యువతకు తన సొంత ఖర్చుతో ఒక వృత్తి నైపుణ్య కేంద్రం తో పాటు పోటీ పరీక్షలకు సిదమవుతూన్న వారికి ఉచిత శిక్షణతో పాటు లైబ్రరీ కృషిచేస్తానని అన్నారు.. చదువుకున్న ప్రతి–ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రతి ఒక్కరికి బాసటగా నిలిచి వారి పక్షాన పోరాడుతానని అన్నారు...రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ( కేజీబీవీ ) లోని ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ (ఎం టి ఎస్ )అమలుచేసి వేతనాలు ఇవ్వాలని ఉపాధ్యాయుల డిమాండ్ ఉందని ..వారి సమస్యలను



ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.. ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ అయిన పిఆర్సి అమలు ,డిఏ పెంపు ,ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి సమస్యల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

# ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా

### అర్హులైన ఫోటోగ్రాఫర్ లకు ప్రభుత్వ పథకాలు అందిస్తాం



**సుల్తానాబాద్, అక్టోబర్ 06( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి నియోజకవర్గంలోని ఫోటో వీడియోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని, అర్హులైన ఫోటోలు వీడియో గ్రాఫర్లు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం నరసయ్యపల్లిలోని విజయ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సుల్తానాబాద్ మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఫోటో భవన్ నిర్మాణానికి త్వరలోనే నిధులను అందిస్తానని అన్నారు. నిరుపేద ఫోటోగ్రాఫర్లు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు పూసాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శశివర్ధన్, కోశాధికారి మేరుగు హరీష్ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సిరి రవి మాట్లాడుతూ ఫోటో వీడియోగ్రాఫర్స్ ఐక్యమత్యంగా ఉండాలని అన్నారు. ఫోటో,వీడియోగ్రాఫర్ లకు జిల్లా, రాష్ట్ర అసోసియేషన్ లు అండగా ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఫోటో,వీడియోగ్రాఫర్లు అందరూ కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఫోటో భవన్ నిర్మాణానికి నిధులు అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అసోసియేషన్ సభ్యులకు ఐడి కార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహిమాల కేదార్ రెడ్డి, రాజేష్ రెడ్డి,అశోక్,ఉదయ్,ఫోటోఫామ్ అధినేత రేకులపల్లి సుష్మ శశాంక,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్,గౌరవ సలహాదారులు కుర్మ రమేష్ బాబు, గంధం రాజేష్, బీట్ల రమేష్,యెల్ల రాజు,సంపత్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు,సాయిరి మహేందర్, పెద్దన్న,కిషోర్,సతీష్,న్యాయ సలహాదారులు ఆవుల శివక్రిష్ణ, పలు మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,కోశాధికారిలతో పాటు అధిక సంఖ్యలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## కీర్తిశేషులు బర్ల శంకరయ్య కుటుంబాన్ని పరామర్శ : మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తండ్రి కీర్తిశేషులు బర్ల శంకరయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన సందర్భంగా బర్ల శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కీర్తిశేషులు బర్ల శంకరయ్య చిత్రపటానికి పూలతో నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాగుభూతి మాజీ సర్పంచ్ బుద్దర్తి బుచ్చయ్య వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రర్ రావు, రామయ్య పల్లి గ్రామ మాజీ కోఆప్షన్స్ సభ్యులు బావు కత్తెరసాల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అనగాపురి కాలనీలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

– శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారి దర్శనం

– ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్



**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ పరిధిలో అనగాపూరి కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ దంపతులు ముఖ్య అతిథులుగా శ్రీదేవి నవరాత్రి మహోత్సవంలో చండీ హోమం,పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ దుర్గాదేవి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీదేవి నవరాత్రులు నిర్వహిస్తున్న మహిళా గంగపుత్ర సంఘం

ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్



**బోడుప్పల్ (ది క్రైమ్ న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళ గంగపుత్ర (బెస్త) సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నాలుగో రోజు జరిగిన పూజా కార్యక్రమాలలో హాజరైన ముఖ్యఅతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారికి ప్రతిరూపంగా గంగపుత్ర సంఘం మహిళలు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని,శ్రీ దుర్గా దేవి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర (బెస్త) సంఘం గౌరవ అధ్యక్షులు పబ్బు సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి మైస బాలకృష్ణమూర్తి,కోశాధికారి మంగిలిపెల్లి బిక్షపతి,ఉపాధ్యక్షులు వెంపటి వీరయ్య,సంగునూరి నాగరాజు,సభ్యులు లేల్లల మురలి, ఎలుగు సురేష్,పూస వెంకటకృష్ణ,వంగాల శంకర్,మాధరబోయిన శ్రీను, పబ్బు మహేష్, వెంపటి శ్రీను, అంబటి కృష్ణ,చెర్ల ఆంజనేయులు,మైస సోమయ్య,మహిళ గంగపుత్ర సంఘం అధ్యక్షురాలు పూస వీణ,ప్రధానకార్యదర్శి పూస జ్యోతి,కోశాధికారి వంగాల హేమలత, సభ్యురాండ్లు లేల్లల సునీత,పబ్బు సరిత, దీటి రాని,ఎలుగు గాయత్రీ, మైస జ్యోతి,పబ్బు చెంద్రకళ, మైస అండాలు, ఎస్.పార్వతి,అంబటి పుష్ప, ఎలుగు రాణీ,దీ ప్రమీల,చెర్ల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం...

**ఇల్లందకుంట అక్టోబర్ 6 (ది క్రైమ్ న్యూస్) :** ఇల్లందకుంట మండలం పరిధిలోగల బూజునూర్ గ్రామ చెరువులో సుమారు 35 నుండి 45 సంవత్సరాల వయసు గల యువకుని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించారు.సమాచారం అందిన వెంటనే ఎస్సై, ఎస్. రాజకుమార్ తన సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని బయటకి తీయించారు. మృతుడు చామనఛాయ కలర్, బ్లూ కలర్ టీ షర్ట్, నేవీ బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ వేసుకొని చేతికి స్టీల్ కడెం ధరించాడని మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచామని ఎస్సై తెలిపారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తించినట్లయితే ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ కి సమాచారం అందివ్వాలని తెలిపారు.

## కళాకారులను ప్రోత్సహించుడే తమ ధ్యేయం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడమే తమ ప్రధమ ధ్యేయమని ప్రముఖ గ్యాస్ మాస్టర్ పులిపాక చేవా అన్నారు. ఆదివారం గోదావరిఖని రాజ్యలక్ష్మి గార్డెన్స్ లో బిట్టు బిట్టు డాన్స్ అకాడమీ వారి బహుమతి ప్రధానోత్సవం విజయదశమి అవార్డుల ప్రధానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో కళాకారులు ఉన్నారని వారిని ప్రోత్సహించేందుకే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గోదావరిఖని ప్రాంతం నుండి వర్ధిని జాను లిరి లోని సిరి రావుల చారి తదితరులు తమ ప్రోత్సాహంతోనే నేడు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రామస్వామి, వీర్ల ప్రశాంత్, సునీల్, బిరం రాజు, ఎండి జావేద్, గౌతమ్, విజయ్, సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ మండల ఆటో జే.ఏ.సి నూతన కార్యవర్గం ఎన్నిక..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండల ఆటో జే. ఏ. సీ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో ఆటో యూనియన్ ల జే. ఏ. సీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, జిల్లా ఇంచార్జి కాశిపేట రాజయ్యల ఆధ్వర్యంలో నిర్వహించారు. కమాన్ పూర్ మండల ఆటో యూనియన్ జే. ఏ. సీ అధ్యక్షులుగా కందుల సర్వంగం, ఉపాధ్యక్షులుగా సంకరి కుమారస్వామి, సుంకిత సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తాటికొండ కనకయ్య, సంయుక్త కార్యదర్శిగా చిరురు మొండయ్య, ప్రచార కార్యదర్శులుగా కేసిరెడ్డి రమేష్, ఆకుల రాజు, మండల కార్యవర్గ సభ్యులు సుంచు శ్రీనివాస్, ఎం. డి తౌసీఫ్, ఒగరుంటి మల్లేష్, చెల్పూరి కొమురయ్య, దాసరి శంకర్, జావీద్ లు ఎన్నికయ్యారు.

## బతుకమ్మ ప్రాంగణం సిద్ధం...

స్థలాన్ని చదును చేయించిన యువ నేత ప్రశాంత్



**వీణవంక అక్టోబర్ 6 (ది క్రైమ్ న్యూస్) :** తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో అపురూపంగా, ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో మహిళలు బతుకమ్మ ఆడుకునేందుకు ప్రాంగణం సిద్ధమైంది. కాంగ్రెస్ యువనేత ప్రశాంత్ పటేల్ మద్దుల గ్రామ పెద్దల సహకారంతో బతుకమ్మ వేదికను సిద్ధం చేశారు. తన సొంత ఖర్చుతో బ్లేడ్ ట్రాక్టర్ చేత ప్రశాంత్ పటేల్.. మైదానాన్ని లెవల్ చేశారు. బతుకమ్మ ఆడు క్రమంలో మహిళలకు ఇబ్బంది కలగకుండా గడ్డిని క్లియర్ చేయించారు. ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సంస్కృతి అని ప్రశాంత్ పటేల్ మద్దుల ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఎంగిలిపూల బతుకమ్మ మొదలు సద్దుల బతుకమ్మ వరకు మహిళలు ఎంతో ఇష్టంగా పూల సింగిడి 'బతుకమ్మ'ను ఆడుకుంటారని వివరించారు.

# ఎట్టకేలకు పలించిన కనగర్తి గ్రామ ప్రజల సమస్య

## ఎమ్మెల్యే ఆదేశాలతో దారి పరిష్కారం, పాల్గొన్న ఎస్ ఐ అశోక్ రెడ్డి





**పెద్దపల్లి అక్టోబర్ 06(ది క్రైమ్ న్యూస్):** గ్రామసభల ద్వారా క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారానికి మార్గం అవుతుందని ఎమ్మెల్యే విజయరమణారావు అధికారులు పోలీసులతో సమావేశమై ప్రజలకు, ఇబ్బందులు కలగకుండా రాకపోకలకు దారి పరిష్కారం చేయాలని ఆదేశించారు. స్థానిక వివరాలకు వెలితే ఓదెల మండలంలోని జీలకుంట గ్రామం నుండి కర్రెల్లప్ప కుంట సమీప రైతులకు గత తాతల నాటండి దారి ఉండేదని గత ఆరు నెలలుగా దారిని పూర్తిగా కొంతమంది ఆక్రమించుకోవడంతో కర్రెల్లప్ప కుంట శివారు రైతులకు దాదాపు 150 నుంచి 200 ఎకరాల రైతులకు దారి లేక అవస్థలు పడుతున్నారు. సమస్య పరిష్కారం కోసం గ్రామంలో అనేకసార్లు పంచాయతీలు నిర్వహించిన సమస్య కొలిక్కి రాకపోవడంతో రైతులంతా కలిసి స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయం తప్పకుండా పరిష్కరిస్తానని రైతులకు భరోసా కల్పించారు శనివారం.రోజున కేడీసీసీ గోదాం ప్రారంభించడానికి ఎమ్మెల్యే వస్తున్నాడని తెలుసుకొని కనగర్తి గ్రామప్రజలు వారిని కలిశారు అనంతరం ఎమ్మెల్యే వారితో జీలకుంట గ్రామానికి వెళ్ళి దారిని పరిశీలించారు అనంతరం స్థానిక పోత్కపల్లి ఎస్సై అశోక రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు అనేక మంది రైతులకు ఇబ్బంది కలిగిస్తున్న ఈ సమస్యను వెంటనే తగినటువంటి పరికరాలతో దారిని క్లియర్ చేయాలని ఎక్కడైతే సమస్య ఉందో ఆ రైతులతో కూర్చొని వారికి పూర్తి వివరాలు తెలియపరచి దారికి సుగమం చేయాలని ఆదేశించడంతో ఆదివారం స్థానిక ఎస్సై జి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో జెసిపి సహాయంతో దారిని సుగమం చేశారు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత ఆరు నెల నుండి ఇబ్బంది పడుతున్న మా సమస్యను స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాలతో సమస్యను పరిష్కారం అయిందని సంతోషం వ్యక్తం చేస్తూఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి జే రవి జున్నుతుల రవీందర్ రెడ్డి మారం భగవాన్ రెడ్డి చర్లపల్లి రాజయ్య మల్లారెడ్డి కర్రకొర్ శివ. మూల రవి చర్లపల్లి రాజు గౌడ్ ప్రసాద్ మారెల్లి రమేష్ తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**తిమ్మాపూర్, అక్టోబర్ 06 (క్రైమ్ న్యూస్ )**2003-04లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఒక్కచోట కలిశారు. 20ఏళ్ల తర్వాత వారికి పాఠాలు చెప్పిన గురువులను పాము నిర్వహించుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని తిమ్మాపూర్ మండలంలో గల అలుగునూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2003-04లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. 20 ఏళ్ల తర్వాత వారంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ, తమకు ఉన్నత విద్యనందించి, ఇంతటి స్థాయికి ఎదిగేలా చేసిన గురువులకు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.

## ఆదివరాహస్వామి హుండీ ఈ నెల 8న లెక్కింపు..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన ఆదివరాహస్వామి ఆలయ హుండీ లెక్కింపు ఈ నెల 8న ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహ ణాధికారి కొసన కాంతారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆసక్తి గల భక్తులు, ప్రజలు పాల్గొనగలరని కోరారు. కాగా గ్రామ పుర ప్రముఖులు వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు. ప్రతి మూడు నెలలకు మారు ఉండి లెక్కింపు నిర్వహించడం జరుగుతుంది.

## అక్రమంగా చెరువు కట్టపై చెట్ల తొలగింపు



**వీణవంక అక్టోబర్ 6 (ది క్రైమ్ న్యూస్) :** వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ప్రకృతి విధ్వంసం సృష్టించారు. ఒకవైపు ఎంతో ప్రతిష్టాత్మకంగా పర్యావరణ సమతుల్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వనమహోత్సవ కార్యక్రమంలో గ్రామ గ్రామాన నర్సరీ ఏర్పాటు చేసి, బృహత్తరమైన చెట్ల పెంపకాన్ని చేపడుతుంటే, బేతిగల్ గ్రామంలో మాత్రం గ్రామపంచాయతీ అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ, పై అధికారులకు తెలియకుండా, మూకుమ్మడిగా ఊర చెరువు కట్ట పైనున్న చెట్లను తొలగించి, సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం గుట్టు చప్పుడు కాకుండా చెట్లను తొలగించి, ట్రాక్టర్ సహాయంతో ఒక లోడును తరలించగా, ఆదివారం కూడా ట్రాక్టర్లో అక్రమంగా లోడ్ చేయగా, గ్రామస్తులు విషయాన్ని , జిల్లా నీటిపారుదల శాఖ డి ఈ ఈ రవీందర్ కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఆయన ఇరిగేషన్ సంబంధించిన ముగ్గురు లష్కర్ లను పంపించగా అప్పటికే కింద కలపను అన్లోడ్ చేసి పరారయ్యారు. అయితే కారోబార్ దగ్గర ఉండి కలపను నరికివేయించడంపై సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. ఈ తతంగమంతా స్పెషల్ ఆఫీసర్ తెలుపకుండా చేయడంపై స్పెషల్ ఆఫీసర్ కరణ్ కుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కలప నరికివేతకు భారీ మొత్తం లో చేతులు మారినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే మండలంలోని గ్రామాలలో చెరువు కట్టలపై ఉన్న చెట్లను నిబంధనలకు విరుద్ధంగా, ఎవరైనా వృక్షాలు తొలగించినట్లయితే, వారిపై చట్టరీత్య చర్య తీసుకోబడతాయని, డి ఈ హెచ్చరించారు. సోమవారం బేతిగల్ లో క్షేత్ర స్థాయి లో విచారణ జరుపుతామని తెలిపారు.

## విద్యార్థుల డైట్ చార్జీలను 50 శాతం పెంచాలి

- భట్టికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వినతి పత్రం

- సానుకూలంగా స్పందించిన భట్టి



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 06 (క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రస్తుతం చెల్లిస్తున్న డైట్ చార్జీలను 50 శాతం వరకు పెంచాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రాలు సమర్పించారు.వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు డైట్ చార్జీలను 2017లో సవరించారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే చార్జీలను చెల్లిస్తున్నారని డాక్టర్ కవ్వంపల్లి ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.నిత్యావసర వస్తువులు, ఆహార ధాన్యాలు, కూరగాయల ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన ఈ రోజుల్లో కూడా చార్జీలు పెంచకపోవడం అన్యాయమని వారు వాపోయారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు కూడా పెంచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.3 నుండి 7 తరగతుల విద్యార్థులకు నెలకు ఇస్తున్న 950 రూపాయలను 1,425 రూపాయలకు పెంచాలని, అలాగే 8 నుండి 10 తరగతుల విద్యార్థులకు ఇస్తున్న 1,100 రూపాయలను 1,650 రూపాయలకు, ఇంటర్మీడియట్, ఆ పైస్థాయి విద్యార్థులకు చెల్లిస్తున్న 1,500 రూపాయలను 2,250 రూపాయలకు పెంచాలని ఆయన కోరారు. చార్జీలు పెంచక పోతే నాసిరకం ఆహార పదార్థాలు అందించే అవకాశం ఉంటుందని, దీంతో విద్యార్థుల ఆరోగ్యాలపై ప్రభావం చూపిస్తాయని ఆయన పేర్కొన్నారు.డైట్ చార్జీలు పెంపుదల వల్ల విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించవచ్చని, దీంతో జీవన నాణ్యత, ప్రమాణాలు కూడా మెరుగుపడతాయని వారు పేర్కొన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు,సంక్షేమ హాస్టళ్లలో చదివేది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని వారు గుర్తు చేశారు. తక్షణమే చార్జీల పెంపుదలకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. దీనికి ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాల కొరకై దరఖాస్తు గడువు పొడిగింపు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఓపెన్ స్కూల్ విధానం లో టెన్త్, ఇంటర్ చదవడానికి 2024-2025 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి గాను గడువు తేదీ ని ,ఈ నెల 31 వరకు ప్రభుత్వం పొడగించిందని, కమాన్ పూర్ మండల కేంద్రంలో గల తెలంగాణ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ %c% జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమాన్ పూర్ ప్రధానోపాధ్యాయులు ఇల్లందుల విజయ్ కుమార్ తెలిపారు. ఈ ఓపెన్ స్కూల్ విధానం లో, బడి మధ్యలో మానివేసిన వారికి మరియు 10వ తరగతి ఫెయిల్ అయిన 14 సంవత్సరాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే అవకాశం ఉంటుంది. అలాగే 15 సంవత్సరాలు నిండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ మరియు ఇంటర్ ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉంటుంది. మహిళలకు ,పలు వృత్తి వ్యాపార రంగాలలో ఉన్న వారికి, ఉద్యోగులకు,ప్రజా ప్రతినిధులకు,వివిధ సంఘాల సభ్యులకు మరియు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది ఒక మంచి అవకాశం. సెలవు దినాలలో మాత్రమే తరగతులు నిర్వహించ బడుతాయి. కావున ఆసక్తి , అర్హత గల అభ్యర్థులు ఈ సంవత్సరం అక్టోబర్ 31వ తేది లోపు ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసుకోగలరని ,ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు, కమాన్ పూర్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్యాలయానికి వచ్చి సంప్రదించవచ్చని లేదా 7780760835, 6302744119 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి చేయూత

### టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో వైద్యానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దుర్గం భాగెందర్ కు వైద్య ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది.మంథని నియోజకవర్గం కాటారం మండలం గోపాలపూర్ గ్రామ నివాసి అయిన దుర్గం భాగెందర్ పార్ట్ టైం పి ఈ టి టీచర్ గా కరీంనగర్ జిల్లా కేంద్రం లోని అలుగునూరు సి ఓ ఇ బాలుర బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు ఈ క్రమంలో విధులకు హాజరు కావడానికి ప్రస్తుత నివాసం పెద్దపల్లి నుండి ద్విచక్ర వాహనంపై కరీంనగర్ వెళ్తూ బొమ్మకల్ లో ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరగడంతో తీవ్రంగా గాయపడినాడు చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని రాఘవేంద్ర ఆసుపత్రి లో చేరాడు దవడ ఎముక విరిగినది ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలియజేశారు.నిరుపేద కుటుంబం కావడంతో తగిన ఆర్థిక స్తోమత లేక పైగా నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడంతో వైద్యం చెయించుకోలేని పరిస్థితులలో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ నాయకులను సహాయం కోరడంతో దాతల సహకారంతో మానవతామూర్తుల ద్వారా మరియు పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటీ ద్వారా సేకరించిన పదివేల రూపాయలను బాధితునికి టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటీ కన్వీనర్ దార మధు ఆధ్వర్యంలో నాయకులు అందజేశారు.ఒక పేద కుటుంబం ఆపదలో ఉందని తెలియజేయగానే దయార్ద్ర హృదయంతో సహాయమందించి సహకరించిన దాతలకు దార మధు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి జి పి ఏ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సిలుమల సంజీవ్,జిల్లా మీడియా ఇంచార్జ్ దేవి రాజేందర్,పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ దొడ్డే శోభారాణి,మీడియా ఇంచార్జ్ లంక దాసరి భాస్కర్ లు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**పెద్దపల్లి, అక్టోబర్ 06 (ది క్రైమ్ న్యూస్)** స్థానిక వివరాలకు వెలితే పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని కనగర్తి గ్రామంలో పెర్క మొండయ్య తండ్రి సాంబయ్య (60) అనే వ్యక్తి చెరువు లో పడి మృతి చెందిన విషాదకర సంఘటన శనివారం రాత్రి మండలంలోచోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు ఓదెల మండలంలోని కనగర్తి గ్రామం,అనుసతను తన భార్య చనిపోయినప్పటి నుంచి మానసికంగా బాధపడుతూ, గత కొంత కాలంగా మద్యానికి బానిసైనాడు, నిన్న రాత్రి సమయంలో కనగర్తి గ్రామం లో ఉన్న దానం కుంట చెరువు వద్దకు బహిర్భూమికి వెళ్లి ఎంతసేపటికి అతను ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు అతని ఆచూకీ కోసం వెతికారు. ప్రమాదవశాత్తు చెరువు నీళ్ళలో పడి ,మునిగిపోయి చనిపోయినాడని మృతునికూతురు దుబాసి రమ దరఖాస్తు చేయగా, బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ కిషన్ తెలిపారు.

# ఐ ఫ్లూ లేదా కండ్లకలకు ... వంటింటి చిట్కాలతో చెక్

దేశవ్యాప్తంగా కంటి జ్వరమో, కళ్లజోడు వస్తుందోనన్న భయం నెలకొంది. కంటి జ్వరాల బెడద ఇంకా ఆగలేదు. గత కొన్ని వారాలుగా దేశవ్యాప్తంగా కండ్ల జ్వరం లేదా ఐ ఇన్ఫెక్షన్ లేదా కండ్లకల కనిపిస్తోంది. ఈలోగా, కేసుల సంఖ్య స్వల్పంగా తగ్గినప్పటికీ, ఈ రెడ్ వైరస్ మరోసారి వర్షాలు మరియు వరదల తరువాత చాలా చోట్ల బీభత్సం సృష్టించడం ప్రారంభించింది. ఈ కంటి జ్వరాన్ని వైద్యపరంగా కండ్లకలక లేదా పింక్ ఐ అంటారు. చాలా సందర్భాలలో ఈ కంటి జ్వరం ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి నయం కావడానికి చాలా మంది ఇంగ్లీషు వైద్యం వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది కాకుండా మనం ఆయుర్వేదం ద్వారా కూడా నివారణను చేపట్ట వచ్చు. అన్నింటికంటే, మీరు ఇంట్లో దొరికే వస్తువుల నుండి ఈ కంటి జ్వరానికి ఎలా పరిష్కారం కనుగొనవచ్చో తెలుసుకుందాం.



**కంటి జ్వరం యొక్క లక్షణాలు ఏమిటి?....** కంటి జ్వరం మన కంటి లోపల తెల్లటి పొరను ప్రభావితం చేస్తుంది. దీంతో కంటిలోని తెల్లటి భాగం పూర్తిగా గులాబీ లేదా ముదురు ఎరుపు రంగులోకి మారుతుంది. అంతే కాకుండా, దురద, మంట మరియు కొన్నిసార్లు కళ్ళ నుండి నీరు రావడం ప్రారంభమవుతుంది.

కంటి జ్వరానికి ఎలా చికిత్స చేయాలి?

కంటి జ్వరానికి ఇంటి నివారణలను ఉపయోగించి మీరు పూర్తి పరిష్కారాన్ని కనుగొనవచ్చు.



పసుపు ఇలా వాడండి!

పసుపులో శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. కంటి జ్వరం మరియు దాని లక్షణాల నుండి ఉపశమనం పొందడానికి వేడినీటిలో పసుపు కలపండి. చల్లారనివ్వండి, ఆపై దానిని ఐ వాష్‌గా ఉపయోగించండి. ఈ ఆయుర్వేద పద్ధతి కంటి వాపును సమర్థవంతంగా తగ్గిస్తుంది.

**తులసి ఆకులను వాడండి!**

తులసి దాని ఔషధ గుణాల కారణంగా ఆయుర్వేద మూలికగా పరిగణించబడుతుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు కంటి నొప్పి మరియు చికాకు నుండి ఉపశమనం కలిగిస్తాయి. తులసి ఆకులను రాత్రంతా నీటిలో నానబెట్టి, మరుసటి రోజు మీ కళ్ళను కడగడానికి ఈ నీటిని ఉపయోగించండి.

**కొత్తిమీర వాడండి!...** కొత్తిమీర ఆహారాన్ని రుచికరంగా మార్చడమే కాకుండా యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కూడా కలిగి ఉంటుంది. కొత్తిమీర ఆకులను బాగా కడిగి నీళ్లలో మరిగించి కంటి జ్వరం లక్షణాలను నశింపజేయవచ్చు. నీరు చల్లబడిన తర్వాత, ఈ నీటితో మీ కళ్లను కడగాలి. ఇది కళ్ల మంట మరియు ఎరుపు నుండి ఉపశమనం అందిస్తుంది.

**చింతపండు, పసుపు!..** కొన్ని చింతపండు ఆకులు మరియు ఎండు పసుపును నీటిలో వేసి మరిగించి మూలికా కషాయాన్ని సిద్ధం చేయండి. నీరు మరిగిన తర్వాత, ద్రావణాన్ని ఫిల్టర్ చేసి చల్లబరచండి. ఐ ఫ్లూ సోకిన కంటిని కడగడానికి ఈ మూలికా నీటిని ఉపయోగించండి.

**గమనిక:** ఈ వ్యాసం ఇంటర్నెట్ సమాచారం ఆధారంగా వ్రాయబడింది మరియు తెలుగు బోల్డ్ స్కై దీనికి ఏ విధంగానూ బాధ్యత వహించదు. మరింత సమాచారం కోసం నిపుణులైన వైద్యుడిని సంప్రదించడం మంచిది.



# ఆన్‌లైన్ బెట్టింగ్ ఉచ్చులో యువత

## ఎడాపెడా అప్పలతో కుటంబాలు దివాళా - ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్న అప్పలు - నిజామాబాద్ ఘటన తాజా ఉదాహరణ

**హైదరాబాద్ :** ఆన్‌లైన్ బెట్టింగ్ ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపుతోంది. ఇదో వ్యసనంగా మారిం ది. ముఖ్యంగా యువత దీని ఉచ్చులో పడుతోంది. విచ్చల విడిగా సెల్ ఫోన్ వాడకంతో అందులో యాప్‌లత ద్వారా ఎంతోమంది మోసపోయి, ఇల్లుగుల్ల చేసుకుంటు న్నారు. సుల భంగా డబ్బులు సంపాదించొచ్చనే ఆశతో ఎంతోమంది బెట్టిం గులు ఆడుతున్నారు. ఆ క్రమంలో దానికి బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారు. వాటిని ఎలా తీర్చాలో అర్థం కాక చివరికి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు న్నారు. ఇలా తమతో పాటు కుటుంబం మొత్తాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారు. ఇలాంటి వారిలో విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. శ్రేయో భిలాషులు, పోలీసులు ఎంత హెచ్చరిం చినా బెట్టింగ్‌కు బానిసైన వారు వినే పరిస్థితిలో ఉండడం లేదు. అప్పుల ఊబిలో కూరుకుపోయి కుటుంబాలను రోడ్డు మీదకు తెస్తు న్నారు. చివరికి ఆస్తులు అమ్మినా సరిపోనంతగా అప్పులు పేరు కుపోయి.. చివరికి కుటుంబం ఆత్మహత్య చేసు కుంటున్న ఘట నలు ఇటీవల పెరిగిపోయాయి. తాజాగా నిజా మాబాద్ ఘటనే ఇందుకు నిదర్శనం. ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన సురేశ్, హేమలత దంపతులు వ్యవ సాయం చేసుకుం టూ జీవనం సాగిస్తున్నారు. వీరికి హరీశ్ అనే ఒక్కగానొక్క కుమారుడు ఉన్నాడు. అతణ్ని మంచిగా చదివించి ప్రయో జకుడిని చేయాలని తల్లిదండ్రులు భావించారు. అందుకు అనుగుణంగానే హరీశ్‌ను చదివించేందుకు రాత్రింబవళ్లు వ్యవసాయం చేస్తూ కష్టపడుతున్నారు. అయితే కుమారుడు మాత్రం వారి ఆశలపై నీళ్లు చల్లాడు. ఎప్పుడూ ఫోన్ చూసు కుంటూ ఉండేవాడు. ఎంత మందలించినా వినిపించుకునేవాడు కాదు. దీంతో చేసేదేమీ లేక వారు చెప్పడం మానేశారు. అయితే అలా చేయడమే కుటుంబం మొత్తం ప్రాణాలు పోవడా నికి కారణం అవుతుందని ఆ రోజు వారు ఊహించి ఉండరు. ఎప్పుడూ ఫోన్ చూస్తుండే హరీశ్ సులభంగా డబ్బులు సంపాది ద్దామని



అనుకున్నాడు. పైగా ఎప్పుడూ ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌లు సోషల్ మీడియాలో కనిపిస్తుండడంతో వాటికి బాగా ఆకర్షితుడయ్యాడు. అనుకున్నదే తడవుగా బెట్టింగులు పెట్టడం మొదలుపెట్టాడు. అదే క్రమంలో దానికి బానిసగా మారిపో యాడు. దాన్ని ఆడకుండా ఉండలేకపో యాడు. అలా వందలు, వేలు, లక్షల్లో పెట్టి అప్పుల పాలయ్యా డు. విషయం తెలుసు కున్న తల్లిదండ్రులు కుమారుడు హరీశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంత మేర అప్పు చేశావంటూ ప్రశ్నించగా రూ.30లక్షలు అంటూ షాక్ ఇచ్చాడు. దీంతో వారు గుండెలు పగిలేలా రోదించారు. అంత అప్పు ఎలా తీర్చాలంటూ తీవ్ర కలత చెందారు. అప్పులు తీర్చేందుకు ఉన్న కాస్త పొలాన్ని అమ్మేశారు. అయినా అవి తీరలేదు. వాటిని తీర్చే మార్గమూ వారికి కనిపించలేదు.


మరోవైపు అప్పులు ఇచ్చిన వారి నుంచి వేధింపులు పెరిగిపోయాయి. దీంతో చేసేదేమీ లేక అందరూ కలిసి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయిం చుకున్నారు. ముగ్గు రూ కలిసి ఇంట్లోనే ఉరివేసుకుని బలవన్మ రణానికి పాల్పడ్డారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. రోజూ తమతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడిన ఆ దంప తులు.. కుమారుడు చేసిన పనికి ప్రాణాలు తీసుకున్నారని కన్నీటిపర్యంతం అయ్యారు. ఇలాంటి కుమా రుడు ఎవరికీ ఉండొద్దని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువతీయు వకులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈజీ మనీ కోసం పాకులాడవద్దని, ముఖ్యంగా ఆన్ లైన్ బెట్టింగుల జోలికి మాత్రం వెళ్లవద్దంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

# పవన్ జీ.. గుడిలో ప్రసాదంతో పాటు ఒక మొక్కను ఇవ్వండి: షాయాజీ షిండే!



**హైదరాబాద్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అపాయింట్‌మెంట్ ఇస్తే, తన ఆలోచనని ఆయనతో పంచుంటానని విలక్షణ నటుడు షాయాజీ షిండే అన్నారు. దేవాలయాల్లో ప్రసాదంతో పాటు, భక్తులకు ఒక మొక్కను ఇస్తే బాగుంటుందని, తాను ఇప్పటికే ఈ పని చేస్తున్నానని అన్నారు. సుధీర్‌బాబు కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'మా నాన్న సూపర్‌హీరో' . ఆర్నా కథానాయిక. షాయాజీ షిండే కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబరు 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా సుధీర్, షాయాజీ, ఆర్నాలు 'బిగ్‌బాస్ సీజన్-8లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటుడు షాయాజీ గురించి సుధీర్‌బాబు మాట్లాడుతూ.. ఖాళీ ప్రదేశం కనపడితే చెట్లు నాటతారని వ్యాఖ్యాత నాగార్జునతో అన్నారు. దీంతో ఆశ్చర్యపోయిన నాగార్జున మొక్కలు నాటడం వెనుక ఉన్న కారణాన్ని అడిగి తెలుసుకున్నారు. దీంతో షాయాజీ షిండే దీని వెనుక ఉన్న కారణాన్ని వివరించారు. "మా అమ్మగారు 97లో కన్ను మూశారు. ఆమె బతికి ఉన్నప్పుడు ఒక విషయం అడిగా 'అమ్మా నా దగ్గర ఇంత డబ్బు ఉంది. కానీ, నేను నిన్ను బతికించుకోలేను. నేనేం చేయను' అని బాధపడి, వెంటనే మరొక విషయం ఆమెకు చెప్పా. మా అమ్మగారి బరువుకు సమానమైన విత్తనాలను తీసుకుని, ఇండియా మొత్తం నాటుతానని అన్నాను. నేను నాటిన చెట్లు కొన్నాళ్లకు పెరిగి నీడను ఇస్తాయి. పూలు, పండ్లు ఇస్తాయి. వాటిని చూసినప్పుడల్లా మా అమ్మ గుర్తుకు వస్తుంది. మా అమ్మ తర్వాత నాకు భూమాత కూడా అంతే గుర్తొస్తుంది. సాధారణంగా ఆలయాలకు వెళ్లిన వాళ్లకు ప్రసాదాలు పంచి పెడతారు. ప్రసాదంతో పాటు ఒక మొక్కను కూడా ఇస్తే బాగుంటుంది. దాన్ని భక్తులు తీసుకెళ్లి నాటితో అందులో భగవంతుడిని చూసుకోవచ్చు" "మహారాష్ట్రలో మూడు ఆలయాల్లో నేను ఈ విధానం ప్రారంభించాను. అయితే, అందరికీ అలా మొక్కలు ఇవ్వరు. ఎవరైతే అభిషేకం చేస్తారో వారిలో సుమారు 100, 200 మందికి ప్రసాదంలాగా వీటిని ఇస్తారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ గారు అపాయింట్‌మెంట్ దొరికితే ఆయన్ను కలిసి ఈ వివరాలన్నీ చెబుతా. దేవుడి ప్రసాదంలాగా మొక్కలను అందరికీ పంచాలి. అవి నాటితే పెరిగి చెట్లు అవుతాయి. తర్వాత ఏడు జన్మలకు అవి పెరుగుతూనే ఉంటాయి" అని షాయాజీ షిండే చెప్పడంతో ఆయన ఆలోచనను నాగార్జున మెచ్చుకున్నారు. పవన్‌కల్యాణ్‌కు భారీ స్థాయిలో అభిమానులు ఉన్నారని, వారే ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్తారని నాగార్జున, సుధీర్‌బాబు చెప్పారు.

## టొమాటో తింటే క్యాన్సర్ మీ దగ్గరికి రాదు తెలుసా..!



సాధారణంగా ఉపయోగించే కూరగాయలలో టొమాటో ఒకటి. ఇందులో విటమిన్ సి, పొటాషియం, ఫోలేట్ , విటమిన్-కె పుష్కలంగా ఉన్నాయి. టొమాటో అన్ని రకాల వంటలకు దాని రుచిని అందించడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఈ కూరగాయ గురించి మనకు పెద్దగా తెలియకపోవచ్చు కానీ ఇందులో ఉండే వివిధ పోషకాలు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అధిక రక్తపోటుకు గురయ్యే వారు కూడా ఎలాంటి భయం లేకుండా ఈ కూరగాయలను తీసుకోవచ్చు. పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు పెరగదు. కాబట్టి, ఈ కూరగాయలను తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకోండి.

**చర్మానికి మంచిది:** మనం రోజూ తీసుకునే ఆహారంలో ఈ కూరగాయలను చేర్చుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. టమోటాలు తినడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. తక్కువ క్యాలరీలు, వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల శరీరానికి మంచి ఆహారం అని కూడా నిపుణులు చెబుతున్నారు. టొమాటోలను రెగ్యులర్‌గా తింటే, వాటిలోని పీచు పదార్థం ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. కాబట్టి ఆరోగ్యానికి హాని కలిగించే చిరుతిళ్లు తినడానికి అవకాశం ఉండదు.

**క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది:** ఈ కూరగాయలలోని లైకోపీన్, పొటాషియం , విటమిన్ సి బిపిని నియంత్రించడంలో , ధమనుల పనితీరును మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి. ఇందులోని లైకోపీన్ కొన్ని రకాల క్యాన్సర్‌లను తగ్గించే గుణాలను కలిగి ఉంది. ముఖ్యంగా, ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఇందులో బీటా కెరోటిన్ కూడా ఉంటుంది, ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ కణితుల పెరుగుదలను నిరోధిస్తుంది. టొమాటోలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మం , జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. టొమాటో చర్మాన్ని రక్షించడానికి చాలా ఉపయోగపడుతుంది. 'ఫ్రీ రాడికల్స్' తటస్థీకరించడం ద్వారా, టమోటాలు సెల్యులార్ ఆరోగ్యానికి మంచివి. కాబట్టి దీన్ని ఎక్కువగా తీసుకోకుండా రెగ్యులర్ గా తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# అమల్లోకి ఆధార్ నయా రూల్..

భారతదేశంలో ఇటీవల కాలంలో ప్రతి చిన్న అవసరానికి ఆధార్ ఆధారంగా మారత్నుంది. బ్యాంకు ఖాతా కోసమైనా, వ్యక్తిగత ధ్రువీకరణ కోసమైనా, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడానికి యూఐడీఏఐ జారీ చేసే ఆధార్ కార్డు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఈ నెల నుంచి ఆధార్‌కు సంబంధించిన కీలక నియమాన్ని యూఐడీఏఐ మార్పు చేసింది. అక్టోబర్ 1 నుంచి నిర్దిష్ట ఆర్థిక, పన్ను సంబంధిత ప్రక్రియల కోసం వ్యక్తిగత గుర్తింపు వినియోగానికి సంబంధించి ముఖ్యమైన మార్పులను యూఐడీఏఐ అమలు చేస్తుంది. ఇకపై వినియోగదారులు పాన్ కేటాయింపు లేదా ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్‌ల కోసం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీ ఇచ్చే సదుపాయాన్ని రద్దు చేసింది. ఈ తాజా చర్యలు ఆధార్ సిస్టమ్‌లో పారదర్శకతను మెరుగుపరచడానికి జరుగుతున్న ప్రయత్నాలలో భాగంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆధార్ నియమాల విషయంలో కేంద్రం తీసుకున్న కీలక చర్యలను తెలుసుకుందాం. ఆధార్ నమోదు ఐడీ అనేది ఆధార్ నమోదు సమయంలో వ్యక్తులకు కేటాయించే ఒక ప్రత్యేక ఐడెంటిఫైయర్ నంబర్. అధికారిక ఆధార్ నంబర్ జారీ చేసే వరకు ఆధార్ అప్లికేషన్ స్థితిని ట్రాక్ చేయడానికి ఇది తాత్కాలిక సూచనగా పని చేస్తుంది. ఈ నమోదు ఐడీ 14 అంకెల సంఖ్యతో పాటు 14 అంకెల తేదీ స్టాంప్‌ను కలిగి ఉంటుంది. ఇది నమోదు ప్రక్రియను పర్యవేక్షించడంలో సహాయపడుతుంది. ఆధార్ నంబర్ స్థానంలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీను ఉపయోగించడాన్ని నిలిపివేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమలులోకి వచ్చింది. ఈ నెల నుంచి పాన్ కోసం దరఖాస్తు చేసేటప్పుడు లేదా ఆదాయపు పన్ను దాఖలు చేసేటప్పుడు వారి ఆధార్




ఎన్‌రోల్‌మెంట్ ఐడీను అందించాల్సిన అవసరం లేదు. కేంద్ర బడ్జెట్ 2024లో పన్నుల ప్రయోజనాల కోసం ఆధార్ నంబర్‌కు బదులుగా ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీను కోట్ చేసే ఎంపికను నిలిపివేస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అదనంగా వారి ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీ ఆధారంగా పాన్ కేటాయించిన వ్యక్తులు తప్పనిసరిగా నోటిఫైడ్ తేదీలోగా తమ ఆధార్ నంబర్‌ను ఆదాయపు పన్ను అధికారులకు అందించాలని ప్రతిపాదించారు. పాన్ కేటాయింపు లేదా ఆదాయ వాపసు కోసం దరఖాస్తు ఫారమ్‌లో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ ఐడీను కోట్ చేయడానికి అనుమతించే నిబంధనలు 2017లో ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఆధార్ నంబవరేజ్ పెరుగుతోంది. అయితే భారతదేశంలో అత్యధిక జనాభా ఉన్న నేపథ్యంలో ఆధార్ దరఖాస్తు ఫారమ్‌నకు సంబంధించిన ఎన్‌రోల్‌మెంట్ ఐడీని కోట్ చేసే ఎంపికను నిలిపివేయడం అత్యవసరమని నిపుణులు వాదిస్తున్నారు. ఎందుకంటే ఎన్‌రోల్‌మెంట్ ఐడీతో పాన్ కేటాయిస్తే దుర్వినియోగం చేసే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

# రెస్టారెంట్ స్టైల్ డ్రాగన్ చికెన్



మనం రెస్టారెంట్లకు వెళ్లినప్పుడు ఇంట్లో వండని ఆహారపదార్థాలను మాత్రమే కొని తింటుంటాం. అలాంటి రెస్టారెంట్‌కి వెళ్లినప్పుడు చాలా మంది కొని తినే చికెన్ రిసిపి ఏదైనా ఉందంటే అది డ్రాగన్ చికెన్. ఎందుకంటే మనం ఇంట్లో వీటిని ఎక్కువగా తినము. అయితే ఈ డ్రాగన్ చికెన్ ఇంట్లోనే సులభంగా చేసుకోవచ్చు. అది కూడా పండగల సమయంలో మాంసాహారం వండేటప్పుడు ఇలా కూడా చేస్తే అద్భుతంగా ఉంటుంది.మీరు రెస్టారెంట్ స్టైల్ డ్రాగన్ చికెన్‌ని ఎలా తయారు చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా? క్రింద రెస్టారెంట్ స్టైల్ డ్రాగన్ చికెన్ రెసిపీ యొక్క సాధారణ వంటకం ఉంది. దీన్ని చదివి, రుచి ఎలా ఉందో మీ అభిప్రాయాలను మాతో పంచుకోండి.

**అవసరమైనవి:**

బోన్‌లెస్ చికెన్ – 500 గ్రా (పొడవాటి ముక్కలుగా కట్ చేసుకోవాలి), కొత్తిమీర – కొద్దిగా, నూనె – వేయించడానికి సరిపడినంత, నానబెట్టడానికి ..., సోయా సాస్ – 2 టేబుల్ స్పూన్లు, కారం వెల్లుల్లి పేస్ట్ – 2 టేబుల్ స్పూన్లు, గుడ్లు – 1, మైథా – 1/2 కప్పు, మొక్కజొన్న పిండి – 1/4 కప్పు, అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్, ఉప్పు – రుచికి సరిపడా, మిరియాలు – 1 టేబుల్ స్పూన్, అజినమోటో – 1/4 tsp

**సాస్ చేయడానికి...**

నూనె – 2 టేబుల్ స్పూన్లు, మిరపకాయ – 3, జీడిపప్పు – 20, పెద్ద ఉల్లిపాయ – 1 (సన్నగా తరిగినవి), పెద్ద ముక్కలు – 1 (పొడిలో తరిగినవి), అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్, కారం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్, సోయా సాస్ – 2 టేబుల్ స్పూన్లు, టొమాటో కెచప్ – 1/4 కప్పు, ఉప్పు – రుచికి సరిపడా, అజినమోటో – 1/4 టీస్పూన్ (అవసరం అయితే), చక్కెర – 2 టేబుల్ స్పూన్లు

**రెసిపీ:**

ముందుగా చికెన్ ను బాగా కడిగి గిన్నెలోకి తీసుకోవాలి. తర్వాత అందులో నానబెట్టడానికి ఇచ్చిన పదార్థాలన్నీ వేసి బాగా కలిపి, 15 నిమిషాలు నాననివ్వాలి. తర్వాత ఓవెన్‌లో ఫ్రైయింగ్ పాన్ పెట్టి, వేయించడానికి కావల్సినంత నూనె పోసి, వేడయ్యాక చికెన్ ముక్కలను వేసి బంగారు రంగు వచ్చేవరకు బాగా వేయించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత ఓవెన్ లో మరో ఫ్రైయింగ్ పాన్ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నూనె పోసి వేడి అయ్యాక అందులో పచ్చిమిర్చి, జీడిపప్పు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. తర్వాత ఉల్లిపాయలు, వెజ్‌లు వేసి బాగా వేయించి, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. తర్వాత చిల్లీ గార్లిక్ పేస్ట్, సోయాసాస్, టొమాటో కెచప్, ఉప్పు, అజినమోటో, పంచదార వేసి బాగా గిలకొట్టాలి.2 నిమిషాల పాటు బాగా ఆరబెట్టి కాస్త చిక్కబడే వరకు తిప్పాలి. తర్వాత వేయించిన చికెన్ ముక్క లను వేసి బాగా కది లించి పైన కొత్తి మీర చల్లితే రుచికరమైన రెస్టారెంట్ స్టైల్ డ్రాగన్ చికెన్ రెడీ.

# జ్ఞాపకశక్తి కోల్పోకుండా ఉండటానికి తినాల్సిన ఆహారాలు ఇవి!

ప్రపంచ అల్జీమర్స్ డే 21 సెప్టెంబర్ 2022. అల్జీమర్స్ అనేది దీర్ఘకాలిక మెదడు వ్యాధి. ఇది మెదడులో క్షీణతకు కారణమవుతుంది. ఇది చిత్తవైకల్యం యొక్క ఒక రూపం మరియు 65 ఏళ్లు పైబడిన వారిని ప్రభావితం చేయవచ్చు. అల్జీమర్స్ వ్యాధికి ప్రధాన ప్రమాద కారకాలు జన్యుశాస్త్రం, వయస్సు మరియు కుటుంబ చరిత్ర. అల్జీమర్స్ వ్యాధిని నివారించడానికి, అభిజ్ఞా శిక్షణ, యాంటీఆక్సిడెంట్-రిచ్ ఫుడ్స్ తినడం, సామాజికంగా చురుకుగా ఉండటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు ధూమపానం మానేయడం అవసరం. ఎందుకంటే ఇవి వైద్యులు సూచించిన నివారణ చర్యలు.ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల అల్జీమర్స్ వ్యాధి ప్రభావాలను నివారించవచ్చు. అల్జీమర్స్ వ్యాధి కేవలం దూరంగా ఉండదు. ఈ లక్షణాలు క్రమంగా కనిపించడం ప్రారంభిస్తాయి. అది మెల్లగా మెదడును క్షీణింపజేస్తుంది. ఇప్పుడు అల్జీమర్స్ వ్యాధి యొక్క కొన్ని సాధారణ లక్షణాలను చూద్దాం.

**అల్జీమర్స్ వ్యాధి లక్షణాలు:**

జ్ఞాపకశక్తి కోల్పోవడం, వ్యక్తిగత పరిశుభ్రత తగ్గింపు, సమస్య పరిష్కార నైపుణ్యాలు లేకపోవడం, సాధారణ పనులు కూడా చేయలేకపోవడం, మానసిక స్థితి మరియు వ్యక్తిత్వంలో మార్పులు, రాయడం మరియు మాట్లాడడంలో సమస్యలు

**అల్జీమర్స్ వ్యాధికి ఉత్తమ ఆహారాలు**

అల్జీమర్స్ వ్యాధికి చికిత్స లేదు. అయినప్పటికీ, వ్యాధి ప్రారంభ దశలో ఆహారం మరియు జీవనశైలిలో కొన్ని ఆరోగ్యకరమైన మార్పులు చేయడం వల్ల అల్జీమర్స్ వ్యాధి పురోగతిని నెమ్మదిస్తుంది. మైండ్ డైట్ అనేది అభిజ్ఞా క్షీణత ప్రక్రియను మందగించడానికి మరియు అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడానికి ఉత్తమమైన ఆహారం. ఇది మధ్యధరా మరియు ఆహారాల యొక్క హైబ్రిడ్. అల్జీమర్స్ వ్యాధి యొక్క పురోగతిని నిరోధించడంలో సహాయపడే ఆహారాలు క్రింద ఉన్నాయి.




**చేపలు**

చేపలు మరియు ఇతర సముద్ర ఆహారాలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. అభిజ్ఞా ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు మెదడు పనితీరును రక్షించడానికి ఇది చాలా ప్రభావవంతమైన పోషకం. మీరు ఈ పోషకాన్ని పొందాలనుకుంటే, మీరు వారానికి ఒకసారి సాల్మన్, ట్యూనా, హెర్రింగ్స్ మరియు సార్డినెస్ వంటి చేపలను జోడించవచ్చు.రోజంతా కంప్యూటర్ ముందు కూర్చుని పని చేస్తున్నారా?: ఐతే ఆరోగ్యంగా ఉండాలంటే ఈ చిట్కాలను చదవండిరోజంతా కంప్యూటర్ ముందు కూర్చుని పని చేస్తున్నారా?: ఐతే ఆరోగ్యంగా ఉండాలంటే ఈ చిట్కాలను చదవండి

**ఆకు కూరలు**

మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్లు మరియు అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో మరియు మెదడు ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి. ఈ పోషకాలు బచ్చలికూర, కాలే, కొల్లార్డ్స్ మరియు బ్రోకలీ వంటి ఆకుపచ్చ ఆకు కూరలలో పుష్కలంగా ఉంటాయి. ఈ రకమైన కూరగాయలను మీ ఆహారంలో వారానికి 6 సార్లు క్రమం తప్పకుండా చేర్చుకోండి.

**గింజలు**

వాల్‌నట్స్, వేరుశెనగ, జీడిపప్పు మరియు బాదం వంటి అనేక రకాల నట్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉన్నాయి. వారానికి 5 సార్లు గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**బీన్స్**

మార్కెట్లలో చాలా రకాల బీన్స్ అందుబాటులో ఉన్నాయి. మీ ఆహారంలో బీన్స్‌ను వారానికి 2-3 సార్లు చేర్చుకోవడం మంచిది. ఎందుకంటే బీన్స్‌లో ఫైబర్ మరియు ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. అదే సమయంలో ఇందులో కొవ్వు మరియు కేలరీలు తక్కువగా ఉంటాయి. కాబట్టి దీన్ని డైట్‌లో చేర్చుకోవడం తెలివైన పని.

**బెర్రీలు**

యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే బెర్రీలు అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో గ్రేట్ గా సహాయపడుతాయి. ఇందులో పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి మరియు తక్కువ కేలరీలు కూడా ఉంటాయి. కాబట్టి మీ ఆహారంలో స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, రాస్ప్బెర్రీస్ వంటి వివిధ రకాలైన బెర్రీలను వారానికి రెండుసార్లు తినడానికి ప్రయత్నించండి.

# టీనేజ్ పిల్లలతో ఎలా ఉంటున్నారు?

కాలం మారుతున్న కొద్దీ పిల్లలను పెంచే పద్ధతులు మారి పోతున్నాయి. ముఖ్యంగా టీనేజ్ పిల్లల విషయంలో కొంతమంది తల్లిదండ్రులకు సవాల్‌గా మారుతోంది.

నేటి తరంలో కొంతమంది పిల్లలు చిన్న చిన్న విషయాలకు కూడా తల్లిదండ్రులతో గొడవపడుతున్నారు. తమకు కావాల్సిన వాటిని పొందడానికి అలకబూనుతున్నారు. ఇలా టీనేజ్ వయసుకి వచ్చిన తర్వాత పిల్లలకు తల్లిదండ్రులకు మధ్య పలు రకాల వైరుధ్యాలు వస్తున్నాయని రిలేషన్‌షిప్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో టీనేజ్ పిల్లలతో సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎలా పరిష్కరించుకోవాలో తెలుసుకుందామా...

**సమస్య మూలాన్ని తెలుసుకోండి...**

కొన్ని సందర్భాల్లో టీనేజ్ పిల్లలు తమ సమస్యలను తల్లిదండ్రులకు చెప్పుకోలేరు. ఈ క్రమంలో వారి సమస్యలను తల్లిదండ్రులకు పరోక్ష పద్ధతిలో చెప్పడానికి ప్రయత్నిస్తుంటారు. ఫలితంగా కొన్ని సందర్భాల్లో వారి కోపానికి కారణమవుతుంటారు. ఇలాంటప్పుడు ఇరువురి మధ్య సంఘర్షణ ఉన్న సంగతి తెలుస్తుంది కానీ, అసలు సమస్య అర్థం కాదు. కాబట్టి, కొంచెం ప్రశాంతంగా ఆలోచించి అసలు కారణాన్ని అన్వేషించడం ఉత్తమమైన మార్గం అంటున్నారు నిపుణులు. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులు చిన్న విషయాలకే కోప్పడుతుంటారు. దానికి కారణం పిల్లల భవిష్యత్తు గురించే అయినా అది అనర్థాలకు దారితీసే అవకాశం లేకపోలేదు. కాబట్టి, పిల్లలతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు మొదట అసలు కారణాన్ని అన్వేషించే ప్రయత్నం చేయండి.

**గీత దాటొద్దు...**

కొన్నిసార్లు పిల్లలు చేసే పనులు తల్లిదండ్రులకు విపరీతమైన కోపాన్ని తెప్పిస్తుంటాయి. ఇలాంటప్పుడు వారు తమ సహనాన్ని కోల్పోయి ప్రవర్తించే అవకాశం ఉంటుంది. దాంతో తల్లిదండ్రులు కొంచెం ఎక్కువగా ప్రతిస్పందించే అవకాశం ఉంటుంది. అలాంటప్పుడే సహనంగా ఉండాలంటున్నారు నిపుణులు. ఆవేశంలో నిర్ణయాలు తీసుకోకుండా కొంత సమయం తర్వాత వారితో మాట్లాడడం మంచిదంటున్నారు. ప్రశాంతంగా ఉన్నప్పుడే పిల్లలు తల్లిదండ్రులు చెప్పే మాటలను స్వీకరించడానికి ఎక్కువ అవకాశం ఉంటుందంటున్నారు.

**ముందుగానే గుర్తించాలి...**

మోడ్రన్ దుస్తులు ధరించడం, కాలేజీకి డుమ్మా కొట్టడం, చెప్పకుండా స్నేహితులతో టూర్లు వేయడం వంటి వాటి వల్ల పిల్లలకు తల్లిదండ్రులకు మధ్య వైరుధ్యాలు ఎక్కువగా వస్తుంటాయి. వీటిని తగిన సమయంలో పరిష్కరించుకోకపోతే భవిష్యత్తులో పలు రకాల ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి, జరగబోయే నష్టాన్ని ముందుగానే అంచనా వేసి దానికి తగ్గట్టుగా జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు.

**మీరూ పాటించాలి..**

టీనేజ్ పిల్లలను దండించాల్సి వచ్చినప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. అతిగా స్పందించకూడదు. సాధ్యమైనంత వరకు వివరంగా చెప్పే ప్రయత్నం చేయండి. వారు చేసే పనుల వల్ల భవిష్యత్తులో ఎలాంటి నష్టాలు వస్తాయి వంటి వివరాలు సున్నితంగా



వివరించాలి. తద్వారా వారిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే వారికి ఏవైనా నిబంధనలు పెట్టినప్పుడు మీరు కూడా ఆచరించాల్సి ఉంటుంది.

**వారికి సమయం ఇవ్వండి...**

కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలు ఎంత చెప్పినా వినడం లేదని బాధపడుతుంటారు. అయితే మీ ప్రయత్నాలు మీరు చేసినప్పుడు వారికి కొంత సమయం ఇవ్వాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే మార్పు అందరిలో ఒక్క రోజులోనే రావాలనే నియమేమీ లేదు. కాబట్టి, మీరు చెప్పాలనుకున్న విషయాలు చెప్పిన తర్వాత వారికి కొంత సమయం కేటాయించండి. అప్పటికీ ఫలితం రాకపోతే మరోసారి పిల్లలకు చెప్పే ప్రయత్నం చేయండి.

# విటమిన్లు మరియు ప్రోటీన్లు శరీరానికి ఎందుకు చాలా ముఖ్యమో తెలుసా



"మనం తినేది మనమే" అనేది సార్వత్రిక మరియు ప్రసిద్ధ సామెత. ఇది నిజం కూడా. ఎందుకంటే సమతుల్య ఆహారం మన శరీరానికి చాలా అవసరం. మన శరీరం మంచి పోషకాహారం పొందడానికి, బలమైన ఓర్పును కలిగి ఉండటానికి, మన రోగనిరోధక శక్తిని పెంచడానికి, ఇన్‌ఫెక్షన్‌లకు వ్యతిరేకంగా పోరాడటానికి మరియు మన శరీరంలోని ఆరోగ్యకరమైన కణాలను పునరుత్పత్తి చేయడానికి సమతుల్య ఆహారం అవసరం.ప్రోటీన్ లోపం ఉంటే, పిల్లలు మరియు యుక్తవయసులో శారీరక ఎదుగుదల చాలా తక్కువగా ఉంటుంది. ఎడెమా అని పిలువబడే శరీరంలో నీటి వాపు పెరుగుతుంది. పోషకాహార లోపం ఉన్న పిల్లలకు అపానవాయువు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థలు, బలహీనమైన ఎముకలు మరియు పగుళ్లు, పెళుసుగా ఉండే గోర్లు, జుట్టు రాలడం మరియు కండర ద్రవ్యరాశి తగ్గుతుంది.సమతుల్య ఆహారంలో సరైన మొత్తంలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మినరల్స్ మరియు కొవ్వు ఉండాలి అని లైఫ్‌లైన్ లాబొరేటరీ వ్యవస్థాపకురాలు మరియు రోగ నిపుణుడు డాక్టర్ అంజలి మిశ్రా సలహా ఇస్తున్నారు. మరియు ఈ పోస్ట్‌లో, అతను పోషకాలను అందించడంలో వారి పాత్రను చర్చించాడు. దాని గురించి ఇక్కడ చూద్దాం.

**ప్రోటీన్లు**

ప్రోటీన్లు సాధారణంగా 20 అమైనో ఆమ్లాలతో తయారవుతాయి. అవి మన శరీర నిర్మాణ వస్తువులు. కాబట్టి మన శరీరం బాగా ఎదగాలంటే ప్రోటీన్లు కావాలి. అమైనో ఆమ్లాలు 3 రకాలుగా విభజించబడ్డాయి.

**1. ముఖ్యమైన అమైనో ఆమ్లాలు**

మన శరీరం అవసరమైన అమైనో ఆమ్లాలను స్వయంగా ఉత్పత్తి చేసుకోదు. బదులుగా, ఈ ఆమ్లాలు మనం తినే ఆహారాల నుండి పొందబడతాయి.

**2. అవసరం లేని అమైనో ఆమ్లాలు**

మన శరీరం మనం తినే ఆహారాన్ని జీర్ణం చేస్తుంది మరియు వాటి నుండి ప్రోటీన్‌ను సంగ్రహిస్తుంది. ప్రోటీన్ తీసుకున్నప్పుడు ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఏర్పడతాయి. ఆ ముఖ్యమైన అమైనో ఆమ్లాల నుండి మన శరీరం అనవసరమైన అమైనో ఆమ్లాలను ఉత్పత్తి చేస్తుంది.ప్రపంచ అల్జీమర్స్ డే: ఈ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన విషయాలుప్రపంచ అల్జీమర్స్ డే: ఈ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన విషయాలు

**3. షరతులతో కూడిన అమైనో ఆమ్లాలు**

మనం అనారోగ్యంతో ఉన్నప్పుడు, ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి మనకు ఈ పరిమిత అమైనో ఆమ్లాలు అవసరం.

బీన్స్ – ఫ్రెంచ్ బీన్స్, కిడ్నీ బీన్స్, బ్లాక్ బీన్స్, రెడ్ బీన్స్, ఫ్లాట్ బీన్స్, స్ప్లిట్ బీన్స్, అన్ని రకాల కాయధాన్యాలు, బెంగాల్ గ్రాము మరియు చనా వంటి బీన్స్‌లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి.గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ – బచ్చలికూర, కాలే మరియు సోయా వంటి గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ కూడా ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి.బీన్స్ – ఫ్రెంచ్ బీన్స్, కిడ్నీ బీన్స్, బ్లాక్ బీన్స్, రెడ్ బీన్స్, ఫ్లాట్ బీన్స్, స్ప్లిట్ బీన్స్, అన్ని రకాల కాయధాన్యాలు, బెంగాల్ గ్రాము మరియు చనా వంటి బీన్స్‌లో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి.గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ – బచ్చలికూర, కాలే మరియు సోయా వంటి గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ కూడా ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి


**విటమిన్లు**

విటమిన్లను సూక్ష్మపోషకాలు అంటారు. ఇవి మన శరీరానికి తక్కువ మొత్తంలో అవసరం. మన శరీరం స్వయంగా విటమిన్లను ఉత్పత్తి చేసుకోదు. కాబట్టి మీరు తినే ఆహారం నుండి విటమిన్లు పొందవచ్చు.మన శరీరం సరిగ్గా పనిచేయడానికి విటమిన్లు చాలా ముఖ్యమైనవి. ముఖ్యంగా, మనం తినే ఆహారం నుండి శక్తిని ఉత్పత్తి చేయడం, రోగనిరోధక శక్తిని పెంచడం, కొత్త ఎర్ర రక్త కణాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన నాడీ వ్యవస్థను నిర్వహించడం, పోషకాలను గ్రహించడం మరియు నిల్వ చేయడం, ఎముకలను బలంగా ఉంచడం, గాయాలను నయం చేయడం, సెల్యులార్ దెబ్బతినడం, రక్తనాళాల గోడలకు మద్దతు ఇవ్వడం మరియు దంతాలను బలపరుస్తుంది.విటమిన్లు అవసరం.విటమిన్లలో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి గాలి, ఆహారం మరియు నీరు వంటి వాతావరణంలో అవాంతరాల వల్ల మన శరీరంలో ఏర్పడే హానికరమైన ఫ్రీ రాడికల్స్. ఇవి మనకు చాలా త్వరగా వృద్ధాప్య రూపాన్ని అందిస్తాయి. కానీ విటమిన్లు ఈ ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది కంటి చూపును కూడా మెరుగుపరుస్తుంది. ఇవి ప్రాణాంతక క్యాన్సర్లు మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. కొవ్వు కణజాలం మరియు కాలేయం మన శరీరంలో విటమిన్లను చాలా కాలం పాటు నిల్వ చేస్తుంది.విటమిన్ లోపం ఉంటే శరీరంలో రకరకాల వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా, పుట్టుకతో వచ్చే శారీరక లోపాలు, రక్తహీనత, గజ్జి లేదా దద్దుర్లు, ఎముక వ్యాధులు (వంగిన కాళ్లు) మరియు పుట్టుకతో వచ్చే దృష్టి లోపం వంటి సమస్యలు వస్తాయి.

# ఆండ్రాయిడ్ యాప్స్‌తో జాగ్రత్త..

ఏదో ఒక కొత్త తరహా యాప్ వస్తుంటుంది. మనం ఇన్ స్టాల్ చేస్తూ వెళుతుంటాం. దీనివల్ల చాలా సమస్యలు ఎదురవుతాయి. ఫోన్ పనితీరు దెబ్బతినడంతోపాటు మన వ్యక్తిగత అంశాలూ ప్రమాదంలో పడతాయి. మన బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల వివరాలు వంటివీ పరుల పాలయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల కొన్ని రకాల యాప్ లకు దూరంగా ఉండడమే ఉత్తమం. గూగుల్ ప్లేస్టోర్ లో రోజూ కొన్ని వేల సంఖ్యలో కొత్త యాప్ లు పుట్టుకొస్తున్నాయి. అందువల్ల అన్నింటినీ గూగుల్ సంస్థ ట్రాక్ చేయలేదు. ఒక వేళ వినియోగించాల్సి వచ్చినా.. కాస్త పేరున్న, రక్షణపరంగా ఉత్తమమైనవిగా రేటింగ్ ఉన్న వాటిని ఇన్ స్టాల్ చేసుకోవడం బెటర్. మరి ఎలాంటి యాప్ లతో ప్రమాదం, ఎలాంటి వాటికి దూరంగా ఉండాలో చూద్దాం...











వాతావరణ (వెదర్) వివరాల యాప్స్ తో ప్రమాదం ఉష్ణోగ్రతలు, వర్షం పడే అవకాశాలు, గాలిలో తేమ వంటి వివరాలు కచ్చితంగా అందిస్తామంటూ చాలా రకాల యాప్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొన్ని ప్రఖ్యాత యాప్ లు మినహా మిగతావన్నీ ఫోన్ పనితీరును దెబ్బతీసేవేనని, వాటితో భద్రతకూ ముప్పు ఉంటుందని టెక్నాలజీ నిపుణులు హెచ్చరిస్తున్నారు. చాలా రకాల యాప్స్ లో అంతర్గతంగా ట్రోజాన్లు అనే వైరస్ లు ఉంటున్నాయి. మనం యాప్ ను ఇన్ స్టాల్ చేసేటప్పుడే లొకేషన్, మెస్సెజెస్, కాల్ లాగ్ డేటా వంటి చాలా రకాల పర్మిషన్లు అడుగుతుంటాయి. మనం పర్మిషన్ ఇచ్చేయడంతో.. అవి డేటాను సేకరిస్తూ, హ్యాకర్లకు చేరవేస్తుంటాయి. అందువల్ల మనకు అంతగా వాతావరణ వివరాలు తెలుసుకోవాలనుకుంటే నేరుగా ఫోన్ లోని ఏదైనా ఇంటర్నెట్ బ్రౌజర్ లో సులువుగా తెలుసుకునే అవకాశం ఉంది. సోషల్ మీడియా యాప్స్ తో ఫోన్ స్లో ఇప్పుడంతా ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్, ట్వీటర్ వంటి ఎన్నో సోషల్ మీడియా అకౌంట్లను వినియోగిస్తున్నారు. ఇందుకోసం ఫోన్లో వాటన్నింటి యాప్స్ ను ఇన్ స్టాల్ చేస్తూ ఉంటాం. అయితే ప్రముఖ సోషల్ మీడియా యాప్స్ తో భద్రతా పరమైన ప్రమాదం పెద్దగా లేకపోయినా.. వాటి వల్ల ఇతర సమస్యలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా ఫేస్ బుక్ వంటి యాప్స్ చాలా ఎక్కువ మెమరీని వినియోగించుకుంటూ, ఎక్కువ మొత్తంలో బ్యాటరీని వినియోగించుకుంటూ ఉంటాయి. సోషల్ మీడియా యాప్స్ నిరంతరం బ్యాక్ గ్రౌండ్ లో రన్ అవుతూ.. ఇంటర్నెట్ కు కనెక్ట్ అవుతూ.. డేటా సింక్రనైజేషన్ కు ప్రయత్నిస్తాయి. దీనివల్ల ఫోన్ బాగా స్లో అవుతుంది. తక్కువ ప్రాసెసర్, ర్యామ్ సామర్థ్యమున్న ఫోన్లు అయితే వీటి వల్ల తరచూ ల్యాగ్ అవుతూ ఉంటాయి కూడా. మన వినియోగించేవి మినహా అవసరం లేని సోషల్ మీడియా యాప్స్ ను వెంటనే ఫోన్ లోంచి తొలగించడం చాలా బెటర్. ముఖ్యంగా ఫేస్ బుక్ యాప్ చాలా ఎక్కువగా డేటాను కూడా వినియోగించుకుంటుంది. దాని బదులుగా నేరుగా క్రోమ్ వంటి ఇంటర్నెట్ బ్రౌజర్ ను ఇన్ స్టాల్ చేసుకుని దానిలో ఫేస్ బుక్ ను వినియోగించడం బెటర్. దీనివల్ల డేటా తక్కువగా వినియోగం అవడంతోపాటు ఫోన్ కూడా చాలా వేగంగా పనిచేస్తుంది. ఫోన్ ఆప్టిమైజర్ యాప్ లు దండగ స్మార్ట్ ఫోన్ లో జంక్ ఫైల్స్ ను, అనవసరపు డేటాను, బ్యాక్ గ్రౌండ్ ప్రాసెస్ లను తొలగించి.. ఫోన్ లో మెమరీని ఫ్రీ చేస్తామని, వేగంగా పనిచేసేలా చేస్తామని పేర్కొంటూ ఎన్నో రకాల యాప్ లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాస్తవంగా చెప్పాలంటే అలాంటి యాప్ ల వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదు. పైగా ఫోన్ స్లో అవడంతో పాటు మన వ్యక్తిగత డేటా చోరీకి గురయ్యే ప్రమాదం ఎక్కువ.

అంతేగాకుండా వాటి వల్ల అనవసరపు యాడ్స్ ను భరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చాలా ఆండ్రాయిడ్ ఫోన్లలో కస్టమ్ ఆపరేటింగ్ సిస్టం వస్తోంది. అంటే ఫోన్ తయారీదారులే ఫోన్ కు తగినట్లుగా ఆ ఫోన్ మెరుగ్గా పని చేసేలా ఆండ్రాయిడ్ లో మార్పులు చేసి అందజేస్తున్నారు. అలాంటివాటిలోనే ఇన్ బిల్ట్ గా డేటా క్లీనింగ్, బ్యాక్ గ్రౌండ్ ప్రాసెస్ లను క్లోజ్ చేయడం వంటి ఆప్షన్లు ఉంటున్నాయి.

గూగుల్ ప్లే స్టోర్ లో అత్యధిక రేటింగ్ ఉన్న క్లీన్ మాస్టర్, డీయూ బ్యాటరీ డాక్టర్ సహా అన్ని రకాల ఆప్టిమైజర్ యాప్ లు కూడా ఫోన్ పనితీరు మందగించేలా చేస్తాయని ఇప్పటికే టెక్నాలజీ నిపుణులు నిర్ధారించారు. ఆప్టిమైజర్ యాప్ లు వినియోగించడానికి బదులుగా.. కొద్ది రోజులకోసారి ఫోన్ లోని డేటాను బ్యాకప్ తీసుకుని, ఫోన్ ను ఫ్యాక్టరీ రీసెట్ చేయడం మేలు. దానివల్ల ఫోన్ చాలా వేగంగా పనిచేస్తుంది. స్మార్ట్ ఫోన్ లో ఇన్ బిల్ట్ గా వచ్చే బ్రౌజర్లతో సమస్యలు మనం స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేసినప్పుడు ఇన్ బిల్ట్ గా ఇంటర్నెట్ బ్రౌజర్లు వస్తుంటాయి. అవి చాలా వరకు పాపులర్ కాకపోవడంతోపాటు చాలా స్లోగా పనిచేస్తుంటాయి. ఫోన్ లో ఏదైనా ఇంటర్నెట్ లింక్ ను క్లిక్ చేయగానే దాదాపుగా ఇన్ బిల్ట్ గా వచ్చిన బ్రౌజర్ లో ఓపెన్ అయ్యేలా సెట్టింగ్ ఉంటుంది. అయితే ఏ బ్రౌజర్ తో ఓపెన్ చేయాలనే ఆప్షన్ కూడా వస్తుంటుంది. అందువల్ల సెట్టింగ్స్ లో డీఫాల్ట్ ఇంటర్నెట్ బ్రౌజర్ ను మార్చుకుంటే బెటర్. ఇన్ బిల్ట్ గా వచ్చే బ్రౌజర్లు పాత వెర్షన్లకు సంబంధించినవి అయి ఉంటాయి. వాటిల్లో సెక్యూరిటీ లోపాలు ఉండే అవకాశాలు ఎక్కువ. అందువల్ల మన డేటా హ్యాకర్లు, మాల్ వేర్ల బారిన పడే ప్రమాదం ఉంటుంది. పేరులేని సంస్థల యాంటీ వైరస్ లతో ప్రమాదం మన స్మార్ట్ ఫోన్ ను వైరస్ లు, ట్రోజాన్లు, మాల్ వేర్ల నుంచి రక్షించుకునేందుకు యాంటీ వైరస్ యాప్ లను ఇన్ స్టాల్ చేస్తూ ఉంటాం. గూగుల్ ప్లే స్టోర్ లో కొన్ని వందల రకాల యాంటీ వైరస్ యాప్ లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా వరకు ఊరూ పేరులేని సంస్థలకు చెందిన యాప్ లే. ఆకర్షణీయమైన లోగోలు, పేర్లతో ఉండే ఈ యాంటీ వైరస్ యాప్ లతో ప్రమాదం చాలా ఎక్కువ. అలాంటి వాటిల్లో ట్రోజాన్లు ఉంటాయి. అవి మన ఫోన్ లోని సమాచారాన్ని, వ్యక్తిగత డేటాను తస్కరిస్తాయి. కొందరు హ్యాకర్లు ఆకర్షణీయమైన పేర్లతో, లోగోలతో యాంటీ వైరస్ సాఫ్ట్ వేర్లను తయారు చేసి.. గూగుల్ ప్లేస్టోర్ లో పెడుతున్నారు. వాటిని డౌన్లోడ్ చేసుకున్నారో అంతే సంగతి. కాస్పర్ స్కీ, అవైరా, ఏవీజీ, అవాస్ట్, మెకఫీ వంటి ఏదైనా ప్రముఖ సంస్థకు చెందిన యాంటీ వైరస్ ను మాత్రమే వినియోగించడం బెటర్. ఇటీవల గూగుల్ సంస్థ ప్లేప్రొటెక్ట్ పేరుతో యాంటీ వైరస్, ట్రోజాన్ స్కానర్ ను తీసుకువచ్చింది. ఏదైనా యాప్ ను డౌన్ లోడ్ చేసుకునే ముందు ప్లే ప్రొటెక్ట్ అప్రూవ్ ఉందా లేదా చూడాలి. అదనపు సౌకర్యాలున్న ఇంటర్నెట్ బ్రౌజర్లతో జాగ్రత్త కేవలం ఇంటర్నెట్ ను బ్రౌజ్ చేయడంతోపాటు వీడియోలు, ఆడియోను నేరుగా స్ట్రీమ్ చేయడం వంటి అదనపు సౌకర్యాలున్న ఇంటర్నెట్ బ్రౌజర్లతో చాలా సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి యాప్ లకు మన ఫోన్ కు సంబంధించిన చాలా పర్మిషన్లు ఇవ్వాల్సి ఉంటుంది. దానివల్ల ఈ యాప్ ల ద్వారా కీలకమైన వ్యక్తిగత డేటా, కాల్ డేటా, ఎస్సెమ్మెస్ లు వంటి సమాచారం చోరీకి గురయ్యే అవకాశం ఎక్కువ. దీనితోపాటు ఇలాంటి యాప్ లలో విపరీతంగా యాడ్స్ వస్తుంటాయి. దాని వల్ల మన డేటా వేస్ట్ కావడమే కాకుండా.. ఫోన్ చాలా స్లో అవుతూ ఉంటుంది. అటు ఇంటర్నెట్ బ్రౌజ్ చేయడానికి, ఇటు స్ట్రీమింగ్ కు ఉపయోగపడే యాప్ లను వినియోగించకపోవడం చాలా బెటర్. దానికి బదులుగా విడిగా స్ట్రీమింగ్ కు వినియోగించే.. మంచి సంస్థల యాప్ లను ఉపయోగించాలి. ర్యామ్ ఇంప్రూవ్ మెంట్ యాప్స్ తో లాభం సున్నా.. మీ ఫోన్ లో ర్యామ్ ను పెంచుతామంటూ కొన్ని రకాల యాప్స్ గూగుల్ ప్లేస్టోర్ లో అందుబాటులో ఉన్నాయి. వేరే ఇతర యాప్ లను ఉపయోగించినప్పుడు, వెబ్సైట్లు బ్రౌజ్ చేస్తున్నప్పుడు ఇలాంటి యాప్ లకు సంబంధించిన ప్రకటనలు కనిపిస్తూ.. ఇన్ స్టాల్ చేసుకునేలా ఊరిస్తుంటాయి. వాస్తవానికి ఇలాంటి యాప్ లు కేవలం ఆప్టిమైజర్లు మాత్రమే. అవి ఫోన్ లో క్యాచీని, ఇతర తాత్కాలిక ఫైళ్లను క్లీన్ చేస్తాయంతే. అంతేతప్ప వాటితో ఫోన్ లో ర్యామ్ పెరగడం వంటివేవీ ఉండవు. అసలు ఫోన్ లో ఇచ్చిన ర్యామ్ కు మించి సామర్థ్యాన్ని పొందడం ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. ఇలాంటి యాప్స్ కేవలం







# ముఖం... జిడ్డుగా ఉందా

## ఈ ప్యాక్స్ వేయండి..







**దోసకాయ...** (దోసకాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. చర్మ సమస్యల్ని దూరం చేయడంలో దోసకాయ రసం బాగా పనిచేస్తుంది. దీనిని అప్లై చేయడం వల్ల జిడ్డుతనం దూరమవుతుంది. దీనిని టోనర్‌లా కూడా చేసి వాడొచ్చు. మిక్సీలో, బ్లెండర్‌లో దోసకాయని వేసి గ్రైండ్ చేసి చర్మానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి.

**ఓట్మీల్ ప్యాక్..** ఓట్స్ కూడా చర్మానికి చాలా మంచిది. ఇవి మంచి ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తాయి. చర్మ మృతకణాలను తొలగించి చర్మ సమస్యల్ని దూరం చేయడంలో ఓట్స్ బాగా పనిచేస్తాయి. అందుకోసం ఏం చేయాలంటే ఓ చిన్న గిన్నెలో ఆరెంజ్ పీల్ పౌడర్, ఎర్ర పప్పు పొడి, ఓట్స్ వేయండి. రోజ్ వాటర్ వేసి పేస్టులా చేయండి. ముఖంపై అప్లై చేసి ఆరిన తర్వాత క్లీన్ చేసుకోవాలి.

**పుదీనా..**

పుదీనా ఆకులు కూడా చర్మానికి చాలా మంచిది. కొన్ని పుదీనా ఆకుల్ని తీసుకుని దానిని పేస్టులా చేయాలి. అందులో ముల్తానీ మట్టి, తేనె, పెరుగు వేసి బాగా కలపాలి. దీనిని ముఖానికి అప్లై చేయాలి. ఆరిన తర్వాత క్లీన్ చేయాలి. దీని వల్ల స్కిన్ మెరుస్తుంది.

**నీమ్ ఫేస్ ప్యాక్...**

వేపాకులో చర్మ సమస్యల్ని దూరం చేసే గుణాలు ఉన్నాయి. అనేక చర్మసమస్యలకి వేపాకుల్ని ఔషధంగా వాడొచ్చు. ఇందుకోసం ఏం చేయాలంటే ఓ చిన్న గిన్నెలో రెండు స్పూన్ల ముల్తానీ మట్టి, రెండు స్పూన్ల వేపాకుల రసం, రోజ్ వాటర్ వేయాలి. దీనిని బాగా కలిపి ఫేస్ ప్యాక్‌లా వేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత కడగాలి. దీని వల్ల మొటిమలు, జిడ్డుతనం దూరమవుతుంది.

**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# ఎసిడిటీ?

క్యాన్సర్ అయినా కావొచ్చు! 'కడుపు మంట' అనగానే 'ఎవర్ని చూసి?' అని జోకేస్తాం కానీ, ఆ మంటకు కారణం ఏమిటి, మూలాలు ఎక్కడున్నాయి, ఎన్ని రోజులుగా వేధిస్తున్నది? అనే కోణంలో మాత్రం ఆలోచించం. ఎవరికి తెలుసు, ఆ వ్యక్తికి ఎసిడిటీ సమస్య ఉండొచ్చు. నిర్లక్ష్యం చేస్తే.. క్యాన్సర్‌గానూ మారొచ్చు. కాబట్టి, కడుపు మంటను తేలిగ్గా తీసుకోవద్దు. ఎసిడిటీ సాధారణంగా తలెత్తే సమస్యే. పొట్టలోని ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి వచ్చే గ్యాస్ట్రో ఈసోఫేగల్ రిఫ్లక్స్ డిసీజ్ (జీఈఆర్‌డీ) లేదా అజీర్ణంతో దీనికి ప్రత్యక్ష సంబంధం ఉంది. అయితే, ఎసిడిటీ రోజుల తరబడి ఇబ్బంది పెడుతున్నా, తీవ్రంగా బాధిస్తున్నా.. దాన్ని పొట్ట, అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్ లాంటి సమస్యలకు హెచ్చరికగా అనుమానించాల్సి ఉంటుంది. అన్నిటికంటే ముందు.. ఎసిడిటీకి, దానితో ముడిపడిన క్యాన్సర్లకు మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవాలి. వ్యాధి తొలిదశలోనే వైద్యులను సంప్రదించి, రోగ నిర్ధారణ చేయించుకోవాలి. తగిన చికిత్స తీసుకోవాలి. ఉదరకోశంలో ఆమ్లం ఉత్పత్తి అధికం కావడం, ఆ ఆమ్లం అన్నవాహికలోకి ఉబికి రావడం.. తదితర కారణాల వల్ల ఎసిడిటీ తలెత్తుతుంది. సమయానికి తినకపోవడం, పరిమితికి మించి తినడం, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం .. లాంటి జీవనశైలి సమస్యలను దీర్ఘకాలిక ఎసిడిటీకి కారణాలుగా పరిగణించవచ్చు. ఇక పొట్ట క్యాన్సర్ లేదా గ్యాస్ట్రిక్ క్యాన్సర్ అనేది పొట్ట లోపలి (స్టమక్ లైనింగ్) పొరపై అభివృద్ధి చెందే కణితి. దీనిని వీలైనంత త్వరగా నిర్ధారించుకుని, తగిన చికిత్స తీసుకోవాలి. అలానే అన్నవాహిక కణజాలంలో ప్రమాదకర కణుతులు ఏర్పడితే అది అన్నవాహిక (ఈసోఫేగల్) క్యాన్సర్. నోటి నుంచి పొట్టలోకి ఆహారాన్ని పంపే గొట్టం లాంటి నిర్మాణమే అన్నవాహిక. దీర్ఘకాలిక ఎసిడిటీ వల్ల పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ ముప్పు ఎక్కువని తేలింది. పొట్టలోని పొరల మీద ఆమ్లం దీర్ఘకాలికంగా దాడిచేయడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. అలా అన్నవాహికలోకి ఆమ్లం ఉబికి రావడం అనేది.. ఛాతీలో మంట, అన్న వాహిక పొరలు క్షీణించడం, అల్సర్లు ఏర్పడటం మొదలైన ఇబ్బందులకు దారితీస్తుంది. కాలక్రమంలో పొట్ట, అన్నవాహిక కణాల్లో అసహజమైన మార్పులు చోటు చేసుకుంటాయి. అవే క్యాన్సర్ వృద్ధికి కారణం అవుతాయి.

ఎసిడిటీ లక్షణమైన 'ఛాతీలో మంట' పొట్ట క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్‌కు బలమైన హెచ్చరిక. పొట్టలోంచి ఆమ్లం గొంతు భాగానికి తన్నుకు రావడం వల్లే ఇలా ఛాతీలో మంటగా అనిపిస్తుంది. జీవన శైలిని సవరించుకుని ఆరోగ్యకరమైన అలవాట్లను పెంచుకున్నా, మార్కెట్‌లో లభించే యాంటాసిడ్స్ వాడినా.. ఆ మంట కొనసాగుతూ ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యుణ్ని కలవాలి. ఆహారాన్ని మింగడంలో ఇబ్బంది ఎదురుకావడం, ఎలాంటి ప్రయత్నమూ లేకుండానే బరువు తగ్గడం, వికారం, ఎంతకూ తగ్గని వాంతులు, మలంలో రక్తం పడటం లాంటివి కూడా క్యాన్సర్ లక్షణాలే.

**నిర్ధారణ పరీక్షలు...** పై లక్షణాలతో బాధపడుతున్న రోగికి వైద్యులు కొన్ని పరీక్షలు చేస్తారు. వీటిలో అప్పర్ ఎండోస్కోపీ ఒకటి. దీనిలో భాగంగా కెమెరా ఉన్న ఒక సాగే గొట్టాన్ని నోటి నుంచి లోపలికి చొప్పించి అన్నవాహిక, పొట్ట లైనింగ్ క్షుణ్నంగా పరిశీలిస్తారు. మరింత కచ్చితత్వం కోసం అవసరమైతే ఎండోస్కోపీ సమయంలోనే బయాప్సీ కూడా తీసుకుంటారు. దీనికి అదనంగా, క్యాన్సర్ విస్తృతి ఎంతవరకు ఉంది, ఏ మేరకు ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తున్నది.. మొదలైన వివరాలను మదింపు వేయడానికి కంప్యూటెడ్ టొమోగ్రఫీ (సీటీ) స్కానింగ్, లేదంటే మ్యాగ్నెటిక్ రెజోనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ) స్కానింగ్ కూడా చేస్తారు.

**తీవ్రతను బట్టి...** అన్నవాహిక, పొట్ట క్యాన్సర్ తీవ్రతను బట్టి రోగులకు తగిన చికిత్సను సిఫారసు చేస్తారు. క్యాన్సర్ తొలిదశలో ఉంటే అన్నవాహిక మధ్య, దిగువ భాగాల్లో కణుతులను సర్జరీ ద్వారా తొలగిస్తారు. ఇక క్యాన్సర్ కణితి స్థానికంగా వ్యాపించినప్పుడు.. సర్జరీతో సత్వర ఉపశమనం లభించదని భావిస్తే కీమోథెరపీ, రేడియేషన్ కలగలిపి చికిత్స అందిస్తారు. అయితే కొన్నిసార్లు క్యాన్సర్ అడ్వాన్స్ దశలో ఉంటే రోగి జీవన నాణ్యతను కొనసాగిస్తూ, కేవలం వ్యాధి లక్షణాలను నియంత్రించడమే లక్ష్యంగా వైద్యం ఉంటుంది.

ఈ చికిత్సలో సాధారణంగా కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ ద్వారా రోగికి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తారు. జీర్ణవ్యవస్థలో ఎసిడిటీకి మామూలుగా అయితే జీఈఆర్‌డీ లేదంటే అజీర్ణమే కారణం. అయితే తీవ్రతను బట్టి వీటిని పొట్ట, అన్నవాహిక క్యాన్సర్ల లాంటి సమస్యలుగా కూడా పరిగణించవచ్చు. ఎసిడిటీ దీర్ఘకాలం కొనసాగినా, తీవ్రంగా ఉన్నా.. దీనికితోడుగా మింగడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం తేలిగ్గా తీసుకోకూడదు. వైద్యులను సంప్రదించి సమస్య కారణాలు తెలుసుకోవాలి. వ్యాధి నిర్ధారణ చేయించుకుని తగిన చికిత్స తీసుకోవాలి. పొట్ట, అన్నవాహిక క్యాన్సర్లను తొలిదశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే రోగి కోలుకునే అవకాశాలు ఎక్కువ. ఆలస్యం అయినకొద్దీ రుగ్మత తీవ్రత పెరుగుతుంది.

# అవని

## పనస పాయసం



**కావలసిన పదార్థాలు...**

తరిగిన పనస తొనలు: ఒక కప్పు, బెల్లం తురుము: అర కప్పు, కొబ్బరి పాలు: ఒక కప్పు, యాలకుల పొడి: అర టీస్పూన్, నెయ్యి: ఒక టేబుల్ స్పూన్, డ్రై ఫ్రూట్స్: అర కప్పు, పచ్చికొబ్బరి ముక్కలు: ఒక టేబుల్ స్పూన్.

**తయారీ విధానం...**

స్టవ్‌మీద పాన్‌పెట్టి నెయ్యివేసి, వేడయ్యాక తరిగిన డ్రై ఫ్రూట్స్, కొబ్బరి ముక్కలు వేసి వేయించి పక్కన పెట్టాలి. అదే పాన్‌లో తరిగిన పనస తొనలు వేసి రెండు నిమిషాల పాటు వేయించి అరకప్పు నీళ్లుపోసి, మూతపెట్టి ఐదు నిమిషాలు సన్నని మంటపై ఉడికించాలి. మెత్తగా అయిన మిశ్రమంలో యాలకుల పొడి, బెల్లం వేసి మరో ఐదు నిమిషాలు కలుపుతూ సన్నని మంటపై ఉడికించాలి. కొబ్బరిపాలు, వేయించిన డ్రై ఫ్రూట్స్ కూడా జోడించి.. దగ్గరపడే వరకు సన్నని మంటమీద పెడితే పనస పాయసం సిద్ధం.

## తామర గింజలతో ఆరోగ్యం



మఖానా, ఫాక్స్ నట్స్, లోటస్ సీడ్స్‌గా పేరొందిన తామర గింజలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలున్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. సమతులాహారంలో భాగంగా వీటిని పరిమిత మోతాదులో తీసుకుంటే శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. మఖానా లో క్యాలరీ స్నాక్‌గా పేరొం దడంతో బరువు తగ్గాలనుకునేవారికి ఇది దివ్యౌషధంగా ముందుకొస్తుంది. మఖానాలో సంతృప్త కొవ్వులు తక్కువగా ఉండటంతో పాటు కొలెస్ట్రాల్‌ను దరిచేరనివ్వ. హార్ట్ హెల్తీ స్నాక్‌గా కూడా మఖానా ఎంతో శ్రేష్ఠమని న్యూట్రిషియన్లు చెబుతున్నారు. ఇందులో ప్లాంట్ బేస్డ్ ప్రొటీన్ అధికంగా ఉండటంతో శక్తిని, ఉత్తేజాన్నీ అందిస్తుంది. శరీర పనితీరుకు, కండపుష్టికీ మఖానా స్నాక్స్ మేలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మఖానాలో అత్యధిక ఫైబర్ ఉండటంతో మలబద్ధకాన్ని నివారించి జీర్ణక్రియ సాఫీగా సాగేందుకు ఉపకరిస్తుంది. మఖానాను రోస్ట్, వేపుడు వంటి పలు రూపాల్లో స్నాక్స్‌గా తీసుకోవడంతో పాటు కూరలు, డెజర్ట్స్‌లో వాడుకోవచ్చు. ఎంతో రుచిగా ఉండే మఖానాలో కేమ్‌ప్ఫెరోల్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో ఇవి ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కణాలను కాపాడుతూ తీవ్ర అనారోగ్యాలు, వ్యాధుల బారినపడకుండా కాపాడతాయి.

# మార్కెట్

## ఈ బిజినెస్ పెట్టు.. లాభాలు 'పట్టు'

తాము సంపాదిస్తూ.. మరో నలుగురికి ఉపాధి కల్పించాలి. ఇప్పుడు చాలా మంది యువతలో ఇలాంటి ఆలోచన పెరుగుతోంది. అందుకే చదువు పూర్తికాగానే వినూత్నంగా ఆలోచిస్తూ వ్యాపారం వైపు మొగ్గు చూపుతున్నారు. రకరకాల మార్గాలను అన్వేషిస్తూ వ్యాపారంలో రాణిస్తున్నారు. మీరు కూడా ఇదే ఈ ఆలోచనతో ఉన్నారా.? అయితే మీకోసమే ఈ బిజినెస్ ఐడియా.. పట్టు వస్త్రాలకు భారత్‌లో ఎలాంటి క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రోజురోజుకీ పట్టు వ్యాపారం విస్తరిస్తోంది. ఈ పట్టు తయారీని వ్యాపారంగా మార్చుకుంటే తక్కువ సమయంలోనే లక్షల్లో ఆదాయం పొందొచ్చు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో ఎక్కువ దిగుబడి పొందే పట్టుపురుగుల పెంపకానికి సంబంధించిన వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ వ్యాపారం ప్రారంభించడానికి మీకు కచ్చితంగా కొంత వ్యవసాయం స్థలంతో పాటు ఒక షెడ్డు ఉండాలి. పట్టు పురుగులకు ఆహారంగా అందించడానికి మల్బారీ మొక్కలను పెంచాలి. ప్రభుత్వాలు ఈ మల్బారీ మొక్కలను సబ్సిడీ కింద అందజేస్తున్నాయి. ఈ వ్యాపారాన్ని ప్రారంభించాలంటే ముందుగా వ్యవసాయ భూమిలో మల్బారీ తోటను పెంచాలి. అలాగే షెడ్డు నిర్మాణం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఏకంగా 75 శాతం సబ్సిడీ అందిస్తాయి. మిగిలిన 25 శాతం మాత్రం మన పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఇక పట్టుపురుగుల పెంపకం కోసం ట్రేలుచ చంద్రికలు, సున్నం ఫౌడర్‌ను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. బెడ్స్‌పై పట్టు పురుగులను ఉంచి మల్బరాఈ ఆకులు వేయాలి. ఇలా పట్టు పురుగులు ఆకులను తింటున్న కర్మంలో పట్టు పరుగులు పట్టు కాయలుగా మారుతాయి. ఇదంతా కేవలం 21 రోజుల్లోనే జరుగుతుంది. పట్టు పురుగులు అల్లుకున్న పట్టుగూళ్లను విక్రయించుకొని లాభాలు పొందొచ్చు. ఇక ఆదాయం విషయానికొస్తే.. కిలో పట్టుకాయలు ప్రస్తుతం మార్కెట్లో రూ. 730కి విక్రయిస్తున్నారు. ఉదాహరణకు ఒక పంటలో 100 కిలోల పట్టుకాయలు వచ్చాయంటే మీకు రూ. 73,000 వరకు లాభం లభిస్తుంది. ఇది కేవలం 21 రోజుల్లోనే. సరాసరి ఏడాదికి 7 నుంచి 10 పంటలు తీసే అవకాశం ఉంటుంది. ఈ లెక్కన చూసుకుంటే ఏడాదికి లక్షల్లో ఆదాయం పొందొచ్చు.

## వారంలో రూ.54 వేల కోట్ల షాపింగ్

### అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లకు పోటెత్తిన జనం




పండుగల సీజన్‌లో ప్రజలు ఆన్‌లైన్ షాపింగ్‌లు ఎక్కువగా చేస్తున్నారు. ఒక నివేదిక ప్రకారం.. ఒక వారంలో ప్రజలు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ నుంచి 54 వేల కోట్ల రూపాయలకు పైగా కొనుగోళ్లు చేశారు. ఇది కొత్త రికార్డు. ఈ ప్లాట్‌ఫారమ్‌లు కేవలం వారం రోజుల క్రితమే పండుగ సీజన్ విక్రయాలను ప్రారంభించాయి. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువుల కొనుగోలు ఎక్కువగా జరిగింది.

**రూ. 54500 కోట్ల అమ్మకాలు..** డేటామ్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం.. ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు అమెజాన్ మరియు ఫ్లిప్‌కార్ట్ సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 2 వరకు రూ. 54500 కోట్లకు పైగా అమ్మకాలు జరిపాయి. ఇది కొత్త రికార్డు. ఇది ఏడాది ప్రాతిపదికన 26% పెరిగింది. ఐఫోన్ 15, పాత మోడల్ ఫోన్‌లు ఎక్కువగా అమ్ముడయ్యాయని ఓ మీడియా సంస్థ వెల్లడించింది. అలాగే..ఫ్లిప్‌కార్ట్‌లో ఎక్కువగా విక్రయించబడిందని పేర్కొంది.

**స్మార్ట్‌ఫోన్‌ల అత్యధిక విక్రయాలు...** ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో అమ్మకాలకు అతిపెద్ద కారణం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు పెరగడం. రూ.30 వేలకు పైగా ధర ఉన్న ఫోన్లలో మంచి విక్రయాలు జరిగాయి. అదే సమయంలో, కంపెనీలు భారీ తగ్గింపుతో విక్రయిస్తున్న ఫోన్‌లను కస్టమర్లు కూడా ఇష్టపడ్డారు. కొత్త ఐఫోన్ మోడళ్లను విడుదల చేయడంతో, పాత మోడళ్ల ధరలు కూడా తగ్గాయి. ఇది అమ్మకాలను పెంచడానికి దారితీసింది.

**ఇదీ షాపింగ్ మార్గం...**డబుల్ డోర్ రిఫ్రిజిరేటర్లు, స్మార్ట్ టీవీల అమ్మకాలు కూడా పెరిగాయి. కొనుగోలుదారులలో సగానికి పైగా ఈఎమ్ఐ చెల్లింపును ఎంచుకున్నారు. ప్రీమియం స్మార్ట్‌ఫోన్ అమ్మకాలలో 70% టైర్ 2 మరియు టైర్ 3 నగరాల నుంచి వచ్చినట్లు అమెజాన్ నివేదించింది. రెండు రోజుల్లో 11 కోట్ల మంది కొత్త కస్టమర్లు చేరారు. అమెజాన్‌లో అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 ప్రారంభమైనప్పుడు.. కేవలం 48 గంటల్లోనే కొత్త రికార్డు సృష్టించబడింది. అమెజాన్ ప్రకారం.. మొదటి 48 గంటల్లో 11 కోట్ల మంది కొత్త కస్టమర్లు అమెజాన్‌కు చేరారు. ఈ కస్టమర్లలో 80% మంది టైర్ 2 నగరాలు, చిన్న పట్టణాలకు చెందినవారున్నారు. ఈ ఒక వారంలో విక్రయించబడిన అన్ని స్మార్ట్‌ఫోన్‌లలో, 75 శాతానికి పైగా కస్టమర్లు టైర్ 2 మరియు టైర్ 3 నగరాలకు చెందినవారే కొన్నారు.

**లక్ష కోట్లకు చేరనున్న లెక్క!...**

ఈ పండుగ సీజన్ దీపావళి వరకు కొనసాగుతుంది. అటువంటి పరిస్థితిలో, ఆన్‌లైన్ అమ్మకాలు 23% పెరిగే అవకాశం ఉంది. అమ్మకాల సంఖ్య సుమారు రూ. లక్ష కోట్లకు చేరుకుంటుందని అంచనా. గతేడాది అమ్మకాలు 16 శాతం పెరిగి రూ.81 వేల కోట్లకు చేరుకున్నాయి.

## పశ్చిమ 'బేర్'.. టాప్-9 సంస్థల

## ఎం-క్యాప్ రూ.4.7 లక్షల కోట్లు హరీ

### రిలయన్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంకులకు భారీ నష్టం..!




మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న భౌగోళిక ఉద్రిక్తతలతో గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో తొమ్మిది సంస్థలు తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,74, 906.18 కోట్లు కోల్పోయాయి. స్టాక్ మార్కెట్ల లీడర్ రిలయన్స్ ఇండస్ట్రీస్ తోపాటు హెచ్డీఎఫ్సీ బ్యాంకు మార్కెట్ క్యాపిటలైజేషన్ భారీగా నష్టపోయాయి. ఈ నెల రెండో తేదీన గాంధీ జయంతి సందర్భంగా స్టాక్ మార్కెట్లకు సెలవు. దీంతో ఈ వారంలో బీఎస్ఈ బెంచ్ మార్క్ సెన్సెక్స్ 3,883.4 పాయింట్లు (4.53 శాతం) నష్టంతో ముగిసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,88,479.36 నష్టపోయి రూ.18,76,718.24 లక్షల కోట్లకు చేరుకుంది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.72,919.58 కోట్లు కోల్పోయి రూ.12,64, 267.35 కోట్లకు పరిమితమైంది. భారతీయ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.53,800.31 కోట్లు నష్టపోయి రూ.9,34,104.32 కోట్లకు చేరుకోగా, ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.47,461.13 కోట్ల పతనంతో రూ.8,73, 059.59 కోట్లకు పరిమితమైంది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.33,490.86 కోట్ల పతనంతో రూ.6,14,125.65 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ. 27,525.46 కోట్లు నష్టంతో రూ. 6,69,363.31 కోట్లకు పరిమితమైంది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.24, 139.66 కోట్లు పతనమై రూ. 6,29,695.06 కోట్ల వద్ద ముగిసింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ. 21,690.43 కోట్ల నుంచి రూ.15,37,361.57 కోట్లకు పడిపోయింది.భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,399.39 కోట్లు కోల్పోయి రూ.7,10,934.59 కోట్ల వద్ద ముగిసింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.4,629.64 కోట్ల నుంచి రూ. 7,96,527.08 కోట్లకు పెరిగింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత అత్యంత విలువ గల కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిలవగా, తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఐటీసీ, ఎల్ఐసీ నిలిచాయి.

## పెట్రోల్, డీజిల్ ధరలపై యుద్ధం ఎఫెక్ట్!

పెట్రోల్, డీజిల్ ధరలను ప్రభుత్వం తగ్గించే అవకాశం ఉందని గత వారం వార్తలు వచ్చాయి. ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టడమే ఇందుకు కారణం. దీంతోపాటు చమురు కంపెనీలు కూడా లాభపడ్డాయి. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చమురు ధరలను లీటరుకు రూ.2 నుంచి 3 వరకు తగ్గించవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఇప్పుడు సీన్ మారిపోయింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణం.. ఇరాన్ – ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ముడి చమురు ధర మళ్లీ పెరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో చౌకగా పెట్రోల్, డీజిల్ ఆశకు ఎదురుదెబ్బ తగల వచ్చు. ఓ జాతీయ మీడియా సంస్థ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర బ్యారెల్కు 200 వరకు ఉంది. ఇదే జరిగితే భారత్‌లో పెట్రోలు ధర లీటరుకు రూ.250 వరకు పెరగవచ్చు. ప్రస్తుతం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.95గా ఉంది.

**ముడి చమురు ధర ఎంత అయింది?...** ప్రస్తుతం ముడి చమురు ధర బ్యారెల్‌కు 75 డాలర్ల కంటే కొంచెం ఎక్కువగా ఉంది. దీని ధర ఒక్కరోజులో దాదాపు 3 శాతం పెరిగింది. గత వారం దాని ధర బ్యారెల్‌కు దాదాపు 68గా ఉంది. అటువంటి పరిస్థితిలో, దాని ధర కేవలం ఒక నెలలో 7 పెరిగింది, ఇది 10 శాతం కంటే ఎక్కువ.

**ధర మరింత పెరిగే అవకాశం ఉంది...** చమురు మార్కెట్లో ఇరాన్ ప్రధాన దేశం. ఇరాన్ రోజుకు 4 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. బ్రోకరేజ్ సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ ప్రకారం.. ఇరాన్ చమురు నిల్వలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంటే ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు 4 శాతం ప్రమాదంలో పడవచ్చు. అటువంటి పరిస్థితిలో.. చమురు ధరలు బ్యారెల్కు 20 వరకు పెరగవచ్చు.

**పెట్రోల్ లీటర్ రూ.250కి దొరుకుతుంది!...**

కొన్ని నివేదికల ప్రకారం.. ఇరాన్ చమురు నిల్వలపై ఇజ్రాయెల్ దాడి చేసి నాశనం చేస్తే, ముడి చమురు ధర బ్యారెల్కు 100 దాటవచ్చు. స్వీడిష్ బ్యాంక్ ఎస్ఈబీ నివేదిక ప్రకారం.. ఇది జరిగితే, ముడి చమురు ధర బ్యారెల్‌కు 200కి చేరుకోవచ్చు. కేడియా కమోడిటీ ఎమ్‌డీ అజయ్ కేడియా ప్రకారం, ఇది జరిగితే భారతదేశంలో పెట్రోల్ ధర లీటరుకు రూ. 250 వరకు పెరగవచ్చు.

**చమురు కంపెనీలకు భారీ లాభాలు..**

దేశంలోని మూడు ప్రధాన చమురు కంపెనీలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.81 వేల కోట్లు ఆర్జించాయి. ఇందులో ఇండియన్ ఆయిల్ అత్యధికంగా లాభపడింది. ఇండియన్ ఆయిల్ దాదాపు రూ.40 వేల కోట్లు సంపాధించింది. భారత్ పెట్రోలియం రూ.26.67 వేల కోట్లు, హిందుస్థాన్ పెట్రోలియం దాదాపు రూ.14.70 వేల కోట్లు ఆర్జించాయి.



# పట్టు పరికిణిలో అందాల తార

రాశి సింగ్.. సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తుంది. నిత్యం లేటేస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ వ్యయారి.. ఇప్పుడు తాజాగా షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. గ్రీన్ కలర్ పట్టు పరికిణిలో వయ్యారాలు ఒలకబోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది ఈ ముద్దుగుమ్మ. ట్రెడిషనల్ లుక్ లో చూపులతోనే మాయ చేస్తుంది ఈ అమ్మడు. రాశి సింగ్.. సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తుంది. నిత్యం లేటేస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటున్న ఈ వ్యయారి.. ఇప్పుడు తాజాగా షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. గ్రీన్ కలర్ పట్టు పరికిణిలో వయ్యారాలు ఒలకబోస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది ఈ ముద్దుగుమ్మ. ట్రెడిషనల్ లుక్ లో చూపులతోనే మాయ చేస్తుంది ఈ అమ్మడు. ఈ బ్యూటీకి ఇన్ స్టాలో ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. ల్లో కాస్త పద్ధతిగా కనిపించినా.. అటు ఇన్ స్టాలో మాత్రం గ్లామర్ ఫోజులతో రచ్చ చేస్తుంది. అయినా ఈ బ్యూటీకి టాలీవుడ్ ఇండస్ట్రీలో మాత్రం అవకాశాలు రావడం లేదు. సుహాస్ నటించిన ప్రసన్న వదనంతో మెప్పించింది. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ బ్యూటీకి అవకాశాలు మాత్రం రావడం లేదు. అంతకు ముందు అరడజను చిత్రాల్లో నటించినప్పటికీ సరైన క్రేజ్ మాత్రం రావడం లేదు. 2021లో ఆది సాయి కుమార్ నటించిన శశి లో నటించింది. ఆ తర్వాత 2023 సంతోష్ శోభన్ నటించిన ప్రేమ్ కుమార్ మూవీలో మెరిసింది. పోస్టర్, జెమ్ చిత్రాల్లో నటించినప్పటికీ అంతగా ఫేమస్ కాలేదు. ప్రస్తుతం ఈ బ్యూటీ ఆఫర్స్ కోసం వెయిట్ చేస్తుంది. పట్టు పరికిణిలో అందాల తార.. నడుమందాలతో నెట్టింట రచ్చ చేస్తోన్న రాశి సింగ్..



# ప్రతిభకు తగ్గట్టు ఆఫర్లు వస్తాయి

కనిపించడం లేదు.. అనే పదాన్ని కనిపించకుండా చేయాలనుకుం టున్నారు నటి శ్రీలీల. అందుకే వీలైనంతగా వార్తల్లో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. లేటెస్ట్‌గా ఆమె ఇండస్ట్రీ గురించి, కాంపిటిషన్ గురించి చెప్పిన మాటలు బాగా వైరల్ అవుతున్నాయి. అసలు ఇండస్ట్రీలో పోటీతత్వం ఉండనే ఉండదని అంటున్నారు ఈ బ్యూటీ. తాను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి నప్పటి నుంచీ ఎవరినీ పోటీగా ఫీలవలేదట మిస్ లీల. కనిపించడం లేదు.. అనే పదాన్ని కనిపించకుండా చేయాల నుకుంటున్నారు నటి శ్రీలీల. అందుకే వీలైనంతగా వార్తల్లో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు. లేటెస్ట్‌గా ఆమె ఇండస్ట్రీ గురించి, కాంపిటిషన్ గురించి చెప్పిన మాటలు బాగా వైరల్ అవుతున్నాయి. అసలు ఇండస్ట్రీలో పోటీతత్వం ఉండనే ఉండదని అంటున్నారు ఈ బ్యూటీ. తాను ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టి నప్పటి నుంచీ ఎవరినీ పోటీగా ఫీలవ లేదట మిస్ లీల. ఎవరి ప్రతిభకు తగ్గట్టు వారికి ఆఫర్లు వస్తూనే ఉంటాయని అంటున్నారు. అంతే కాదు, ఇండస్ట్రీని పుష్పక విమానంతో పోలుస్తున్నారు ఈ భామ. కూ తనలో ఉన్న టాలెంట్‌ని మెరుగు పరచుకోవాలన్నది మాత్రమే త[...] లక్ష్యమని అంటున్నారు శ్రీలీల. తన సహ నటీమ ణుల్లో ఎవరైనా బాగా నటిస్తే వాళ్ల ను మెచ్చు కోవడంలో తానెప్పుడూ ముందే ఉంటానన్నది శ్రీలీల స్టేట్ మెంట్. అంతే కాదు, వాళ్ల తో పోటీ పడాలనో, వాళ్ల అవకాశాల గురించి ఆరా తీయాలనో తన కెప్పుడూ అనిపించదట.



## వర్క్ వేరు.. ఫ్యామిలీ వేరు

వర్క్ లైఫ్ బ్యాలన్స్ గురించి ఎంత మాట్లాడు కున్నా తక్కువే. నిన్నటి టైమ్ టేబుల్ ఇవాళ్టికి అప్లై కాదు..ఎప్పటికప్పు డు ఫ్రెష్ టాస్క్‌లు, ఫ్రెష్ ఎపిసోడ్స్ ని డీల్ చేయాల్సి ఉంటుంది. అలా చేయాలంటే, మనల్ని మనం సిద్ధంగా ఉంచుకోవాలని అంటున్నారు ఆలియా.. ముద్దుల తనయ రాహా గురించి కూడా మాట్లా డారు ఈ బ్యూటీ. బాలీవుడ్‌లో ఇప్పుడు అందరి దృష్టినీ ఆకట్టుకుంటున్న జంట రణ్‌బీర్ కపూర్, ఆలియా. వర్క్ లైఫ్ బ్యాలన్స్ గురించి ఎంత మాట్లాడుకున్నా తక్కువే. నిన్నటి టైమ్ టేబుల్ ఇవాళ్టికి అప్లై కాదు.. ఎప్పటి కప్పుడు ఫ్రెష్ టాస్క్‌లు, ఫ్రెష్ ఎపిసోడ్స్ ని డీల్ చేయాల్సి ఉంటుంది. అలా చేయాలంటే, మనల్ని మనం సిద్ధంగా ఉంచుకోవాలని అంటున్నారు ఆలియా.. ముద్దుల తనయ రాహా గురించి కూడా మాట్లాడారు ఈ బ్యూటీ. బాలీవుడ్‌లో ఇప్పుడు అందరి దృష్టినీ ఆకట్టుకుంటున్న జంట రణ్‌బీర్ కపూర్, ఆలియా. కెరీర్ పరంగానూ, పర్సనల్‌గానూ మంచి పాజిటివ్ స్పేస్‌లో ఉన్నారు ఈ జోడీ. తల్లయ్యాక తన జీవితంలో వచ్చిన మార్పుల గురించి స్పెషల్‌గా మెన్షన్ చేస్తున్నారు ఆలియా. పెళ్లయ్యాక కూడా టైమ్ మేనేజ్‌మెంట్‌లో పక్కాగా ఉండేదాన్ని. కానీ, రాహా పుట్టాక టైమ్ నా చేతిలో ఉండటం లేదు. నేనసలు థెరపీ క్లాస్‌కి వెళ్లి రెండు నెలలవుతోందంటే నమ్ముతారా? ఎప్పటికప్పుడు టైమ్ మేనేజ్ చేసుకోవడంలో ఎక్కడో తడబాటు ఉంటూనే ఉంది. ఎక్కువ సమయం రాహా కోసం కేటాయించాల్సి వస్తోందని అంటున్నారు మిసెస్ రణ్‌బీర్. ప్రస్తుతం ఆల్ఫా మూవీ షూటింగ్‌లో ఉన్నారు ఈ బ్యూటీ. ఆమె నటించిన జిగ్రా అక్టోబర్ 11న విడుదలకు రెడీ అవుతోంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ తప్పకుండా జనాలకు ప్రేక్షకులకు నచ్చి తీరుతుందంటున్నారు ఆల్ఫా లేడీ.



# అది నా కెరీర్‌లో మర్చిపోలేనిది

స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మొన్నటి వరకు టాలీవుడ్ ను ఏలింది. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ ల్లో నటించింది రకుల్. అలాగే దాదాపు అందరు స్టార్ హీరోలతో లు చేసింది ఈ అమ్మడు. స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మొన్నటి వరకు టాలీవుడ్‌ను ఏలింది. తెలుగులో ఎన్నో సూప ర్ హిట్‌ల్లో నటించింది రకుల్. అలాగే దాదాపు అందరు స్టార్ హీరోలతోలు చేసింది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు బాలీవుడ్ లోలు చేస్తూ దూసుకు పోతోంది. రకుల్ ప్రీత్ సింగ్ ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా రంగంలోకి అడుగు పెట్టింది. 'గిల్లి' అనే కన్నడ తో సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన రకుల్ ప్రీత్ సింగ్ ఆ తర్వాత ఎంతో ఎత్తుకు ఎదిగింది. 2014 నుండి, ఆమె దాదాపు ఐదు, ఆరు సంవత్సరాల పాటు తెలుగులో అత్యంత డిమాండ్ ఉన్న హీరోయిన్ గా రాణించింది. తెలుగులో దాదాపు అందరు హీరోలతో జతకట్టింది రకుల్. అదే సమయంలో తమిళం లో కూడా చాలా మంది స్టార్ యాక్టర్స్ తో నటించింది. రకుల్ పలు హిందీ ల్లో కూడా నటించింది. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ రెండు హిందీల్లో నటి స్తోంది. కాగా రకుల్ ప్రీత్ సింగ్ ప్రముఖ నిర్మాత, నటుడు జాకీ భగ్నాని ఈ ఏడాది జనవరి నెలలో వివాహం చేసుకున్నారు. రకుల్ పోలికలు కొంచం శ్రీదేవికి దగ్గరగా ఉంటాయి. ఎన్టీఆర్ కథానాయకుడు లో శ్రీదేవిగా నటించింది రకుల్. తాజాగా శ్రీదేవి పాత్ర గురించి మాట్లాడుతూ.. నా కెరీర్‌లో మర్చిపోలేని అద్భుతమైన వాటిలో ఇది ఒకటి. ఇందులో శ్రీదేవి పాత్రలో నటించటచడం అదృష్టంగా భావిస్తున్నా అని చెప్పు కొచ్చింది. .



# హిందువులు తమ భద్రతకు విభేదాలు పక్కన పెట్టి ఐక్యంగా ఉండాలి

**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్**

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ హిందువులకు కీలక సూచన చేశారు. హిందువులు తమ సొంత భద్రత కోసం భాష, కులం, ప్రాంతం అనే అన్ని విభేధాలను మరించి వివాదాలను నిర్మూలించడం ద్వారా ఐక్యంగా ఉండాలి అని కోరారు. రాజస్థాన్ బరన్‌లో జరిగి ఆర్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి భగవంత్ మాట్లాడుతూ.. హిందువులు అన్ని భేదాలను మరించి ఐక్యంగా ఉండాలని సూచించారు. ప్రవర్తనా క్రమశిక్షణ, దేశం పట్ల కర్తవ్యం, లక్ష్యసాధన సమాజంలో అవసరమని ఆయన అన్నారు. ఆర్ఎస్ఎస్ పనితీరు యాంత్రికమైనది కాదని, ఆలోచన ఆధారితమైందని అన్నారు. సమాజం అనేది "నేను నా కుటుంబం ద్వారా మాత్రమే ఏర్పడలేదు" అని అన్నారు. సమాజం పట్ల సర్వతోముఖంగా శ్రద్ధ వహించడం ద్వారా మన జీవితం సార్థకమవుతుందని చెప్పారు. భారతదేశం హిందూదేశం అని హిందూ అనే పదం దేశంలో నివసించే అన్ని వర్గాల ప్రజలను సూచిస్తుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ అనేది అసమానమైన సంస్థ అని, దీని విలువలు గ్రూప్ లీడర్ నుంచి వాలంటీర్లు, వారి కుటుంబాలకు మాత్రమే కాకుండా పెద్ద మొత్తంలో సమాజానికి అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 3827 మంది ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరయ్యారు. ఆర్ఎస్ఎస్ సీనియర్ కార్యకర్తలు రమేష్ అగర్వాల్, జగదీష్ సింగ్ రాణా, రమేష్ చంద్ మెహతా, వైద్య రాధేశ్యామ్ గార్గ్ పాల్గొన్నారు.



# రుణమాఫీ కాలేదని ఆగిన రైతు గుండె

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రజల ప్రాణాలు పిట్టల్లా రాలిపోతున్నాయి. ఆ పార్టీ అనాలోచితి నిర్ణయాలతో రైతుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. అలవి కాని హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ తీరా గెలిచాక రైతులకు ఇచ్చిన హామీలు మరిచి మొండి చెయ్యి చూపించింది. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే తమ బ్రతుకులు బాగుపడుతాయని నమ్మిన అన్నదాతలకు చివరకు ఉరితాళ్లే దిక్కవుతున్నాయి. రుణమాఫీ కాక, వ్యవసాయం సాగక రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తాజాగా రుణమాఫీ కాలేదని రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఓ రైతు గుండె ఆగింది. వివరాల్లోకి వెళ్తే.. మహబూ బ్‌నగర్ జిల్లా నవాబ్ పేట మండలం ఊరంచుతాండ గ్రామానికి చెందిన సోమ్లా(59) అనే రైతు 2023 డిసెంబర్ 9 కంటే ముందు బ్యాంకులో రుణం తీసుకున్నారు. ఆ రుణం కాస్త వడ్డీతో రూ.87,300 అయింది. అర్హత ఉన్నా రుణమాఫీ కాకపోవడంతో నిత్యం అదే ఆలోచించేవాడని, ఈక్రమంలో గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సోమ్లా మృతితో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# పిడుగుపాటుకు ఇద్దరి మృతి

## మొన్న ముగ్గురు.. నేడు ఇద్దరు



**జయశంకర్ భూపాలపల్లి :** ఉరుములు మెరుపులతో కూడిన పిడుగులు ప్రాణాలు తీస్తున్నయ్... సాధారణంగా వర్షాకాలంలో తరచూ పిడుగులు పడుతూనే ఉంటాయి, ఎక్కడో ఒకచోట పిడుగు పాటుకు గురైన ఒక్కరో ఇద్దరో మృతి చెందుతుండగా ఈసారి మాత్రం అందుకు బిన్నంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో వారం రోజుల వ్యవధిలో ఐదుగురు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఆదివారం జరిగిన సంఘటనతో హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. ఐనవోలు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన యవతి దౌత్ బాజీ శ్రావణి (17), యువరైతు కూకట్ల రాజు(25) వ్యవసాయ క్షేత్రం వద్ద పనులు చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్న క్రమంలో వారిపై పిడుగు పడగా, ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. . కాగా సెలవులు కావడంతో శ్రావణి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిందని, లేకపోతే ఇంత ఘోరం జరిగి ఉండేది కాదని కుటుంబసభ్యులు రోధిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు రోజుల కిందట పిడుగు పడి ముగ్గురు మృతి చెందగా..తాజాగా పిడుగు పడి మరో ఇద్దరు మృతి చెందడంతో జిల్లాలో విషాదం అలుముకుంది.


## మన చందానగర్‌లో

### అంగరంగ వైభవంగా ప్రారంభమైన

# సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ శుభశ్రీ సిల్క్

### అందమైన గోల్డ్ అండ్ డైమండ్స్ నిధులతో కనువిందు చేసిన సినీనటి నిధి అగర్వాల్



**హైదరాబాద్ :**చందానగర్ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ పారంభోత్సవం చందానగర్ ని ముంచెత్తిన జన సందోహంతో ఘణంగా జరిగింది. ప్రముఖ సినీ తార కుమారి నిధి అగర్వాల్ చేతులమీదుగా ప్రారంభించబడింది. మన చందానగర్ లో వైభవంగా, సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ తోపాటు శుభశ్రీ సిల్క్ ప్రముఖ సినీ తార కుమారి నిధి అగర్వాల్ చేతులమీదుగా చాలా ఘణంగా జరిగింది ప్రారంభించారు. సినీనటి నిధి అగర్వాల్ మాట్లాడుతూ చదనగర్‌లో గోల్డ్ అండ్ డైమండ్స్‌తో పాటు శుభశ్రీ సిల్క్ ప్రారంభోత్సవంలో భాగం కావడం ఎంతో సంతోషకరమని, ఇక్కడ లభించే సరికొత్త డిజైన్లు - వెరైటీలూ శారీస్ చాలా డిఫ్రెంట్ ఉన్నాయని వేరెక్కడా లభించవని, ఇక మొదటిగా తామే షాపింగ్ చేయాలని వచ్చిన కస్టమర్ల ఆనందానికైతే హద్దేలేకుండా పోయింది ముఖ్యంగా స్త్రీల సంతోషంగా



ఉటుంది. షోరూం మేనేజింగ్ డైరెక్టరు జానా సురేష్ మాట్లాడుతూ సిబిజె గోల్డ్ అండ్ డైమండ్స్ మరియు శుభశ్రీ సిల్క్ తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించిన ప్రతి చోటా అతి తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలతో నెం.1 షోరూంగా నిలుస్తుండడం తమకు ఎంతో ఉత్సాహాన్ని, మరిన్ని ప్రదేశాలలో ప్రారంభించాలనే ప్రోత్సాహాన్ని అందిస్తుందని, ఇక్కడి ప్రజల అభిరుచికి సరిపడే బంగారు ఆభరణాలు ఎంపిక చేయడంలోగాని ప్రత్యేక శ్రద్ధ పెట్టడంవలన ఇక్కడి కస్టమర్ల అభిమానాన్ని మరింత వేగంగా పొందుతామ నడంలో తమకు అపారమైన నమ్మకంమందని తెలియజేసారు. ప్రారంభోత్సవ మరియు దసరా దీపావళి వేడుకల సందర్భంగా బంగారు ఆభరణాలపై మజూరీ లేదు, తరుగులో 26% తగ్గింపు మరియు డైమండ్ క్యారెట్‌పై రూ.10,000తగ్గింపు, సిల్వర్ ఆర్టికల్స్ పై మజూరీ మరియు తరుగు లేదు ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకొమ్మని అన్నారు.






Printed, Published & Owned by **B. Srinivas**, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289, Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S ) Editor: B.Shyamala, **RNI NO. APTEL/2006/18964,** cell : 9100411396, mail: thecrimenews123@gmail.com